RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 20 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మే. 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## తెలంగాణ కులగణన దేశానికి ఆదర్శం:భట్టి



**హైదరాబాద్, మే,3,తెలంగాణ పత్రిక:** కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.



## ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరో ఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం

న్యూఢిల్లీ,మే3: మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు.పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆదేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.





## పాక్ దిగుమతులపై నిషేధం

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ -పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రభుత్వ విధానా లకు సంబంధించిన ప్రయోజనాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పాకిస్థాన్ నుంచి భారత దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.



## వర్షాలతో కల్లాల్లోనే తడిసిన ధాన్యం

ఖమ్మం,మే3,తెలంగాణ పత్రిక: రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే .. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపో వడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సెంటర్లుపర్చా టుచేసి కాంటా లు పెట్టేలోపే వానపడ డంతో ఇబ్బందులుత లెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలోఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. సకాలం లో కాంటాలు పెట్టి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. మా ఆరుగాలపు శ్రమ ఫలించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. కీలక నేత హతం

**ఛత్తీస్‌గఢ్,మే3:** ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు ఐతు అలియాస్ యోగేష్ కోర్సాహతమయ్యాడు. ఘటనా స్థలంలో భారీగా ఎస్ఎల్ఆర్ ఆయుధాలు,పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కోసంభారీగా సెర్చ్ఆపరేషన్ కొనసాగుతోంది. మావో యిస్టు పార్టీ నిర్మూలనే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యమంతా వార్‌జోన్‌గా మారింది. ఈరోజు గరియాబంద్‌లో మావోలకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పుల్లో కీలక మావోయిస్టు నేత హతమ య్యాడు. అతను సెంట్రల్ కమిటీమెంబర్ మనోజ్ టీం కమాండర్‌గా ఉన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మరోవైపు మావోయిస్టు కీలకనేతలే టార్గెట్‌గా కొనసాగుతున్న ఆపరేషన్ కర్రెగుట్టలు 13వరోజు కూంబింగ్ కొనసాగుతోంది. బీజాపూర్-తెలంగాణ సరిహద్దులో ఉన్న నీలంసారాయి, దోబిగుట్టలను భద్రతా బలగాలు పూర్తి స్థాయిలో ఆక్రమించాక అక్కడి నుంచి కర్రెగుట్టలు చేరాలంటే మరో 45 కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది.

ఈసందర్భంగాఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టు పార్టీల్లో తెలంగాణకు చెందిన కీలక నేతలు ఉండటంతో తెలంగాణ నేతలు, అధికారపక్ష పార్టీ నేతలు, తెలం గాణకు చెందిన వారంతా కూడా వారిని రెస్క్యూ చేసే పనిలో ఉన్నారని, మావో యిస్టులకు మద్దతుగా ఉన్నారని వ్యాఖ్యలు చేశారు.


తెలంగాణ బార్డర్‌లో తెలంగాణ గ్రేహౌండ్స్ పూర్తి స్థాయిలో మానిటర్ చేయడం లేదని విజయ్ శర్మ అన్నారు. కాగా.. ఆపరేషన్ కర్రెగుట్టలను ఎట్టి పరిస్థితుల్లో అయినా ఆపాలంటూ ఇప్ప టికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటిం చడం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూ డా సామాజిక కోణంలో చూస్తున్నామని చెప్పడంతో పాటు.. కేకే కూడా లేఖ రాశారు.





## ఎలక్ట్రిక్ షాక్ వల్లే లైరా దేవీ జాతరలో తొక్కిసలాట జరిగిందా..?

పనాజీ: గోవాలోని లైరా దేవి ఆలయ జాతర లో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున.. సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు.



## అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు
ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం..



హైదరాబాద్, మే,3, తెలంగాణ పత్రిక: ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతును విస్మరించిన కాంగ్రెస్

కాంగ్రెస్‌పై భ్రమలు తొలగి పోయాయి
మాజీమంత్రి వేములు ప్రశాంతరెడ్డి



**హైదరాబాద్, మే,3, తెలంగాణ పత్రిక:** వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

హైదరాబాద్, మే,3, తెలంగాణ పత్రిక: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని..



సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

## ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

- తప్పు జరిగితే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఇంజనీర్లకు మంత్రి సూచన
- చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరిక...



హైదరాబాద్, మే,3, తెలంగాణ పత్రిక: నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద పేదలకు మాత్రమే లబ్ధి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు, తప్పులకు తావు ఉండొద్దని ఇంజనీర్లకు సూచించారు. ఆ బాధ్యతను ఇంజనీర్లపైనే పెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యాక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాక్ లో 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు.

# కీతవారిగూడెం గ్రామంలో డోర్ టు డోర్ బడి బాట కార్యక్రమం
## “ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు”

గరిడేపల్లి: మే3(తెలంగాణ పత్రిక) :గరిడేపల్లి మండల కీతవారిగూడెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు డోర్ టూ డోర్ విధులలో తిరుగుతూ.. కీతవారిగూడెం గ్రామంలోని ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను కలవడం జరిగింది. “ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు” అని నినాదాలు ఇస్తూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము విద్యార్థులకు అనేక రకాలు అనగా మధ్యాహ్న భోజనం వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, ట్రాన్స్ పోర్ట్ – అలవెన్స్, ఉచిత ఏకరూప దుస్తులు,వంటి సౌకర్యాలు కలిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకున్న ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తారని ఇంటింటికి తిరిగి బడిబాట ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ, ఎన్ మంగమ్మ, జి సతీష్, పి నాగేశ్వరరావు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం
## - జిల్లాలో 295 మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ కార్యక్రమం-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 03 :– ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజుల పాటు జరిగిన స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్. వారం రోజులలో 295 వాహనాలు స్వాధీనం. ఈసారి మొదటి తప్పుగా కౌన్సిలింగ్ ద్వారా విడిచి పెట్టడం, ఇకనుండి తల్లిదండ్రులపై కేసు నమోదు. మైనర్లు వాహనం నడపడం వల్ల ప్రమాదాలకు గురికావడం, ప్రమాదాలను గురిచేయడం జరుగుతుంది 18 సంవత్సరాలు పైబడిన లైసెన్స్ లేని వారు లైసెన్సును పొందాలి, తగిన సహాయం అందజేస్తా. 18 సంవత్సరముల లోపు పిల్లలు మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకుండా జిల్లాలో మొట్టమొదటిసారిగా మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులకు యువతకు మైనర్లకు అవగాహన కార్యక్రమం కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం నేరమని, చట్టరీత్యా ఇకనుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. మధ్యతరగతి కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును తీసుకోవాలని తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 295 మైనర్లు వాహనాలతో పట్టుబడ్డారని, 295 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం వారి తల్లిదండ్రులకు వాహనాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారందరి తల్లిదండ్రులకు ఈరోజు హెడ్ క్వార్టర్స్ నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు నడిపే శక్తి ఉండదని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రిపూట, రోడ్లపై అనవసరంగా తిరగకుండా ఉండాలని గమనించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు



నడిపి ప్రమాదాలకు కారణమై ప్రాణ నష్టం సంభవిస్తుందని, లేదా సరిగ్గా వాహనాలు నడిపే వారి కి ప్రమాదం చేసి వారి ప్రాణాలకు కుటుంబ సభ్యులకు హాని కలిగించే విధంగా గురవుతున్నారనే, విషయాన్ని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలు వాహనాలు నడపడానికి ప్రోత్సహించకుండా ఉండాలని కఠినంగా తెలియజేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్సును కలిగి ఉండాలని లైసెన్సు తీసుకునే క్రమంలో రోడ్డు నియమాలను నిబంధనలను నేర్చుకొని లైసెన్స్ ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సిహెచ్ కరుణాకర్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్
# పనులను వేగవంతం చేయాలి
### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ర్యాలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 3 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ నుండి నారపల్లి ఎలివేటెడ్ కారిడాన్ పనులు వేగవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఉప్పల్ లో ర్యాలీ చేపట్టారు. ఉప్పల్ మహంకాళి టెంపుల్ నుండి వరంగల్ జాతీయ రహదారిపై ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ... ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పనుల గురించి కేంద్ర ప్రభుత్వం 623 కోట్లు కేటాయించి సుబారు ఆరు సంవత్సరములు అయితున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, జిహెచ్ఎంసి అలసత్వం వలన పనులు నత్తనడకన సాగుతుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మీద, కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే విధంగా నితిన్ గడ్కారీ వద్దకు సమస్యను తీసుకొనివెళ్తాము అన్నారు గతంలో కేటీఆర్ మంత్రిగా ఉప్పల్ ప్రాంతానికి వచ్చినప్పుడు బీజేపీ నిలదీయడంతో కొంత పనులు ప్రారంభించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి కారిడార్ పనులు పూర్తిచేసే వరకు బీజేపీ పోరాడుతుందన్నారు, ఈ నిరసన ర్యాలీలో అధిక సంఖ్యలో బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# మరంపల్లి సబ్ మార్కెట్ ను వినియోగంలోకి తెస్తాం
### మార్కెట్ కమిటీ చైర్మెన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్



మఠంపల్లి, మే 3(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి సమీపంలోఉన్న వ్యవసాయసబ్ మార్కెట్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వినియోగంలోకి తెచ్చి అభివృద్ధి చేస్తామని హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ తెలిపారు. శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామివారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో సబ్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతపాలకుల నిర్లక్ష్యం వల్ల సబ్ మార్కెట్ యార్డ్ ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. సి సి రోడ్లనిర్మాణంతో పాటు పశువుల సంతను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. సబ్ మార్కెట్ లో కాంటాను పుననిర్మాణం చేయనున్నట్లు త్రాగునీటి సౌకర్యం, రైతులకు తర్పాల పట్టాలువంటివి ఏర్పాటు చేయనున్నట్లు ఇవి అన్ని కూడా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సబ్ మార్కెట్ యార్డ్ ను అన్ని హంగులతో రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ దేశముఖ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్. నాగుల మీరా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధురి కిషోర్ రెడ్డి, భూక్యా తులసిరామ్ నాయక్, మార్కెట్ కమిటీ అధికారి నవీన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు
# మేడిపల్లి లో ఘనంగా ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం
### సోమరాజు,ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 3 (తెలంగాణ పత్రిక) విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు సల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు పిలుపునిచ్చారు.ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో యువజన సంఘ జెండాను సోమరాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సోమరాజు, ఎఐవైఎఫ్ మేడిపల్లి మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) నిరంతరం కృషి సల్పుతున్న దన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో, యువకులను సమీకరించి వీరోచితమైన పోరాట జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇస్తారి, ఖాదర్, పృధ్వి, నాగచైతన్య, ఎషూ, అఖిలేష్, ప్రశాంత్, వంశి, దుర్గ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలి...
### - ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 3 (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం లోకేశ్వరం ఎంపీడీవో వెంకట రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు రాజ్యాంగంలోని 73,74 వ అధికరణలను మరియు పంచాయతీరాజ్ చట్టం యొక్క నియమ నిబంధనలను పట్టించుకోకుండా రాజ్యాంగ విలువలను విస్మరిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సంయుక్తంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇల్లు'అనే పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీని పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండానే కమిటీని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రాజ్యాంగంలోని 73, 74వ సవరణ ఆధారంగా గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలి కానీ ఈ ఎంపిక కూడా పారదర్శకంగా జరగపోవడమే కాకుండా పూర్తిగా ప్రజాస్వామ్య మరియు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కేసి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎంపిక చేసారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇందిరమ్మ కమిటీలను



రద్దుచేసి, ప్రతి గ్రామంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని జనామోదంతో పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలను, లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలో జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంతో బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తాలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న, అసెంబ్లీ కో కన్వీనర్ సుమన్ కుమార్, మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్, మాజీ ఎంపీటీసీ జై సాగర్ రావు, సీనియర్ నాయకులు చిన్నారావు, తేలు విలాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు
# రూ. 27 కోట్లతో అభివృద్ధి సుందరీకరణ పనులు,
### పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 3 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్లోని నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరైనట్టుగా కార్పొరేటర్ మందుములరజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పారు. శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉప్పల్ లోని నల్ల చెరువు ఒకవైపు కబ్జాలతోనూ, మరోవైపు కలుషిత జలాలతో ప్రమాదకర పరిస్థితి ల్లో ఉంది. దీనిని గ్రహించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు చెరువు అభివృద్ధి, సుందరీకరణకు కావాల్సిన రూ .27 కోట్ల నిధులను మంజూరు చేయించారు. మొదటి విడతలో చెరువు లో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఇందుకు 9.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చెరువులో లోకి మంచినీరు వచ్చే విధంగా చూడటం, చెరువులో ఉన్న పూడికను తొలగించడం, చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ పరిరక్షించడం, తూమును నిర్మించడం, తదితర పనులను చేపట్టనున్నట్టుగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో హైడ్రా డీఈ నాగరాజు, ఏఈఈ సత్యబాబు, తహశీల్దార్ సత్యబాబు యూనిస్, కాంగ్రెస్ నాయకులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్, అలుగుల అనిల్ కుమార్, బొమ్మాజీ రత్నం, విజయలక్ష్మి, మోహన్ నాయక్, నాగు నాయక్, నాగూర్ భాష, విజయ్, టైలర్ సత్తి, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రసూల్, ఉషాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ గ్రౌండ్ అకాడమీ
# పనులను పరిశీలించిన మాజీ మేయర్



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 3:క్రికెట్ క్రీడాకారుల కోసం కరీంనగర్ నగరంలో త్వరలోనే ఒక మంచి క్రికెట్ గ్రౌండ్ అందుబాటులోకి రాబోతుందని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని అలుగునూరు ప్రాంతంలో కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ గ్రౌండ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా శనివారం రోజు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగం రావుతో కలిసి అలుగునూరు ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న క్రికెట్ అకాడమీ గ్రౌండ్ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గ్రౌండ్ ప్రిపరేషన్, నెట్ ప్రిపరేషన్ లాంటి తదితర పనులను పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ నగరానికి క్రికెట్ గ్రౌండ్ అందుబాటులోకి రావాడం క్రికెట్ క్రీడాకారునిగా నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగంరావు, వారి పాలకవర్గం ద్వారా కరీంనగర్ నగరంలో క్రికెట్ గ్రౌండ్ నిర్మాణం కావడం చాలా సంతోషం అన్నారు. వచ్చే 5 మాసాల్లో పనులు పూర్తికాబడి నగర ప్రజలకు క్రికెట్ గ్రౌండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రాత్రి, పగలు క్రికెట్ అడేలా అన్ని రకాల వసతులతో హైజెనిక్ హంగులతో గ్రౌండ్ రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. వారు చేస్తున్న కార్యక్రమాలను వీక్షించి చాలా ఆనందం వ్యక్తం చేశామని తెలిపారు. తప్పకుండ క్రికెట్ క్రీడాకారుల కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ సహకారులు కూడ తీస్కోని క్రికెట్ గ్రౌండ్ కు ఇంకా ఏమైనా కార్యక్రమాలు చేయాల్సి ఉంటే సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆగంరావు కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన తర్వాత జిల్లాలో క్రికెట్ క్రీడా ఇంకా అభివృద్ధి చెందిందని అన్నారు. ఇలా క్రికెట్ క్రీడా రంగానికి విశేష సేవలందిస్తూ. ఒక గొప్ప క్రికెట్ గ్రౌండ్ ను అందుబాటులోకి తెస్తున్నందుకు ఆగంరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంకా ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి క్రికెట్ క్రీడా రంగాన్ని కరీంనగర్ జిల్లాలో ఇంకా అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

# లీడ్. డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.రామి రెడ్డి. కి వినతి పత్రం అందజేసిన
# తెలంగాణ ఎమ్మార్పీఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి మే 3( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఎమ్మార్పీఎస్. ఆధ్వర్యంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ ని కలవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ ఎస్సీ కార్పొరేషన్ రుణాల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు కాన్సెంటు విషయంలో జాప్యం చేయకుండా అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాస్ రుణాలు అందాలని ఎస్సీలను బ్యాంక్ మేనేజర్లు సివిల్ స్కోర్ మరియు ప్రైవేటు రుణాలు ఉన్నవారికి కూడా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు యూనిట్లు ప్రకారం ఇవ్వాలని ఎల్ డి ఎం.కి వినతి పత్రం అందజేయడం జరిగింది స్పందించిన ఎల్ డి ఎం. వి. రామి రెడ్డి బ్యాంకు మేనేజర్లతో అర్హులైన వారందరికీ రుణాలు అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్.జిల్లా ఉపాధ్యక్షులు రామిల్ల మధు మాదిగ, తెలంగాణ



ఎమ్మార్పీఎస్,కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి మల్లారపు శ్రీకాంత్ మాదిగ. మరియు, తెలంగాణ ఎమ్మార్పీఎస్. మండల నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభ జిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియం త్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973-74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపో యింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవే శపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరిం చుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శా తంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండా ల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం.

## సిపిఐ జిల్లా మహాసభను
# విజయవంతం చేయండి
### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 3: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో జిల్లా సిపిఐ కార్యదర్శి గుంటి వేణు పత్రిక సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కో కన్వీనర్‌గా కే రవిని మహాసభ ఎన్నికన్నట్లు తెలిపారు జిల్లాల్లో 5000 మంది అమాలి కార్మికులు ఐకెపి కేంద్రాలలో పనిచేస్తున్నారు హమాలి కార్మికుల యొక్క వేతనం పెరగడం లేదు కార్మికులకు జీవిత బీమా లేదు తాడు మామూలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ హమాలీ కార్మికులకు తాడు మామూలు ఇవ్వకుండా కొంతమంది కాంట్రాక్టర్లు ప్రభుత్వ అధికారుల అండదండలతో టెండర్లు వేసి హమాలీ కార్మికులను నిలువు దోపిడి చేస్తున్నారు జూన్ 12వ తేదీన సిపిఐ జిల్లా మహాసభలు తంగళ్ళపల్లిలోని ఫ్రెండ్స్ క్లబ్ లో జరగబోతున్నది ఈ మహా సభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాలా వెంకట్ రెడ్డి పాల్గొంటున్నారు మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్నది ఈ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతుని తెలియజేస్తుంది ఈ సమ్మెలో 47 కోట్ల మంది కార్మిక వర్గం సమ్మెలో పాల్గొంటుంది కేవలం దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది ఉపాధి హామీల పని చేస్తున్న కార్మికులు సమ్మెలో పాల్గొంటూ రెండు లక్షల కోట్ల బడ్జెట్ ను కేంద్రంలో ప్రవేశపెట్టాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని రోజుకు ఉపాధి హామీల కార్మికులకు 600 రూపాయలు ఇవ్వాలని పనిచేసిన 15 రోజుల లోపలనే బ్యాంకులో



వేతనాలు జమ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా బకాయిలు ఉన్నాయి వాటిని వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాం కేంద్ర ప్రభుత్వము ఆదానీ అంబానీలకు దేశ వనరులను దోచి పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది కార్మికులకు 44 చట్టాలకు కేవలం నాలుగు కోడ్లుగా మార్చడం అంటేనే 47 కోట్ల మంది కార్మికులను బానిసలుగా ఎలాంటి హక్కులు లేకుండా ఎలాంటి స్వేచ్ఛ లేకుండా ఎలాంటి వేతనాలు లేకుండా బానిసలుగా చేసే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది కార్మిక హక్కుల్ని కాపాడుకోవడం కోసమే ఇరువైన భారత వ్యాప్తంగా సమ్మె కొనసాగుతోంది ఈ సమావేశంలో రాజు రవి బాలరాజు శంకర్ ఆనంద్ బాలరాజు మల్లయ్య బాలరాజు కనకయ్య పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి (సాయన్న ) మే 3, తెలంగాణ పత్రిక సారంగాపూర్ అంబేద్కర్ కూడలిలో రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభిషేకం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కుల గణన న చేపట్టాలని హామీ పిలుపు మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42%కులగన ణ చేపట్టారని దానిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, ఆడెల్లి చైర్మన్ బోజా గౌడ్, మాజీ ఆడెల్లి చైర్మన్ ఉట్ల రాజేశ్వర్, అడ్వొకేట్ కోర్వ నవీన్ రెడ్డి, మధు, భూమా రెడ్డి ముత్యం రెడ్డి, రమేష్, బొమ్మెడ సత్యం,జగదీశ్వర్, బట్టు భోజన్న శుభాష్ రెడ్డి,సుమన్ లస్మన్న,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన
# దళిత విద్యార్థిని విద్యార్థులకు సన్మానం




వనపర్తి జిల్లా పెబ్బేరు 03 మే( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజు,భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్ నాయకత్వంలో పెబ్బేరు పట్టణంలో గల 1-2వ వార్డులలో( ఎస్ ఎస్ సి ) ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థిని, విద్యార్థులకు,శంకర్ అకాడమీ నుంచి ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి,అకాడమీ వ్యవస్థాపకుడు జయశంకర్కు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులు సన్మాన గ్రహీతలు పదవ తరగతి : వసంతరావు 536 మార్క్స్,.నందిని 527 మార్క్స్, చంద్రలేఖ 525.మౌనిక 524, ఎన్ రేవంత్ 553 6) జి వంశీ 547, ఎం చరణ్ 525, 500 మార్కులు భవిష్యత్తులో వారి యొక్క లక్ష్యానికి చేరుకోవాలని ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎదుర్కొని ఉన్నత జీవితాన్ని పొందాలని వారికి వివరిస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు రామకృష్ణ, జిల్లా దళిత మోర్చా నాయకులు ఎర్రం రమేష్ , అంబేద్కర్ పూలే సేవాదళ్ టి రాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దారిదోపిడి కేసులో
# నలుగురు యువకులు అరెస్ట్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 03 :- ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు, యువకుల అరెస్ట్ వివరాలలో గురువారం మే 2 తారీకు రోజు ఉత్తరప్రదేశ్ కు చెందిన లారీ డ్రైవర్ ఫురాన్ అలీ ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితులు నలుగురు పట్టుబడ్డారని ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. నిందితుల వివరాలు:- షేక్ సోహెలుద్దీన్, డ్రైవర్, ఇచ్చోడా. సలాం శ్రావణ్ కుమార్, అడేగం, ఇచ్చోడా. షేక్ రహీల్ షేక్ గఫార్, కిన్వర్ట్, మహారాష్ట్ర. సలాం, అబ్దుల్ యాసిర్, సిరి చల్మా గ్రామం , ఇచ్చోడ. నలుగురు నిందితులు రెండవ తారీఖున హర్యానా దాబా వద్ద ఆగి ఉన్న లారీ అద్దాలను పగలగొట్టి బాధితుడి వద్ద నుండి ఆరున్నర వేల రూపాయలను దారిదోపిడి చేశారని తెలిపారు. నిందితులను పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు 141/ 2025, అండర్ సెక్షన్ 309 (4) బిఎన్ఎస్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తప్పు చేసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యువత ను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని చెడు మార్గంలో ప్రయాణించకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించిన విద్యాధికారి

సదాశివపేట, మే 3, (తెలంగాణ పత్రిక ) సదాశివపేట మండల విద్యాధికారి సదాశివపేట మండలలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి ఈరోజు మండల వనరుల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.... జి.ప.ఉ.పా కోనాపూర్ పాఠశాల విద్యార్థి సి. దుర్గాప్రసాద్ 551 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా. జి.ప.ఉ.పా ఆత్మకూరు విద్యార్థిని జి. చందన మరియు. జి.ప.ఉ.పా ఆరూరు విద్యార్థిని టి. వాసిన్ ఫాతిమా 545 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు.. జీ.యన్.హెచ్.యస్ విద్యార్థిని గీతా లత 543 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యన్.శంకర్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి.. చాలామంది విద్యార్థులు మెరువైన ప్రతిభ కనబరిచారని తెలియజేశారు.. విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు... ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అభినందించారు.... ఈ కార్యక్రమంలో మండల నోడల్



అధికారి సుధాకర్, జీ.యన్.హెచ్.యస్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ,జి.ప.ఉ.పా ఆరూర్ ప్రధానోపాధ్యాయురాలు పార్వతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు. విద్యార్థులు పాల్గొన్నారు..... సదాశివపేట మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన అన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు మండల పక్షాన మండల విద్యాధికారి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పదవి విరమణ పొందిన హోంగార్డ్ రామచంద్రం కి ఆత్మీయ వీడ్కోలు



రాయికల్ మే 3(తెలంగాణ ప్రతిక): పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రం ను జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి మెమొంటో అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు .సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చుని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధుకి చురకలటించిన డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 03 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఎమ్మెల్సీ తాతా మధుకి చురకలంటించారు. ఇప్పుడు నువ్వు ఎంపీటీసీగానో సర్పంచ్ గానో గెలిచే దమ్ముందా నీకు ఇప్పుడు నువ్వు కనీసం వార్డ్ నెంబర్ గా కూడా గెలవలేవు అన్నారు. కెసిఆర్ పెగ్గులో మందు పోసి నువ్వు బి ఫాం తెచ్చుకొని వస్తే నాడు మా సహకారంతో దొడ్డిదారిలో గెలిచిన వాడివి నువ్వు అని అన్నారు. 100 మందిని పెట్టి ఒక ర్యాలీ చేయడం చేతగాని నువ్వా తాత మధు మా గురించి మాట్లాడేది అన్నారు. తాతా మధు మీరు నోరు కంట్రోల్లో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. నీకు, నీ మాజీ ఎమ్మెల్యే కి జనాన్ని తీసుకెళ్లడం చేతకాక జనాలు ఎవరూ రాకపోతే దానికి కూడా మేమే కారణం అని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించడం లేదా అని అన్నారు. నీకు ఇష్టం వచ్చినట్టు నువ్వు మాట్లాడితే, లేదా నీతో ఎవరైనా మాట్లాడిస్తే, ఇక్కడ ఎవరూ చూసుకుంటా ఊరుకోరు, చేతగాని మాటలు మాట్లాడటం తగ్గించుకోండి అని హెచ్చరించారు. నోరు ఉంది కదా నీ ఇష్టం వచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడతాను అంటే అది సంస్కార హీనమవుతుందన్నారు. నీలాంటి సంస్కారహీనుల వల్లే ఈరోజు బిఆర్ఎస్ కి ఇలాంటి పరిస్థితి వచ్చింది అన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్

కొండపాక, మే 03, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో పలువురు లబ్ధిదారులకు శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, కొండపాక మండల ఏఎంసీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డిలు పంపిణీ చేశారు. కొండపాక మండల ఎమ్మార్వో దిలీప్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, పబ్బోజు వీరబ్రహ్మం, దుంపులపల్లి శ్రావణ్, అకారం సరోజ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పట్టణ నాయకులు

నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అయూబ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూదేల సాంబయ్య, వేముల సారంగం, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు,నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజ్ మురళీ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, నాగుర్లపల్లి



మాజీ సర్పంచ్ రాజహంస, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గిరగని రమేష్, 20వ వార్డు అధ్యక్షులు రామగౌని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, ఎరుకల రమేష్, హిందు రాజు, దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు..

## నూతన మండల కమిటీని నియమించిన జిల్లా నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు

### మండల అధ్యక్షులు నేదురు రాజేందర్



నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నర్సంపేట ని యోజకవర్గంలోని సంఘటన సంరచనా పర్వ్‌లో భాగంగా జిల్లా ప్రబారి ఉప్పరి రమేష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ల సూచన మేరకు ఈ క్రింది వారిని దుగ్గొండి మండల పదాధికారులుగా నియమించడం జరిగింది. మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ఎన్నికైన ప్రతి మండల పదాధికారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు -నేదురు రాజేందర్- దుగ్గొండి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు. -నియమితులైన వారు ఉపాధ్యక్షులుగా -పొగాకు విగ్నేష్ -మాధం కల్పన -సకినాల నరేష్ -యాదగిరి నవీన్-ప్రధానకార్యదర్శిగాజి-కతారాబాజీ చిరంజీవి -కొండపాక మధు -కార్యదర్శులుగాజి-దూలం సుధా-కడివేండి లింగాచారి-కొత్తూరీ ప్రభాకర్-ఇజ్జగిరి వేణుమాధవ్-కోశాధికారిగాజి-జంగం కావ్య గార్లను నియమించడం జరిగింది

## మే 5 న భువనగిరిలో పి పి టి ప్రతిభ ప్రవేశ పరీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03:పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్ట్ " (పి పి టి) ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రగతి నగర్ లో అత్యున్నత ప్రమాణాలతో అనాథ,పాక్షిక అనాథ మరియు నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను రెసిడెన్షియల్ విధానంలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు గత కొన్ని దశాబ్దాలుగా పాఠశాల నడపబడు నుచున్నది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలకు విద్యార్థులను ప్రతిభా ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు. 5,6,7 తరగతుల ప్రవేశ ము కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ ప్రతిభా పరీక్షను ఈ నెల 5 న జిల్లా కేంద్రంలోని తీరందాస్ గోపి విజ్ఞాన కేంద్రం,బంజారా హిల్స్ భువనగిరి లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు టీఎస్ యుటిఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. హాల్ టికెట్స్ లింక్ :https://expressjs-hallticket-pdf.onrender.com%/సమాచారం కొరకుసంప్రదించు నెంబర్స్ 9908776163,9441463989.


## డాక్టర్ మాధురి డాక్టర్ దిలీప్ ల పెళ్లిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03 భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, డాక్టర్ నల్ల మాధురి డాక్టర్ దిలీఫ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా భువనగిరి బస్టాండ్ ఆవరణలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాచమల్ల వినోద్ కుమార్ ( వీరభద్ర షాపింగ్ మాల్) కుమార్తె,అల్లుడైన డాక్టర్ మాధురి డాక్టర్ దిలీప్ ల వివాహ మహోత్సవం సందర్భంగా భువనగిరి బస్ స్టేషన్ లో ప్రయాణికులకు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి భువనగిరి సభ్యులు సోమ కృష్ణమూర్తి, చింతపండు రాజు, పెంట బాలరాజు, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు దంపతులను ఆశీర్వదించారు.

## తల్లాడ మండలంలో పర్యటించిన సండ్ర

తల్లాడ, మే 03 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పాత పినపాక గ్రామంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మోదుగు ఆశీర్వాదం ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా ఈ విషయాన్ని సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య తెలుసుకొని శనివారం పినపాక గ్రామంలో నివాసంలో వారిని కలుసుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. అదే విధంగా పాత పినపాక గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు ఎక్కిరాల ఆధాం ఇటీవల అనారోగ్యానికి గురి కాగా వారిని కలుసుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట్ లాల్, పినపాక మాజీ సర్పంచ్ వజ్రాల రాంరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తాల్లూరి నర్సింహా, నెలవెల్లి నర్సింహా రావు, యూత్ ప్రధాన కార్యదర్శి కాంపాటి శశికుమార్, తెల్లపూట్ల నర్సింహా, కృష్ణయ్య, బబ్లు, కిరణ్, అరుణ్ పాండు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో

# 54 గుర్తుతెలియని ద్విచక్ర వాహనాలు

## సంబంధిత పత్రాలను తీసుకువచ్చి వాహనాలను తీసుకువెళ్లాలి,

ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక)రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు (54) ద్విచక్ర గుర్తు తెలియని వాహనాలు ఉన్నాయని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజు తెలిపారు . అందుకోసం సదరు వాహన యజమానులు సంబంధిత పత్రాలతో పోలీస్ స్టేషన్ వచ్చి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించరారు. ఇతర వివరాలకు . 8712662466, 8712662421, 8712662422, 8712662468 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

వాహనాల వివరాలు .1) ఏపీ 15 బీహెచ్ 0125, 2) ఏపీ 29సీసీ 9646, 3) ఏపీ 28బిన్ 0359, 4) యూపీ 16ఏజ్ 8037, 5) టీ ఎస్ 28సి 3660, 6) టీఎస్ 35%ు% హెచ్ 9426, 7) ఏపీ 11కె 5494, 8) ఏపీ 05ఎం 9861, 9) ఏపీ 09 బి ఏ 6967, 10) %యూ13జు=%7721, 11) ఏపీ 22 ఏజీ 1338, 12) ఏపీ 29ల్ 6043, 13) ఏపీ 16బి ఈ 0017, 14) టీఎస్ 08 ఈ హెచ్ 1381, 15) ఏపీ 12%ు% హెచ్ 0938, 16) టీఎస్ 11 ఈ డబ్ల్యు 5907, 17) ఏపీ 23క్కు 4032, 18) టీఎస్ 10ఈ టీ 9505, 19) టీఎస్ 08 ఈజీ 9320, 20) ఏపీ 23క్వె 8350, 21) ఏపీ 29ఏ జడ 3032, 22) టీఎస్ 09 ఎఫ్ డి 1665, 23) ఏపీ 09ఎస్ 9997, 24) ఏపీ 16ఏ ఈ 2038, 25) ఏపీ 20ర్ 0558, 26) ఏపీ 29బీసీ 1296, 27) ఏపీ 29బిన్ 1779, 28) ఏపీ 13జె 2362, 29) ఏపీ 07ఈ న్ 3228, 30) ఏపీ 28ఏ డి 9683, 31) ఏపీ 29బి 3181,




32) టీఎస్ 07 ఎఫ్ యు 8532, 33) టీఎస్ 08 ఈ హెచ్ 6118, 34) ఏపీ 09సీడీ 8323, 35) ఏపీ 11ల్ 6151, 36) టీఎస్ 08ఈ ఏ 2289, 37) ఏపీ 39 జే వై 3272, 38) ఏపీ 28 బి ఎక్స్ 5093, 39) టీఎస్ 05ఈ ఎన్ 0432, 40) ఏపీ 28బీవీ 1813, 41) ఏపీ 10ఏ ఈ 2137, 42) ఏపీ 28బియాక్సి 7402, 43) ఏపీ 20స్ 3046, 44) టిఎస్ 09 బీహెచ్డీ /%=8168, 45)ూూా11ూూా%8718, 46) ఏపీ 29బీ ర్ 3662, 47) టీఎస్ 10యాక్ట్/ర్ 5009, 48) ఏపీ 07ఏ యల్0198, 49) ఏపీ 29ఎం 9640, 50) ఏపీ 27బీడీ 4925, 51) ఏపీ 10ఈ పి 4128, 52) ఏపీ 09బి యూయూ 7650, 53) ఏపీ 29కె 4730, 54) ఏపీ 297967.

## దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## మతిస్థిమితం లేని యువకుడిపై దాడి అమానుషం!

### -నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి!-ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్!

ఉమ్మడి వరంగల్ జిల్లా మే 03 (తెలంగాణ పత్రిక) మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గూనిపర్తి లో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృతంగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే సుభాష్, ముత్యాల వెంకటేష్, గిన్నారపు బాబు,మోర్ జయ, మోరే సౌందర్య, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వివరాలు

# ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి 03 మే (తెలంగాణ పత్రిక) కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీ డీవో ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు . ఐకేపీ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్. సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, ఆధ్వర్యంలో ఇప్పటి దాకా 2715 మంది రైతుల నుంచి 53,602 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 28కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి..

# భూములకు చట్టబద్ధత కల్పించుకోండి

### మే 5 - జూన్ 4 వరకు నమోదు చేసుకోండి.. వీణవంక మండల వ్యవసాయ అధికారి గణేష్..




తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 3 భారతదేశ ప్రభుత్వం రైతుల భూములకు రక్షణగా డిస్టలైజేషన్ లో భాగంగా ఆధార్ ను పోలిన, 11 అంకెల యూని కోడ్ ను ప్రతి రైతుకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఫార్మర్ రిజిస్ట్రీ తో ప్రతి రైతు భూమికి చట్టబద్ధత హక్కు కలిగి ఉంటుందని,అందులో భాగంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో రైతుల నుండి పట్టాదారు పాసుపుస్తకాలు, వ్యక్తిగత ఆధార్ నంబర్, ఫోన్ నెంబర్ను జతచేస్తూ.. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా నమోదు చేసుకోని, యూని ఐడి నెంబర్ను పొందాలని, వ్యవసాయ శాఖ జారీ చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీ, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రైతు భరోసా కు, ఇతర పథకాలకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ నుండి భూమి వివరాలు సేకరించడం జరుగుతుందని, పీఎం కిసాన్ యోజన కు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిందని,వీణవంక మండల రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ,మీ దగ్గర్లోని సి ఎస్ సి సెంటర్ లేదా సంబంధిత క్లస్టర్లలో మే 5 నుండి జూన్ 4వ తేదీ లోపు, ఉదయం 9 గంటలకు నిర్ణయించిన, తేదీ, ప్రదేశాలలో ఆయా కస్టర్ పరిధి గ్రామాలలో ఏఈఓ లు అందుబాటులో ఉంటారని, రైతులు తమ పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ , ఆధార్ కార్డ్ జిరాక్స్, లింకు గల ఫోన్ నెంబర్ను అందజేసి, రైతుల వివరాలు నమోదు చేసుకోగలరని, వీణవంక మండల వ్యవసాయ అధికారి గణేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



పినపాక, మే 3(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామ పంచాయతీ ఇప్ప చెట్టు గుంపుకి చెందిన గాందర్ల నర్సయ్య ఇంట్లో పడుకొని ఉండగా పిచ్చి కుక్క ఇంట్లోకి చొరపడి కరవడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి..అటుగా వస్తూ చూసిన వెంటనే స్పందించి దగ్గరుండి 108 వాహనం ఎక్కించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు.

## పదిలో టౌన్ సెకండ్, థర్డ్ సాధించిన విద్యార్థులకు సన్మానం



సత్తుపల్లి, మే 03 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి శ్రీ చైతన్య విద్యాలయం స్కూల్ లో 10 వ తరగతి లో కోట సాయి అంజలి కీ టౌన్ సెకండ్ 583 మార్కులు, మోదుగుముడి రిషిత కు టౌన్ థర్డ్ 582 మార్కులు సాధించిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ నివాసంలో శనివారం స్కూల్ యాజమాన్యం ను, ప్రిన్సిపాల్ నాగరాజుని, విద్యార్థినిలను వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్లో కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నిర్దిష్టమైన ప్రణాళికతో పట్టుదల క్రమశిక్షణతో రాబోయే రోజుల్లో నీట్, జెఈఈ, సివిల్స్ గ్రూప్ వన్, గ్రూప్ టూ వంటి పరీక్షలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జన గణన,కుల గణన నిర్ణయం పట్ల హర్షం



సత్తుపల్లి, మే 03 (తెలంగాణ పత్రిక)దేశంలో కేంద్ర ప్రభుత్వం జన గణన,కుల గణన నిర్ణయం పట్ల హర్షం తెలియజేస్తూ ప్రధాని మాన్యశ్రీ నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. శనివారం సత్తుపల్లి బిజెపి పట్టణ మండల పార్టీ అధ్యక్షులు బానోతు విజయ్ పాలకొల్లు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన, జనగణన చేపట్టడం వల్ల రాబోయే రోజుల్లో దేశంలో అక్రమంగా ఉంటున్న విదేశీయులను పసిగట్టి తిరిగి వాళ్ళ దేశాలకు పంపించడం జరుగుతుందని అలాగే గత 70 ఏళ్లలో ఏనాడూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేయలేదని కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా కాంగ్రెస్ ఒత్తిడితోనే అని మాట్లాడుతుంటే మాకు హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన కుల గణన లో ఎన్నో తప్పులు తడకలు ఉన్నాయని అలాగే బీసీలలో ముస్లిం సమాజాన్ని కలపటం బీసీ సమాజం వ్యతిరేకిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క క్రైస్తవుడు కూడా లేకపోవటం హాస్యస్పాదమని వీటన్నింటినీ ఇప్పుడు కేంద్రం నిర్వహించే కుల జన గణనలో కచ్చితంగా లెక్కలోకి తీసుకొని ఎవరు ఏంటన్నది తెలియచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, మండల పట్టణ ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ, మంద శివ, చీకటి వసంతరావు, వేముల లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, మరియు మహిళా మూర్తులు సత్తుపల్లి పట్టణ, మండల కార్యకర్తలు, నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి, మే 03 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామం లో శుక్రవారం జరిగిన షేక్ వలి పెద్ద కుమార్తె వివాహ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక పర్మిషన్లు ఎవరికోసం
## 11 సంవత్సరాలుగా గోదారి ఇసుకను తరలిస్తున్న బడా వ్యాపారి

### - టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనదే ఇసుక -మణుగూరు మండల కార్యదర్శి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు

పినపాక, మే 3(తెలంగాణ పత్రిక):మండలంలోని సాంబాయిగూడెం, తిర్లాపురం, చిక్కుడుగుంట, రామానుంజవరం, అన్నారం, కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో గిరిజన సొసైటీలకు కేటాయించిన ఇసుక క్వారీలను 11 సంవత్సరాల నుంచి బడా కాంట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ బడా కాంట్రాక్టర్ గత ప్రభుత్వంలోను ఆయనదే పైచేయి ఈ ప్రభుత్వంలో కూడా ఆయనదే పైచేయి సహజ వనరులైన ఇసుక, గ్రావెల్ మణుగూరు మండలంలో ఉన్న ప్రతిదాన్ని టోకెన్ గా తోడేసుకుంటున్న బడా వ్యాపారిపై ఒక్కటంటే ఒక చర్యలు తీసుకున్న పాపాన పోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు. మణుగూరు మండలంలో కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక పర్మిషన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కోట్లల్లో వ్యాపారం సాగటానికి మణుగూరు ప్రాంతం నిలయంగా మారిందని దీన్ని అధికార పార్టీలో ఒక నాయకుడు అండ ఇంత పెద్ద తప్పిదాన్నికి ఎలా పర్మిషన్లు ఇస్తారని ప్రశ్నించారు. ఇసుక తోడుకోవడానికి పర్మిషన్ ఒక్క దగ్గరైతే ఇంకొక దగ్గర తోడుతున్నారు. మనుషుల తోటి తీయాల్సింది యంత్రాల తోటి తీస్తా ఉన్నారు. గోదావరి మధ్యలో పెద్ద పెద్ద జెసిబిలతో తొడుతుంటే అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని అధికారులకు ముడుపులు, కావాల్సిన వాళ్లకు కమిషన్లు, మణుగూరులో ఉన్నటువంటి సహజ వనరులను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాల నుంచి చేస్తున్న సొసైటీ ర్యాంపులు మరియు. పట్టా భూముల్లో తీసినటువంటి ఇసుకపై బడా కాంట్రాక్టర్ ర్యాంపులపై విచారణ చేయించి ఆదివాసీలను అడ్డం పెట్టుకొని సొసైటీలను మొత్తాన్ని గుండు గుత్తగా కొనుక్కొని ఇటు



గిరిజనులను అటు ప్రభుత్వాలను మోసం చేస్తూ కోట్లలో వ్యాపారం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లను భూతద్దంలో చూపించి ప్రజలపై విరుచుకుపడుతున్న అధికారులు ఇటువంటి బడా వ్యాపారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్నో పత్రికలలో వ్యాసాలు ఎన్నో టీవీలలో సహజ వనరులు దోచుకొని పోతున్నారని పదేపదే చెప్పినా ప్రభుత్వం, కోటి 30 లక్షల కుబిట్ మీటర్ పర్మిషన్ ఎందుకు ఇచ్చారు అన్నదే ప్రశ్న. ఇప్పటికైనా ప్రజలు ప్రజాప్రతినిధులు మేధావి వర్గాలు ఆలోచించి రానున్న ముప్పును మన ప్రాంతంలో పసిగట్టి ఈ పర్మిషన్లు తక్షణమే రద్దు చేయాలని గిరిజన సొసైటీలకు వారి అంతట వారు స్వేచ్ఛగా ఇసుక వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మణుగూరు బడా వ్యాపారిపై తక్షణమే చర్యలు తీసుకొని సహజ వనరులు ఒకటైన ఇసుక ఎర్రమట్టిని కాపాడాలని లేని పక్షంలో రానున్న కాలంలో గోదావరి ముప్పు విపరీతంగా మన ప్రాంతానికి ఉంటుందని హెచ్చరించారు

## కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు,నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్

### సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03:కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 20 తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి,ఎస్వి కిరాణం అండ్ జనరల్ స్టోర్ సముద్ర ల శ్రీనివాస్,శ్రీ సాయిరాం ఎలక్ట్రికల్ షాప్ రాములు,గ్రామీణ హమాలి శా రాజిపేట,ఏఈఓ నాగార్జున,గొలనకొండ రజిత కు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోటులను ముందుకు తెచ్చింది అన్నారు.వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోర్టుల అమలు ఐదు సంవత్సరాల ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని అన్నారు.సామాన్యులపై భారాలు మూపి కార్పొరేట్ గుత్త సంస్థలకు పెట్టుబడిదారులకు వేలకోట్ల రైతులు ప్రకటించిందని అన్నారు ఉపాధి నిరుద్యోగం అల్ప అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ



సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి క్గొట్టినందుకే భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి.ఈ సారవధిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం సంపూర్ణ మద్దతును ప్రకటించింది సమ్మె రోజున గ్రామీణ బందుకు ఎస్కేయం పిలుపునిచ్చింది అని ఆయన అన్నారు.ఈ నేపాధ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గం మే విరువైన జరిగే సమ్మెకు సమయత్వం కావాలని సందడిత అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్డేమాన్ బాలరాజు అంగన్వాడీ అయా రుద్రవీణ సరిత ఆలేరు బజార్ హమాలి కార్మికులు అంగిరేకుల సత్యం నరసింహులు గ్రామీణా హమాలి శిరబోయిన రామనర్సయ్య మహేందర్ గ్రామీణామాలి గొరవకొండ ఆంజనేయులు బైరపాక అశోక్ పాల్గొన్నారు.

## అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
## - నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 3: నేడు జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 2975 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగ



అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును మరోసారి పర్యవేక్షించాలని నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో పటిష్ట బందోబస్తు, పకడ్బందీ నిఘా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం 0878-2997247 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

## కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

### - సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని
### - నేడు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

కొత్తగూడెం టౌన్ మే 3( తెలంగాణ పత్రిక) :భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు,



అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బైరి విజయ్ కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం



కోరుట్ల (తెలంగాణ పత్రిక)మే 03.కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సామాన్యులకు అండగా వుండాలని కోరుతూ నూతన అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, కార్యదర్శి కొంపెల్లి సురేష్ లను మరియు కార్యవర్గ సభ్యులను స్వేచ్ఛ సామాజిక సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు.శనివారం సి ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సంస్థ అధ్యక్షులు రాస భూమయ్య అధ్యక్షతన జరిగిన అత్మీయ అభినందన సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి పట్ల ప్రగాఢ విశ్వాసంతో ముందుకు వెల్లుతారని దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ప్రకారం కోర్టులో న్యాయం జరగలంటే లాయర్ల దే కీలక పాత్ర అన్నారు. కోరుట్లలో నిర్మాణం అవుతున్న కోర్ట్ సొంత భవనాన్ని తొందరలో అందుబాటులోకి తేవాలని నూతన కమిటీని కోరారు. ప్రెస్ డే సందర్భంగా అందుబాటులో వున్న పాత్రికేయులు అల్లె రాము, సాంబారు మహేష్ లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో న్యాయవాదులు చెన్న విశ్వనాథం, వొటారికారి శ్రీనివాస్,బద్ది నర్సయ్య, కడకుంట్ల సదాశివ్, గొనె సదానందం, పషియోద్దిన్, నాగనిర్మల, రాసబత్తుల రాజశేఖర్ సంస్థ నాయకులు రుద్ర నాగరాజు,రాస గౌతం, శ్యామ్ సుందర్, భూపెల్లి నగేష్, ముల్క ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 3: రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలని అన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుట్టు పని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ పిడి వేణుమాధవ్ ఉన్నారు. తిమ్మాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో రూ. 5 లక్షల వ్యయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను



త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ.5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారని అన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్, తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 3 (తెలంగాణ పత్రిక ) హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది. కానీ ఈ ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టు ఇది. అంతేకాకుండా, గడ్కరీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు కూడా ఇదే. ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయించారు. కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో, భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగింది. కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు: కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యం సీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వం వాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యం నష్టపరిహారం చెల్లింపులో జాప్యం, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోంది. గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి. మే 5న కేంద్ర మంత్రి నితిన్




గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు గొరిగే కృష్ణ రావుల బాలకృష్ణ గౌడ్ శ్రీనివాస శర్మ దేవసాని బాలచందర్ బొంగు రమేష్ గౌడ్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి రేవు నరసింహ కొల్లు బాల్ రాజ్, ఏసూరి యాదగిరి పోతగోని గోపాల్ గౌడ్ బిజెపి డివిజన్ అధ్యక్షులు రాం ప్రదీప్, సంతోష్ గుప్తా, శాంతి కిరణ్, సంధ్యారెడ్డి, బోరంపేట మురళి, వర్కల రాజేందర్ గౌడ్, ఉప్పు శంకర్, రాము యాదవ్ సంఘీ స్వామి చంద్రయ్య జ్యోతి మేనక తదితరులు పాల్గొన్నారు,

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కలెక్టర్

**- పేదరికం రూపుమాపేందుకు విద్య ఒక్కటే మార్గం. - భరత్ చంద్ర,తల్లి విజయ లక్ష్మీ ని జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానం - ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఇంటికి వచ్చి ఇంటికి సరిపడా బియ్యం,సరుకులు స్వయంగా అందించిన కలెక్టర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03 శనివారం నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం ( షెరిగూడం ) భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు.ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజులలో ఇంటికి వస్తా అని చెప్పిన ప్రకారం ఇంటికి వెళ్లి విద్యార్థి భరత్ చంద్ర చారి,తల్లి విజయ లక్ష్మీ ను కలెక్టర్ అభినందించి ఘనంగా సన్మానించారు.భరత్ చంద్ర చారి ఉన్నత చదువులు చదివి సమాజంలో మీ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.కష్టపడి చదివి నాకు ఇచ్చిన మాట ప్రకారం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నెలకు సరిపడ సరుకులు,ఖర్చుల నిమిత్తం 5000=00 రూపాయలు అందజేయడం జరిగింది.ఎప్పుడు ఏం అవసరం వచ్చిన నేను ఆదుకుంటానని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్. ముఖ్యంగా చదువు విషయంలో ఎలాంటి సహాయం కావాలన్న నేను సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు.భవిష్యత్తులో స్థిరపడే వరకు నేను నీకు అండగా



ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల బీభత్సం - అల్‌మన్స్ డెయిరీ ఫార్మ్‌లో భారీ ఆస్థి నష్టం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03గత రాత్రి కురిసిన అకాల వర్షాలతో భువనగిరి జిల్లా, మగ్దంపల్లి రోడ్డులో బోమ్మైపల్లి రైల్వే స్టేషనుకు సమీపంలో ఉన్న అల్‌మన్స్ డెయిరీ ఫార్మ్ (సర్వే నం. 722, 723, 784) లో తీవ్ర నష్టం సంభవించింది.ఒకే సారి షెడ్ కులడం వల్ల గేదెలకు తీవ్ర గాయాలు,పంట పొలాలు నీటమునిగిపోయాయి,భారీ షెడ్లు ధ్వంసమయ్యాయి.ఈ ఫార్మ్ యాజమాన్యమును షైనాజ్ బేగం,ముహమ్మద్ అరిఫ్,ముహమ్మద్ అబ్దుల్లా నిర్వహిస్తున్నారు.ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగింది,అంచనా ప్రకారం నష్టం 5 లక్షల రూపాయలు వరకు ఉంటుంది అని అంచనా వేశారు.ఈ సందర్భంగా రైతుషైనాజ్ బేగం మీడియాతో మాట్లాడుతూ..''మా జీవనాధారం కేవలం కొన్ని గంటల్లో కుప్పకూలిపోయింది.గేదెలకు తీవ్ర గాయాలు కావడం,పెద్ద షెడ్లు ధ్వంసం కావడం మాకు తీవ్రమైన నష్టాన్ని కలిగించింది.ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు మాకు తక్షణ సహాయం ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేసారు.

## ఉప్పల్ మినీ శిల్పరామంలో సమూస్కృతిక కార్యక్రమాలు

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్‌మే 3 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శని వారం అర్చన గుట్టి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . గణేశా పంచరత్న, సరోజ దళ నేత్రి, మాధవ మాధవ,భో శంభో, ఒకపరి కొకపరి, పద్మావతి పరిణయం నృత్య రూపకం అంశాలను సహస్ర, కీర్తన, హంసిని, సింధూర, శ్రీహిత, సుదీక్ష, హర్షిని, తనిష్క, రుహానిక, తాన్విశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. వెంకట్ రెడ్డి చైర్మన్ జి వి ఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఊర్వశి అంబటి కూచిపూడి కళాకారిణి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## చిల్కానగర్ లో 64 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన, కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 3( తెలంగాణ పత్రిక):చిలుక నగర్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో 64 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ ఎక్స్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం జిహెచ్ఎంసి అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో అన్ని కాలనీలకు బస్తీలకు నూతన రోడ్లు నిర్మిస్తున్నామని, అన్నారు సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణంలో పాటించాలని లేదంటే కఠిన చర్యలు ఉంటాయని కాంట్రాక్టర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, టిఆర్ఎస్ నాయకులు కొకొండ జగన్ ముదిరాజ్, ఏదుల కొండల రెడ్డి , కొల్లూరి శ్యామ్ కాలనీవాసులు సుబ్బారావు, డాక్టర్ సురేష్ వర్మ సత్యం తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...

భీమారం మే 3 (తెలంగాణ పత్రికా)జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని వెంకట్రావుపేట, మేడిపల్లి మండలంలోని ధమ్మన్నపేట ,వల్లంపల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్ డి ఓ జీవకర్ రెడ్డి, సంబంధిత తహశీల్దార్ రవి కిరణ్ ఇతర అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు గోదావరి జలాల సాధన కోసం కొత్తగూడెం లో భారీ ప్రదర్శన,సభ

**- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి- ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా? జిల్లాలో రిజర్వాయర్లు లేకుండా చేస్తారా?- ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్**






కొత్తగూడెం టౌన్ మే 3 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు, శనివారం నాడు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని,పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పాతబస్ డిపో నుంచి పద్మశాలి కళ్యాణ మండపం వరకు వందలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం మచ్చ వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సు లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు, ప్రాజెక్టు కోసం సాగు భూములు ఇచ్చిన రైతులకే సాగునీరు ఇవ్వకుండా చేస్తారా అని ఆయన ప్రశ్నించారు, ప్రాజెక్టు డిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం మారుస్తున్నారని ప్రశ్నించారు, మంత్రి భూములకోసం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు డిజైన్ మార్చడం వల్ల జిల్లాలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్లు లేకుండా పోయాయని ఇది జిల్లా ప్రజలకు చేసిన తీవ్ర అన్యాయమని అన్నారు, జిల్లా రైతాంగం రాజకీయాలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. రీడిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం? మంత్రి భూములకోసమా? కమీషన్ల కోసమా?లిసిపిఎం సూటి ప్రశ్న. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరుగుతుంటే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల సాధన కోసం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర వందరోజులు 2600కి,, మీ చేశామని,పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మహారైతు పాదయాత్ర చేశామని తెలిపారు,తలాపునే గోదావరి పోతుంటే జిల్లా రైతులు సాగు నీరు లేక అవస్థలు పడుతున్నారని సిపిఎం సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటం చేసిందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు వచ్చిందని సంతోషపడ్డ ప్రజలకు మిగిలింది విషాదమేనని అన్నారు,డిజైన్ మార్చి గోదావరి జలాలను తరలించుకుపోతుంటే చూస్తూ ఊరుకోవద్దని సాగునీటి సాధనకు మరో ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు, జిల్లాలో ఉన్న చెరువులన్నింటికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, ప్రాజెక్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను పూర్తి చేయాలని, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా తరలిస్తే చూస్తూ ఊరుకోమని జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎ జె రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి,కొక్కెరపాటి పుల్లయ్య,కారం పుల్లయ్య, ,లిక్కి బాలరాజు,అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్ , జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ,కొండపల్లి శ్రీధర్,,ఎస్ ఏ నబి, గడ్డం స్వామి,నిమ్మల వేంకన్న,భూక్యా రమేష్,కొండబోయిన వెంకటేశ్వర్లు,ముదిగొండ రాంబాబు,యాసా నరేష్,సత్రపల్లి సాంబశివరావు,మోరంపూడి శ్రీనివాసరావు,మండల కార్యదర్శులు కొమరం కాంతారావు,ఆలేటి కిరణ్, ఈసం నర్సింహారావు,పాకాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నత స్థానాలకు ఎదగాలి:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, మే03(తెలంగాణ పత్రిక) :విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోఅభినందించారు.గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలులో భారీ కుంభకోణం ఉత్పత్తి అయిన పంటకు కొన్న దానికి చాలా తేడా

**- కుంభకోణంలో కాంగ్రెస్ పెద్దల హస్తం - రైతులకు క్వింటాకు దాదాపు 2 వేలకు పైగా నష్టం - సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను శిక్షించాలి -మాజీ ఎమ్మెల్యే పెద్ది డిమాండ్**



నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె గోవర్ధన్ రెడ్డి, వై సతీష్ రెడ్డి, ఇతర నేతలు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కామెంట్స్ 2024-2025 లో 25 లక్షల మంది పత్తి పంట పండించారు.. 49 లక్షలు బేల్స్ పత్తి పంట పండింది సీసీఐ కొన్నది 41 లక్షల బేల్స్.. ప్రైవేట్ ట్రేడింగ్ జరిగింది 8 లక్షల బేల్స్ , సీసీఐకి అమ్మిన రైతులు 6 లక్షల 30 వేలు మాత్రమే ,ట్రక్ పట్టీలు జారీ చేసినవి 9 లక్షలు మాత్రమే 60 వేల టీఆర్‌లు ప్రభుత్వం ఇచ్చింది. పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు 7521 రూపాయలు అయితే ప్రైవేట్ మార్కెట్‌లో రూ. 5500-6000 మించలేదు సీసీ కెమెరాలు పరిశీలిస్తే దొంగలు దొరుకుతారు దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో ఓ ఫైవ్ స్టార్ హోటల్లో సీసీఐ అధికారులు, ప్రముఖ ట్రేడర్స్ మధ్య జరిగిన రహస్య సమావేశంలో కుంభకోణానికి బీజం పడింది .ఉత్పత్తి అయిన పంటకు కొన్న దానికి చాలా తేడాలు ఉన్నాయి 80 శాతం పంటను సీసీఐ కొనుగోలు చేసిందని రికార్డులు చెబుతున్నాయి కేవలం 20 శాతం మంది రైతులే సీసీఐకి పంట అమ్మారు, మిగతాది అంతా కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి మిగతాది సీసీఐకి అమ్ముకున్నారు. ఇందులో పెద్ద కుంభకోణం జరిగింది కాంగ్రెస్ నేతలు చివరకు పత్తి రైతులను కూడా వదలలేదు మూడు వేల కోట్ల రూపాయల మేర పత్తి రైతులను నిలువు దోపిడీ చేశారు ,నకిలీ టీఆర్ నంబర్లతో పత్తి రైతులను కాంగ్రెస్ నేతలు మోసం చేశారు, పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయడం వల్ల రైతులు నష్టపోయారు. ట్రేడర్లు, బ్రోకర్ల అకౌంట్లలో పత్తి పంట డబ్బులు పడ్డాయి ఇందులో సీసీఐ, మార్కెటింగ్ అధికారుల హస్తం ఉంది ,పౌర సరఫరాల శాఖలో టెండర్ల కుంభకోణంలో సీఎం, మంత్రి ఉత్తమ్ హస్తం ఉంది .పార్టీ తరపున హైకోర్టులో పిల్ విచారణలో ఉంది. 14 వాయిదాలు తీసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడం లేదు పౌరసరఫరాల శాఖలో కుంభకోణం జరిగినట్టే పత్తి కొనుగోళ్లలో కుంభకోణం జరిగింది , పత్తి కొనుగోళ్లలో ఏడుగురు మార్కెట్ కమిటీ కార్యదర్శులు సస్పెండ్ అయ్యారు. కొంత మందికి షోకాజులు జారీ చేశారు . ఈ కుంభకోణంలో కాంగ్రెస్ పెద్దల హస్తం ఉంది రైతులు తమ పత్తి పంటను క్వింటాల్‌కు రూ. 5 వేలకు అమ్ముకుంటే బ్రోకర్లు ఏడు వేలకు పైగా దండుకున్నారు ,రైతులు దాదాపు క్వి%శీ%టాల్‌కు రూ. 2 వేలకు పైగా నష్టపోయారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను శిక్షించాలి

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవికి ఘనసన్మానం

కోదాడ : మే 03 ( తెలంగాణ పత్రిక):మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్నో రకాలుగా ఉద్యమాలు చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి అనేక పోరాటల ఫలితంగా సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ పట్టణ పరిధిలోని శకుంతల థియేటర్ చౌరస్తాలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా పిడమర్తి రవి కి కోదాడ నియోజకవర్గ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పక్షపాతిగా ఉంటుందని దళితుల సంక్షేమ కోసం అనేక రకాలుగా కృషి చేస్తుందని దళితుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండె పొంగు రమేష్,గంధం పాండు,మాదిగ



జేఏసీ రాష్ట్ర నాయకులు కొండమీది గోవిందరావు,నూకపంగు ఈదయ్య,దశరథ పిడమర్తి,బ్రహ్మం,సైదులు,నరేష్, జంగా శ్రీను,కుడుముల జాన్ పీటర్,జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి రామన్న ఆధ్వర్యంలో



మందమర్రిటౌన్ మే 03 (తెలంగాణ పత్రిక ) మందమర్రి పట్టణ 7. వార్డ్ కు చెందిన జూపాక నరసయ్య 11వ రోజు కార్యక్రమానికి 25 కేజీల బియ్యం జాతీయ మాల మహానాడు మందమర్రి పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజ్జల్లి లక్ష్మణ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్ పట్టణ అధికార ప్రతినిధి బండ రవి సీనియర్ నాయకులు కోడి పెల్లి రాజం మద్దెల విజయ్ కుల బాంధవులు పాల్గొన్నారు

## అయ్యప్ప దీక్ష కమిటీ సభ్యులకు మెమొంటో తో సన్మానం



వనపర్తి జిల్లా పెబ్బేరు 03మే (తెలంగాణ పత్రిక)అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి,నీ గానమే నా ప్రాణం,స్వర్ణోత్సవ వేదిక లో పాల్గొన్న పెబ్బేరు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే.ఈశ్వర్ గురుస్వామి సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు మెమోంట్స్ తో ఘనంగా సన్మానించారు.

## మట్టిలోమాణిక్యాన్ని-అభినందించిన జన విజ్ఞాన వేదిక



సిరిసిల్ల, మే 03,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని రంగినేని ట్రస్ట్ పదవ తరగతి ఫలితాలు 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు-568 సాధించిన విద్యార్థి పోతుగంటి మణికంఠ ను జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాలువాతో నగదు పారితోషికంతో ఘనంగా సన్మానించడం జరిగింది.అంతేకాకుండా అత్యంత నిరుపేద విద్యార్థిని చేరదీసి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరదాక ఉచిత విద్య, భోజన సౌకర్యం కల్పించి మట్టిలో మాణిక్యాన్ని తయారు చేయడానికి కృషి చేసినటువంటి రంగినేని ట్రస్ట్ రంగినేని మోహన్ రావు మరియు ట్రస్ట్ లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరినీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ సి. రామరాజు , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు సంపత్ రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ద్యావనపెల్లి శ్రీహరి మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆవుల పట్టివేత...

తెలంగాణ పత్రిక రెబ్బెన మే 3 : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గము నుండి ఆవులను అక్రమంగా తరలిస్తుండగా రెబ్బెన మండలం దేవుల గూడా వద్దగో సంరక్షణ సమితి పట్టుకున్నారు. ఆవులను తరలిస్తున్న వాహనాలకు ముందు ఎస్కార్ట్ వాహనంలో కొంతమంది ప్రయాణిస్తూ పోలీసులు లేరని రోడ్డు క్లియరెన్స్ ఇస్తూ వాహనాలను ముందుకు తీసుకు వెళుతున్న ఆడియోలు సైతం బయటకు వచ్చాయి. ఆసిఫాబాద్, సిర్పూర్ నుండి బొలెరో వాహనంలో రెండు రెండు ఆవులను తరలిస్తూ మంచిర్యాల వద్ద డంపు చేసి అక్కడి నుండి ఐచర్ వాహనంలో వందల సంఖ్యలో ఆవులను హైదరాబాద్ కు తరలిస్తు కొత్త దందాకు అక్రమార్కులు తెర లేపుతున్నారు. పోలీసులు గోసంరక్ష సమితి సభ్యులు అక్రమ ఆవుల వాహనాలను పట్టుకున్న ఆవుల అక్రమ దందా మాత్రం ఆగటం లేదు. ఈ తతంగం అంతా అధికారుల కనుసనల్లోనే జరుగుతున్నట్లు పలువురి ఆరోపణ... ఇప్పటికైనా ఆవుల అక్రమ రవాణాకు ఉన్నత స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని సంరక్షకు సమితి సభ్యులు కోరుతున్నారు.

## వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ఏర్పాటు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 03) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో జిల్లా యువజన క్రిడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం 3 వ రోజులో బాగంగా క్రీడాకారులు మానసికంగా శారీరకంగా బలంగా ఉండాలని సీనియర్ క్రీడాకారులు అడగగానే వాలీబాల్ శిక్షణకు వచ్చే క్రీడాకారులకు సాయంత్రం శిక్షణ సమయంలో ఆకుల.శ్రీకాంత్, అరటిపండ్లు మరియు ఉదయం కోడి గుడ్లను క్రీడాకారులకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గ్రామ యువత పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదు

## - మంత్రి సీతక్కను బదనాం చేస్తే సహించేది లేదు



మంగపేట,మే03 (తెలంగాణ పత్రిక) మండలంలోని గొల్లగూడెంలో ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు విషయంపై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదని రెండు ఊర్ల మధ్య వున్నా గొడవ ను కలెక్టర్ ఎంక్వైరి చేపిస్తున్నారు అని రమనక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట ఏర్పాటు చేసిన విలేఖలు సమావేశంలో ఆ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు మాట్లాడుతూ భూభారతి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద చల్లడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కకు ప్రజల్లో మరింత ఆదరణ వస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై కూడా పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో.. జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సనాతన ధర్మ పరిరక్షణ సమితి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి

కోరుట్ల (తెలంగాణ పత్రిక)మే 03 శ్రీ రామానుజాచార్యుల జయంతి. ఉత్సవాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సనాతన ధర్మ పరిరక్షణ సమితి హిందూ ఐక్యవేదిక తెలంగాణ కన్వీనర్ వోడ్నాల రామారావు మాట్లాడుతూ, జగద్గురు, ఆద్య జ్ఞాన యోగి, హిందువులను ఏకతాటిపై తెచ్చిన ఆది గురువు శ్రీ ఆది శంకరాచార్యులు. మరియు శ్రీ రామానుజాచార్యుల జయంతి. తత్వవేత, భక్తి ఉద్యమం బోధనల ద్వారా హిందూ మతానికి ఒక నూతన దిశను ఏర్పరిచిన సామాజిక సంస్కర్త రామానుజాచార్యుల జయంతి. జన్మదినం పురస్కరించుకొని హిందూ సమాజం సమిష్టిగా ఒక శుభకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం ఇద్దరి మహానుభావులకు ఇలానే జయంతి ఉత్సవాలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు మరియు ప్రతినిధులు హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు ప్రకాష్ అమర్నాథ్ శ్రీధర్ భూషణ్ గణేష్ మధు సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు మంచాల



జగన్ బట్టు హరికృష్ణ సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు అల్లే మురళి, రంజిత్,సంపత్, సురేష్, సాగర్ మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపిఎం సునీత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి



నల్లబెల్లి మే 03 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలంలోని శనిగరం ముచ్చింపుల రంగాపురం రేలకుంట గ్రామాలలో ప్రియతమ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో ఏపిఎం సునీత నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించినారు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిచార్ల శివ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ నాయకులు జిల్లా మునీందర్ దేగల కృష్ణ జెట్టి రామ్మూర్తి వైనాల పవన్ పోగుల కుమారస్వామి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ బోయిని ములుక రాజేష్ వెంగళదాస్ రమేష్ జంగిలి మోహన్ నాయకులు అర్షం యాకయ్య నీరెడ్డి బిక్షపతి మాసంపల్లి అఖిల్ రవీందర్రావు ఫుల్ సింగ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవడం మనందరి బాధ్యత

ఏటూరునాగారం(ములుగు) మే3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: లైబ్రరీ మూమెంట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల లో చదివే విద్యార్థులకు తమ వంతు బాధ్యతగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. రిటైర్డ్ ఐఏఎస్ విష్ణు, రిటైర్డ్ ఐపీఎస్ ఉమాపతి, అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ సతీష్ కుమార్ పెండ్యాల మరియు లైబ్రరీ మూమెంట్ సభ్యులు పాల్గొని నోట్ బుక్ కవర్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ మూమెంట్ వ్యవస్థాపక సభ్యుడు అయిన దూపాటి సతీష్ మాట్లాడుతూ మీ బాల్యంలో మీ “మానసిక ఎదుగుదలకు పునాది” అయిన పాఠశాలల గురించి ఒక్కసారి మీ వంతు “బాధ్యతగా ఆలోచించండి” ప్రభుత్వ పాఠశాలలు వాటంతట అవే “సహజ మరణానికి” గురౌతాయి..?? ఈ ప్రమాదం నుండి ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి అంటే ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరు బాధ్యతగా



స్వీకరించిన రోజే ప్రభుత్వ పాఠశాలలు నిరుపేద విద్యార్థులకు ఎప్పటికీ అందు బాటులో ఉంటాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా నీ బాధ్యత నీకు సమయం ఉన్నపుడు మీ పాఠశాలను సందర్శించండి.

# ఇద్దరు ఏటీఎం దొంగలను అరెస్ట్

## తిరుమలగిరి డివిజన్ పోలీసులు-వెల్లడించిన ఏసిపి జి.రమేష్,ఇన్స్పెక్టర్ జి.నాగరాజు




సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 03 తెలంగాణ పత్రిక : ఏటీఎం కార్డు వినియోగదారులను మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 75 వేల నగదును రెండు సెల్ఫోన్లో ఒక కారును స్వాధీనం చేసుకున్న సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఉత్తర మండలం డిసిపి సాధన రశ్మి పెరుమాళ్ ఆదేశాలతో తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఉత్తర మండలంలోని తిరుమలగిరి డివిజన్ ఏసిపి జి.రమేష్, తిరుమలగిరి ఇన్స్పెక్టర్ జి.నాగరాజు,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట శివరావు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి జి.రమేష్ మాట్లాడుతూ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టిఏ కార్యాలయం వద్ద ఉన్న ఎస్బి ఐ ఏటిఎం లో ఓ వ్యక్తి అమౌంట్ డ్రా చేసినహొడబ్బులు రాకున్నా విత్ డ్రాఅయ్యాయని వచ్చిన మెసేజ్ రావడంతో సదరు బాధితుడు ఎస్బిఐ లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని ప్రతిష్టగా తీసుకున్న బ్యాంకు సిబ్బంది జరిగిన విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు సాంకేతిక ఆధారాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు లో యూపీ రాష్ట్రానికి చెందిన అతిక్ అహ్మద్,మహమ్మద్ డానిష్ ఇద్దరు స్నేహితులు బాంబేలో క్యాబ్ డ్రైవర్లుగా పనిచేసే వీరు ఇటీవల నగరానికి వచ్చి తిరుమలగిరిలోని ఎస్బిఐ ఏటిఎం మిషన్ నుండి డబ్బు వచ్చే ప్రాంతంలో టేపు వేసి కొద్ది దూరంలో కారులో కూర్చుని వచ్చే పోయే వారిని గమనిస్తూ ఉండేవారు. ఈ దశలో ఏటీఎం నుండి విత్డ్రాల్ చేసిన వారికి డబ్బులు రాకపోవడం తో ఏదో టెక్నికల్ ఇష్యూ అని వెళ్లిపోవడం జరుగుతుండేది. ఆ వెంటనే వీరి లోపలికి వెళ్లి ప్రతిసారి టేప్ తీయడం డబ్బులు తీసుకోవడం మళ్ళీ టైప్ చేయడం ఇలా దాదాపు 12 మంది నుండి రూ.90 వేలు రూపాయలు పైగా నగదును తస్కరించారు. ఈ విషయాన్ని ఆధారాలు సేకరించిన తిరుమలగిరి పోలీసులు వీరిపై గట్టిగా పెట్టారు. చెన్నై వరకు ప్రయాణించిన వీరు తిరిగి ఇదే ప్రాంతం నుండి తిరిగి వస్తుండగా పోలీసులు మాటువేసి పట్టుకొని రిమాండ్ కు తరలించామన్నారు. ఈ కార్యక్రమం లో డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.ప్రశాంత్,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మంత్రు నాయక్,పోలీస్ సిబ్బంది శైలేష్,మహేందర్ పాల్గొన్నారు..




# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా

కొత్తగూడెం టౌన్ మే 03( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం శేషగిరి భవన్లో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పాల్గొని పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1959 మే 3 వ తారీఖున న్యూఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని ఈ 66 సంవత్సరాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని 18 సంవత్సరాలు వయసు కలిగి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత యువజన సంఘానికి ఉందని విద్యా వైద్యం ఉపాధి కోసం అనేక పోరాటాలు చేసి నా ఘనత ఏఐవైఎఫ్ కి ఉందని ఆయన అన్నారు దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు యువత పోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో ప్రధాన పాత్ర పోషించాలని అదేవిధంగా లి బిఎన్ఈజిఎ లి పార్లమెంట్లో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ స్కీంను చట్టంగా అమలు చేయాలని యువత ఉద్యమ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో ఒకవైపు నరేంద్ర మోడీ పాలన మత ఉద్దేశాలను రెచ్చగొడుతూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నరేంద్ర మోడీని గద్ద దింపే దాంట్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోలిఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరాలిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం శేషగిరి భవన్లో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పాల్గొని పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1959 మే 3 వ తారీఖున న్యూఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని ఈ 65



సంవత్సరాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని 18 సంవత్సరాలు వయసు కలిగి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత యువజన సంఘానికి ఉందని విద్యా వైద్యం ఉపాధి కోసం అనేక పోరాటాలు చేసి నా ఘనత ఏఐవైఎఫ్ కి ఉందని ఆయన అన్నారు దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు యువత పోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో ప్రధాన పాత్ర పోషించాలని అదేవిధంగా బిఎన్ఇజీఏ పార్లమెంట్లో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ స్కీంను చట్టంగా అమలు చేయాలని యువత ఉద్యమ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో ఒకవైపు నరేంద్ర మోడీ పాలన మత ఉద్దేశాలను రెచ్చగొడుతూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నరేంద్ర మోడీని గద్ద దింపే దాంట్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు బాజోజు రవికుమార్ ఈ వైఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖయ్యూం,ఏఐవైఎఫ్ నాయకులు ఎస్కే రసూల్,పారిపర్తి రాజు, ప్రసాద్, గణేష్, హరినాథ్, ఇమ్రాన్ ,సమీర్ హరి, తదితరులు పాల్గొన్నారు

# తొమ్మిది తమ్రఫలకాలు వేంగి చాళుక్యుల కాలంనాటి శాసనాలు

కోదాడ : మే 03 (తెలంగాణ పత్రిక):కోదాడ పట్టణంలోని ముస్లిం స్మశానవాటికలో ఇటీవల తవ్వకాలలో బయటపడిన అరుదైన రాగి ఫలకాల శాసనాల శాస్త్రీయ శుభ్రపరచడం మరియు సంరక్షణ ప్రక్రియను భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ) ప్రారంభించింది. 7 నుండి 12వ శతాబ్దాల మధ్యకాలానికి చెందిన తొమ్మిది తామ్రఫలకాలు, వేంగి చాళుక్యుల పాలన కాలానికి చెందినవిగా ఇప్పుడు నిర్ధారించబడ్డాయి. వీరు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో విస్తృతంగా పరిపాలించారు. ఏఎస్ఐ ఎపిగ్రఫీ డైరెక్టర్ కె. మునిరత్నం రెడ్డి సూచనల మేరకు హైదరాబాద్లోని సైన్స్ బ్రాంచ్ ఈ ఫలకాలపై రసాయన చికిత్స ప్రారంభించి వాటిని పునరుద్ధరిస్తోంది. శాసనాల్లో చాళుక్య పాలకులు జారీ చేసిన చార్టర్లు ఉండవచ్చని ప్రాథమిక విశ్లేషణలు సూచిస్తున్నా పూర్తి వివరాలు ఇంకా అర్థమయ్యే స్థితిలో లేవు అని శుభ్రపరచడం అనంతరం తామ్రశాసనాల ఖచ్చితమైన ముద్రలు ఎస్టాంపేజీలు తీసుకొని వాటిపై లిప్యంతరణ విశ్లేషణ జరపనున్నట్లు ఏఎస్ఐ పేర్కొంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ శాసనాల్లో భూమి మంజూరు పరిపాలనా విధానం సామాజిక నిర్మాణం మరియు మతపరమైన దానాల వివరాలు ఉండే అవకాశం ఉంది. ఈ అవిష్కరణ వేంగి చాళుక్యుల చరిత్రకు మరియు తెలంగాణ ప్రాచీన మధ్యయుగ కాలానికి కొత్త కాంతిని జోడించనుంది.

# మతం పేరుతో మారణహోమం సృష్టిస్తే సహించేది లేదు.!

## - నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలి - ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది - రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరిక

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే03 (తెలంగాణ పత్రిక): దళితులపై దాడులు చేస్తూ...మతం పేరుతో మారణహోమం సృష్టిస్తే సహించబోమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామం ఎల్లాదాస్ నగర్ కు చెందిన దళిత యువకుడు అజయ్ ను కట్టెసి కొట్టి బట్టలు విప్పి ఊరేగించిన సంఘటనపై శనివారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా అజయ్ పై దాడి వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. వేరె ఇతర గ్రామానికి చెందిన బిజెపి,విహెచ్ పి, భజరంగ్ దళ్ నాయకులు అజయ్ పై దాడి చెసి జై శ్రీ రామ్ అంటు నినాదాలు చేస్తూ బట్టలు విప్పి దాడి చెశారని వివరించారు. సదరు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడి చెస్తే సహించేది లేదని అన్నారు. ఇటివల కాలంలో కులం, మతం పేరుతో ఎస్సీ, ఎస్టీలపై దాడులు చెస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కమిషన్ అండగా వుంటదని భరోసా కల్పించారు. అజయ్ పై దాడి చేసిన నిందితులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్, ఎసిపిలను



ఆదేశించారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ దళితుల జోలికి వస్తే చూస్తూ ఉరుకొబోమని హెచ్చరించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అభినయ్, శ్రీకాంత్, బుద్ది సత్యనారాయణ, ప్రసాద్,పులి కల్పన, నరేష్, పులి కల్పన, ఎగొండ, వెణు, రాజలింగం, బైరి వెంకటెశం , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్ నీటమునిగి ఇద్దరి మృతి

## - ఈతకు వెళ్లి నలుగురికి గల్లంతు- ఇద్దరిని కాపాడిన స్థానికులు








చిన్నకోడూరు మే 3(తెలంగాణ పత్రిక): సిద్దిపేట చంద్లాపూర్లోని రంగనాయక సాగర్ రిజర్వాయర్లో విషాదం చోటు చేసుకుంది. ఇక్కడ సేద తీరేందుకు వచ్చిన వారిలో నలుగురు రిజర్వాయర్లో మునిగి గల్లంతయ్యారు. నలుగురిలో ఇద్దరిని స్థానికులు కాపాడారు. ఇద్దరు చనిపోయారు. చనిపోయిన బాలుడు, బాలికల మృతదేహాలను వెలికితీశారు. వరంగల్ జిల్లా ఖాజీపేటకు చెందిన ఎజాజ్ అలీ, యాకుబ్ బాబాలు తమ కుటుంబ సభ్యులు13 మందితో ఇన్నోవా వాహానాలలో హైదరాబాద్ వెళ్తూ మార్గ మధ్యలో రంగనాయక సాగర్ చూసేందుకు వచ్చారు. ఈ కుటుంబాలకు చెందిన ఒక బాలిక సహా నలుగురు పిల్లలు ఈత కోసం రిజర్వాయర్లోకి దిగారు. వీరిలో ఈత కొట్టేందుకు దిగిన బాలిక గల్లంతయ్యింది. దీంతో బాలికను కాపాడే ప్రయత్నంలో మిగతా ముగ్గురు కూడా గల్లంతయ్యారు. స్థానికులు గమనించి ఈ నలుగురిలో ఇద్దరిని కాపాడారు. మెహరాజ్(13), అర్బాజ్(15) మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చిన్నకోడూరు పోలీసులు, జిల్లా ఫైర్ అధికారి సదన్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది చేరుకొని గజ ఈతగాళ్ళ సాయంతో మృతదేహాలను వెలికి తీశారు.సంఘటనా స్థలాన్ని సిద్దిపేట ఏసిపి మధు మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును ఆరా తీశారు. ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## వేసవి శిక్షణ శిబిరాలను

# విద్యార్థులు వినియోగించుకోవాలి

### మండల విద్యాధికారి అనురాధ




నల్లబెల్లి మే 03 (తెలంగాణపత్రిక) సంవత్సరకాలము అంతా విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టి మానసిక ఒత్తిడికి గురవుతారు. వేసవి సెలవులలో సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవడానికి, సెల్ ఫోన్ లకు అతుక్కుపోకుండా సమయాన్ని తమకు ఇష్టమైన రంగాలలో గడపడం కోసము తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ వరంగల్ జిల్లాలో 50 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయడం జరిగినది. అదేవిధంగా మన నల్లబెల్లి మండలంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సంవత్సరము మే ఐదు నుండి మే 19 వరకు 15 రోజులపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తుంది. ఉదయము ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తారు. అందులో ఆటలు,డ్రాయింగ్, పెయింటింగ్,కరాటే,డాన్స్ స్పోకెన్ ఇంగ్లీష్ వంటి వివిధ రంగాలలో శిక్షణ ఇస్తారు ఈ శిబిరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలే కాకుండా హాస్టల్స్ లో చదివే ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు కూడా నమోదు చేసుకోవచ్చు. బాల బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్నాక్స్ కూడా ఇవ్వబడుతుంది. విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో ఎన్నిక చేసుకొని శిక్షణ తరగతులకు హాజరు కావచ్చు. విద్యార్థులు నాలుగవ తారీకు లోపు ఆయా విభాగాలలో హెచ్ఎం ని కలిసి అప్లికేషన్ అందించగలరు వారి యొక్క వివరాలు తెలుపగలరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ వేసవి ఉచిత శిక్షణ శిబిరం ను ఉపయోగించుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు,గ్రామ పెద్దలకు, శ్రేయోభిలాషులకు, విద్యావంతులకు, యువకులకు సహకరించవలసిందిగా కోరుచున్నాను. నల్లబెల్లి మండలంలో మండలంలో మూడు పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ నల్లబెల్లి, జడ్పీహెచ్ఎస్ నందిగామ,జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి పాఠశాలల్లో ఈ అవకాశం ఇవ్వడం జరిగింది ఎంఈఓ నల్లబెల్లి.

# ఆయిల్ ఫామ్ తోటల్లో నీటి కొరతను నివారించండి

## -క్షేత్రస్థాయి సందర్శనలో రైతులకు సూచనలు ...



నంగునూరు, మే 03(తెలంగాణ పత్రిక):ఆయిల్ ఫామ్ తోటల్లో సాగు నీరు తక్కువగా ఉన్న రైతులు నీరు పారే భాగం లో వ్యవసాయ వ్యర్థాలతో మల్చింగ్ చేసుకోవాలని,దీనివల్ల మొక్కలను నీటి ఎద్దడి నుంచి కాపాడుకోవచ్చని ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి భాస్కర్ రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలోని దేవేందర్ రెడ్డికి చెందిన ఆయిల్ ఫామ్ తోటలో శనివారం ఉద్యాన వన, వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ అధికారులు క్షేత్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి భాస్కర్ రెడ్డి, ఉద్యాన అధికారి బాలాజీ, ఆయిల్ ఫెడ్ ప్రాంతీయ అధికారి శంకర్, ఆయిల్ పామ్ రైతుల సమాఖ్య ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి భాస్కర్ రెడ్డి, ఉద్యాన అధికారి బాలాజీ రైతులకు పలు సూచనలు చేశారు. ఆయిల్ ఫామ్ తోటల్లో వేసవిలో నీటిని, ఎరువులను అందించే విషయంలో జాగ్రతలు వివరించారు. పశువుల ఎరువు గాని వర్మి కంపోస్ట్ ఎరువు గాని మొక్కలకు అందిస్తే వేసవిలో నీటిని నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. దీనివల్ల నీటి కొరత నుంచి వేసవిలో మొక్కలను కాపాడుకోవడమే కాక, మొక్కలకి ఎరువు లభిస్తుందన్నారు. ఒక సంవత్సరం మొక్కలకు మొక్క మొదలు భాగం నుంచి చుట్టూ 50 సెంటీ మీటర్లు, రెండు సంవత్సరాల మొక్కలకు 75 సెంటీ మీటర్లు, మూడు అంత కంటే ఎక్కువ సంవత్సరాల మొక్కలకు 100 సెంటి మీటర్లు అంటే ఒక మీటర్ దూరంలో నీటిని గాని ఆహారాన్ని గాని తీసుకునే వేరు వ్యవస్థ ఉండదని చెప్పారు. ఈ పరిధి దాటి ఎంత నీరు ఇచ్చినా మొక్కలు తీసుకో లేవు అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బిందు పరికరాలను మొక్కల వయసుకు అనుగుణంగా ఆయా దూరాలకు బయటి నుంచి నీటి చుక్కలు పడేటట్లు అమర్చుకోవాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోట బహు వార్షిక పంట అయినందున నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ఐదు ఎకరాలు ఆపై సాగు చేస్తున్న రైతులు ఫాం పాండ్ ను నిర్మించుకోవాలని సూచించారు. మొక్కల చుట్టూ జనుము లేదా జీలుగను రెండు నుంచి మూడు వరుసలలో నాటుకోవాలని చెప్పారు. దీనివల్ల నీటి ఎద్దడి, వేడి గాలుల నుంచి తోటలను కాపాడుకోవచ్చు అని తెలిపారు. పూల దశకు వచ్చినప్పుడు జనుము,జిలుగు మొక్కలను కోసి పాదుల్లో వేసుకుంటే పచ్చి రొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది అన్నారు. ఇది ఉష్ణోగ్రత పెరిగినప్పుడు నీటి వృధాను తగ్గిస్తుందని పేర్కొన్నారు. చల్లదనం పెరిగి క్రాసింగ్ పురుగుల సంఖ్య వృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఎండా కాలంలో ప్రతి మొక్కకి ఏప్రిల్, మే జూన్ నెలలలో మూడు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు కలిగిన మొక్కలకి నెలకి 150 గ్రాముల చొప్పున పొటాష్ ను అదుగు మందుగా వేయాలని తెలిపారు. ఇది నీటి ఎద్దడి నుంచి మొక్కను కాపాడుతుందన్నారు. నీరు ఎక్కువగా ఉన్న రైతులు వేసవి తాపం నుంచి తోటను కాపాడడానికి ప్రతి 15 రోజులకు ఒకసారి తోటలో అక్కడక్కడ ఏవైనా చిన్న చిన్న కుంటలు ఉంటే వాటిని నీటితో నింపాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ ఉష్ణోగ్రత తగ్గి మొక్క సాధారణ స్థితిలో పెరగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ పద్ధతిని నీరు ఎక్కువగా ఉన్న రైతులు మాత్రమే పాటించాలన్నారు. వేసవిలో మొక్కల చుట్టూ మధ్య ప్రదేశాన్ని లోతుగా దుక్కులు దున్న కూడదని సూచించారు. లోతుగా దుక్కులు దున్నడం వల్ల భూమి అంతర్భాగంగా ఉన్న కొద్ది పరిమాణం తేమ ఆవిరయ్యే ప్రమాదం ఉందన్నారు. వేసవిలో తోట లోపల కానీ తోట చుట్టూ భాగంలో కానీ గడ్డి లేదా వ్యవసాయ వ్యర్థాలతో చీదర లేకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యర్థాల చీదర వేసవిలో అగ్గి ప్రమాదాలకు గురై తోట, డ్రిప్ పరికరాలు కాలి పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ చీదరని తొలగించుకుంటే అగ్గి ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు నంగునూరు మండలంలో 64 మంది రైతులు 210 టన్నుల ఆయిల్ ఫామ్ గెలలను ఉత్పతి చేశారని తెలిపారు. ఈ రైతుల ప్రతి 15 రోజులకొకసారి గెలలను కోయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఆన్ ఫామ్ తోటల ద్వారా 25 నుంచి 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు.

# నీటిని భూగర్భంలోకి ఇంకెలా కందకాలు తవ్వాలి

ఎల్లారెడ్డి, మే3, (తెలంగాణ పత్రిక):రానున్న వర్షాకాలంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అధికారులను ఆదేశించారు. శనివారం సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో వర్షపు నీటి సంరక్షణ పద్ధతిలో భాగంగా రాళ్ల కట్టడం పనులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం తప్పని సరి చేయాలన్నారు. కొండలు,గుట్టలు ఉన్న ప్రాంతాల్లో జాలువారే వరద నీటిని భూగర్భంలోకి ఇంకేలా కందకాలు తవ్వడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఏపీఓ శ్రీనివాస్,ఏపీఎం రాజారెడ్డి,పంచాయతీ సెక్రటరీ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## భూభారతి చట్ట ప్రకారం

# భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలి



### కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం లింగంపేట్ మండలం కన్నాపూర్ గ్రామంలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే నెంబర్ 240 లో ఉన్న భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం పరిమళ గ్రామంలోని రైతువేదిక లో డెస్క్ వర్క్ చేస్తున్న రికార్డ్స్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుంది.!

# ధాన్యం తరలించే వాహనాలకు ఇబ్బంది కలిగించవద్దు..!!

### ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి:మంత్రి. పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్ ప్రతినిధి, మే 3 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు శనివారం మంత్రి కోహెడ మండలం శనిగరం గ్రామంలో అధునాతన పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని ప్రారంభించారు అనంతరం ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపు వాహనాల ఇబ్బంది లేకుండా చూసుకోవాలని , రైతులకు ధాన్యం పేమెంట్ వెంటవెంటనే పడేలా జాగ్రత చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. ఎక్కువ వరి ధాన్యం కొనుగోలు ఉన్న ప్రాంతంలో ఈ యంత్రాలు అందిస్తున్నామని శనిగరం ప్రాజెక్ట్ దగ్గర ఉండడంతో ఇక్కడ వరి ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉంటుందని శనిగరం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీస్తే వరి అధికంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేట్ స్కూల్ టెండర్ అపోయింది. పనులు కూడా ప్రారంభం అవుతున్నాయని 180 కోట్లతో కోహెడ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శనిగరం కి బస్సు కావాలని అడిగారు త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, కొత్త యంత్రాలు కాపాడుకోవడానికి 5 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేస్తున్నామని, అకాల వర్షాలు వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా తాటిపత్రులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు తేమ శాతం మంచిగా ఉంటే త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని అందుకు రైతులు సహకరించాలని కోరారు కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు మంత్రి ధన్యావాదాలు తెలిపారు.

# ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది

### - భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



ధర్మసాగర్ మే 3 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని దేవాదుల ప్రాజెక్టు పేస్ 3,4,5 మరమత్తు పనులను జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించారు పనుల తీరు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజర్వాయర్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల ఏర్పాటుచేసిన సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఎన్నో సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ముందుకు పోతున్నామన్నారు. దేవాదుల ప్రాజెక్టు కు సంబంధించిన భూ సమస్య నిలిచిపోయిన పనులు అన్ని పనులను పూర్తి చేస్తామన్నారు రెండు సంవత్సరాలలో నూటికి నూరు శాతం దేవదూల ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. దానిలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు మూడు సైట్లను నేరుగా సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులన్నియు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ ఆయకట్టు ఏ విధంగా తీసుకురావాలని విధంగా ఇరిగేషన్ శాఖ ముందుకు పోతుందని మంత్రి చెప్పారు. దేవాదుల ప్రాజెక్టును ప్రాథమిక ప్రాజెక్టుగా గుర్తించి పనులన్నీ పూర్తి చేయాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నట్టు మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఇరిగేషన్ శాఖకు బడ్జెట్లో 23 వేల కోట్లను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సగం సగం బడ్జెట్ గతంలో తీసుకున్న అప్పులు వడ్డీలకు చెల్లిస్తూ నెలకు 1000కోట్లను ఖర్చుపెట్టి ఇరిగేషన్ శాఖకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏవైతే గతంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతన్నలకు సాగునీటితోపాటు పట్టణాలకు తాగునీరు అందించడం జరుగుతుంది అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తక్కువ ఖర్చు పెడితే ఎక్కువ ఆయకట్టు ఎక్కడ వస్తుందో ఆ ప్రాజెక్టులను సంవత్సరన్నర కాలంలో పూర్తిచేసే విధంగా కృషి చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుకూలంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్లో ఇరిగేషన్ శాఖకు పెద్దపీట వేసినట్టు ఆయన తెలిపారు. అన్ని ప్రాజెక్టులను తుది దశకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కె.ఆర్ నాగరాజు యశ్వసిని రెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తాసిల్దార్ సదానందం ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


### -తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మే 03 (తెలంగాణ పత్రిక):-నేడు తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జరిగే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఉదయం 9 గంటలకు తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జరిగే ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,ఇంచార్జ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శ కొత్త కుర్మా శివ కుమార్ విచ్చేయుచున్నారని అన్నారు. కావున ఈ యొక్క కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎక్స్ సర్పంచులు,ఎక్స్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ మిత్రులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.



## కేంద్ర ప్రభుత్వ కుల గణన

# చట్టాన్ని స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్టీ



మందమర్రి టౌన్ మే0 3 (తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కులగణన చేయాలని చట్టం చేయడం బహుజన్ సమాజ్ పార్టీ సాగతిస్తుందని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ రామచంద్ర తెలిపారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా పహెల్గా ఉగ్రదాడి మృతులకు ఆత్మ శాంతి చేకూరాలని దాడికి కారణమైన ఉగ్రవాదులను అణచివేసేందుకు పాకిస్తాన్ దేశానికి బుద్ధి చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ సాగతిస్తుందని ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి చట్టాన్ని రూపొందించిందని దీనికి కూడా బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్ల కాలంలో ఈనాడు కులగనన చేయలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిందని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకతో బీసీలకు అన్యాయం చేసే విధంగా వారి జనాభా సంఖ్యను తగ్గించి చూపించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు ఎప్పుడైనా అన్యాయమే జరిగిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో మంచిర్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా అదే పతంలో నడుస్తున్నారని అభివృద్ధి అనేది మచ్చుకైనా కానరావడం లేదని అన్నారు. బీసీల అభివృద్ధి మంచిర్యాల జిల్లా అభివృద్ధి కోసం పోరాటం చేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీని మరింత పార్టీష్టపరుస్తామని నియోజకవర్గ మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు

## కులగణనపై కేంద్ర ప్రభుత్వ ప్రకటన హర్షనీయం !




హుస్నాబాద్ ప్రతినిధి, మే3 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణ బి ఎస్ పి పార్టీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం , రెండు రోజుల క్రితం ప్రకటించిన జనాభా లెక్కలు, కుల గణన లెక్కలు చేస్తామని ప్రకటన చేయడం హర్షనీయమని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ బీఎస్పీ పార్టీలు జనాభా లెక్కలు చేయాలని కోరడం జరిగిందని,140 కోట్ల జనాభా ఉన్న భారత దేశం కు సంబంధించిన లెక్కలు గత 60 సంవత్సరాల నుండి జనాభా లెక్కలు చేయకపోవడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యంగా బీసీలకు చట్టసభలలో ప్రాధాన్యత లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఈ జనాభా లెక్కలలో ఎస్సీ,ఎస్టీ, బీసీల, మైనార్టీల, అగ్రవర్ణాల కులాల లెక్కలు తేల్చి అన్ని వర్గాలను రాజకీయ,ఆర్థిక, సామాజికపరంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు వేల్పుల రాజు,బోయిని బాబు, జేరిపోతుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## "ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం"



ఎల్లారెడ్డి, మే3, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్ అన్నారు. శనివారం సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ పిడి సురేందర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు సబ్సిడీ కింద ఎరువులు,విత్తనాలను అందించి ఆదుకుంటుందని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించామని చెప్పారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట నమ్ముకుని గిట్టుబాటు పొందాలని సూచించారు.దళారులకు అమ్మితే తూకంలో మోసం,ధరల్లో వ్యత్యాసంచేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ మురళీకృష్ణ,డీపీఎం రమేష్ బాబు,ఏపిఎం రాజిరెడ్డి,ఏఈఓ కళ్యాణి,సీసీ అంజయ్య,రైతులు ఉన్నారు.

## నీళ్లు లేక విలవిల్లాడుతున్న పట్టణ ప్రజలు



కామారెడ్డి మే 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో నీ టి సరఫరా ఎద్దడి కొనసాగుతుందని ఎం సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ కామారెడ్డి పెద్ద చెరువు నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ నీటి సరఫరా లో ఇబ్బందులు తప్పడం లేదు దీంతో ఆడియో కార్యాలయం వద్ద ఉన్న రెండు ట్యాంకులు గడి రోడ్డులో ఒక్క ట్యాంకులో నీటిని నింపడానికి సమస్యగా మారింది అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అతను ప్రజల గురించి పట్టించుకునే నాధుడే లేడు అన్న అన్నట్టుగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు ఇప్పటికైనా పట్టణంలో ట్యాంకర్లు పెంచి ప్రతి వార్డులో దినం తప్పించి దినం యాంకర్లు పోయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ వేసవిని పట్టుకొని బతకాలంటే మీరు లేకపోతే ప్రజలు ఆశలు పడుతుంటే అధికారులు మాత్రం నిన్నటి మ్యాచ్ వివరించడం సరికాదని అయినా మున్సిపల్ అధికారులకు డిమాండ్ చేశారు

## దళిత యువకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం రేపరేనికి చెందిన దళిత యువకుడు అజయ్ పై దాడి చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని"కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డి పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత యువకుడ్ని నగ్నంగా ఊరేగించి దాడి చేశారని ఆరోపించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకుంటే తెలంగాణ మొత్తం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అది ఊరా అంటే సిద్దిపేట జిల్లాలో ఊర్లు ఉండయా ఓన్లీ దళిత యువకుడు పై దాడి చేస్తుంటే మతోన్మాదులను అడిగే వారు ఎవరు లేరా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు ఎక్కడ జరగకుండా చూసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని ఇలాంటి అప్పుడు ఒక నిరుపేద కుటుంబాలపై దాడి చేయడం ఏమిటని ఆయన డిమాండ్ చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని లేదంటే ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు.



### ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై కాంగ్రెస్ నాయకులేంటి

## రైతు రుణమాఫీ,రైతుబంధు పై ఏం హామీ ఇచ్చారు

### - పభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎప్పుడు
### - బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి

ఇల్లంతకుంట మే 3 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం రోజున నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే, మండలస్థాయి అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు సభావేదికపై కూర్చోవడం ఏంటని..ఇది ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమమా.లేకుంటే కాంగ్రెస్ పార్టీ సమావేశమా అని ఇల్లంతకుంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను ఎప్పుడూ అమలు చేస్తుందో ఎమ్మెల్యే చెప్పడం లేదని, ఆసరా పెన్షన్ల పెంపు లేదు, 500ల గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రావడం లేదు, కొత్త పెన్షన్లు లేవు, రైతు కూలీలకు ఇస్తామన్న 12000 లు వంటి హామీలు ఎక్కడ పోయాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని.తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు.రైతు



ఋణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఇప్పటి వరకు పూర్తి చేయలేదని,గత యాసంగి సీజన్ నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా రైతు భరోసా డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. మరో 20 రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అయ్యి రైతులు వరినార్లు పోసుకునే సమయం వచ్చిందని ఇంకెన్నడు రైతులకు రైతు భరోసా డబ్బులు వేస్తారని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పలుగా పేరుకుపోయిందని లారీలు రాక...ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న కూడా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు చీమకుట్టినట్టైన లేదని దుయ్యబట్టారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ నున్నా రవికుమార్

పాలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న జన గణన ,కుల గణన నిర్ణయాన్ని హర్షం తెలియజేస్తూ మన ప్రియతమ ప్రధాని మాన్యశ్రీ నరేంద్ర మోదీ పాలాభిషేకం చేసిన బిజెపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడారు దేశవ్యాప్తంగా కులగణన మరియు జనగణన చేపట్టడం వల్ల రాబోయే రోజుల్లో దేశంలో బడుగు బలహీన వర్గాలకు సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి న్యాయం జరుగుతుందని అలాగే గత 70 ఏళ్లలో ఏనాడూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చెయ్యలేదు కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని మాట్లాడుతుంటే హాస్య స్పదంగా గా ఉంది, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి జరిపిన కుల గణన లో ఎన్నో తప్పులు తడకలు ఉన్నాయని సగం జనాభాను కూడా సర్వే చేయకుండా తప్పుడు లెక్కలు చూపారని అలాగే బీసీలలో ముస్లిం సమాజాన్ని కలపటం బీసీ సమాజం వ్యతిరేకిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఒక్క క్రైస్తవుడు కూడా



లేకపోవటం హాస్యస్పందమని వీటన్నింటినీ ఇప్పుడు కేంద్రం నిర్వహించే కుల, జన గణనలో కచ్చితంగా లెక్కలోకి తీసుకొని ప్రతి ఒక్కరి లెక్క తెలియచేస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, చావా కిరణ్, మన్నె రాధాకృష్ణ, కాలింగ్ వెంకటేశ్వర్లు, నున్న వెంకటేశ్వర్లు, పుల్లయ్య, గోవిందరావు, మహిళా మోర్చా అధ్యక్షులు రమణమ్మ, సుగుణమ్మ, మీగడ గోపి, సూరేపల్లి జ్ఞాన రత్నం, మల్లికార్జున్, కట్ట అప్పారావు, గోపి, సతీష్, మరియు మండల కార్యకర్తలు నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం పై అపోహ ల వల్ల పేద ముస్లింల కు తీవ్ర అన్యాయం ...

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...

కరీంనగర్ తెలంగాణ పత్రిక :కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని , అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారుణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి



గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.

## పేదల వైద్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి...

### - దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి

నంగునూరు, మే 03(తెలంగాణ పత్రిక): ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదల వైద్యానికి భరోసా లభిస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదు కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.రెండు లక్షల రూపాయల చెక్కులను శనివారం లబ్ధిదారులకు దేవులపల్లి యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మండల అధ్యక్షుడు తప్పెట శంకర్ తో కలిసి అందజేశారు. నంగునూరు, సిద్దన్నపేట, ఖాతా, కొండంరాజుపల్లి, పాలమాకుల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వీటిని అందించారు. సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలిచి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. ఇందుకు సహకరించిన ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు




తెలియజేశారు ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, బాగు శ్రీకాంత్ యాదవ్, గోనెపల్లి శివ, బస్వరాజు రాములు, చల్ల శ్రీనివాస్ రెడ్డి ,ఆరెపల్లి సురేశ్, బంగారు నర్సిములు, రజినీకాంత్, పంగ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోర్లు పడక ,అప్పు తీర్చలేక..యువరైతు ఆత్మహత్య



కామారెడ్డి, మే 03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)వ్యవసాయ బావి వద్ద, బోర్ లు వేసిన నీరు పడకపోవడం, అందుకోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై, యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన పంతులు పెంటయ్య(26), గత 7 8 నెలల నుంచి తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో సుమారు 10 బోర్ల వరకు వేయించాడు. అయితే అందుకోసం చేసిన అప్పులు తీర్చే స్తోమత లేక, ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుని తల్లి మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు దోమకొండ ఎస్ఐ స్రవంతి వివరించారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు.



కోదాడ : మే 03 ( తెలంగాణ పత్రిక )స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. విప్రో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై శనివారం 03 న జరిగిన ప్రాంగణ ఎంపికలో 23 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సాయిబాబు, గోకులనాథ్ మరియు విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఏజాజ్ మరియు అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, మే 03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో పేదలకు ఆపరేషన్ బాధితులకు ఆపద్బాంధవుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ శనివారం తన నివాసం గృహంలో లబ్ధిదారులకు అందజేశారు దరఖాస్తు చేసిన పేషెంట్లకు కచ్చితంగా సహాయం అందుతుందని ఈ సందర్భంగా షబ్బీర్ దోమకొండ మండలం నుండి నలుగురూ లబ్ధిదారులు జంగ్ర సుజాత, జంగ్ర గంగాధర్, ఎర్వ సత్యనారాయణ, దుంగ్ర లక్ష్మి లకు సీఎంఆర్ఎఫ్ చెకులు పంపిణీ చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి, సీతారామ్ మదు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ పరిశీలించిన ఎంపీడీవో

కామారెడ్డి, మే 03,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని చింతమాన్ పల్లె గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ ను శనివారం ఎంపిడివో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వేసవిని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా బయటకు వెళ్లాల్సి వస్తె గొడుగు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని అన్నారు. హెల్త్ సెంటర్ సిబ్బంది సెంటర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## గోశాలలకు పశుగ్రాసం వితరణ

ఇల్లంతకుంట మే 3 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంటల మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలకు 250 గడ్డి కట్టలు 3 ట్రాక్టర్ల లోడ్ పశు గ్రాసం ను ఉచితంగా పంపిణీ చేసిన వల్లంపట్ల మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకట నర్సింహా రెడ్డి. వారికి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లంతకుంట గోశాల కమిటి సభ్యులు



# 20 న దేశవ్యాప్త సమ్మె నువిజయవంతం చేయండి

## బహుజన వామపక్ష కార్మిక సంఘాల- జేపీసీ

కామారెడ్డి ,మే 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు పిలుపునిచ్చారు. ఈరోజు హైదరాబాద్ నల్లకుంట లోగల బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జేఏసీ రాష్ట్ర కమిటి సమావేశంలో తొమ్మిది బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎఐసిటియూ రాష్ట్ర నాయకులు కె.దానయ్య, ఎఐఎఫ్ టియూ రాష్ట్ర నాయకులు యాకన్న, టిబిఎన్ సియూ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ప్రసాద్, టీఎప్ టియూ రాష్ట్ర నాయకులు యాదగిరి, బిఎల్ టీయూ రాష్ట్ర నాయకులు గంగా శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ సిద్ది రాములు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వర్గానికి కనీస వేతనం రూ 30 వేలు, ఈపిఎఫ్ పెన్షన్ 15 వేలలు అమలు




చేయాలని డిమాండ్ చేస్తూ2025 మే 20న దేశవ్యాప్త సమ్మెలో బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేస్తున్నది ఆయన తెలిపారు.

# నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి


## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే 03 (తెలంగాణ పత్రిక):-నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి అని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్-2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని,6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు.వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం..!!

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 03 తెలంగాణ పత్రిక :ప్రతి సంవత్సరం మే3 న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు,పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.1993 నుంచి ఐక్యరాజ్య సమితి మీడియా స్వేచ్ఛపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పత్రికా స్వేచ్ఛ పట్ల నిబద్ధతను గౌరవించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలకు ఈ దినోత్సవం గుర్తుచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనావేయడం,దాన్ని పరిరక్షించడం,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం వంటివి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ లక్ష్యాలు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం. ఒక సంఘటన, కుంభకోణం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసి ప్రజలకు వెల్లడించే ప్రయత్నంలో ప్రాణాలను పణంగా పెట్టిన జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారు.వారి కృషిని అభినందించే ప్రయత్నమే ఈ దినోత్సవ కీలక ఉద్దేశంగా చెప్పవచ్చు.ఈ ఏడాది ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుంటే మీడియా స్వేచ్ఛ ప్రాథమిక సూత్రాలను ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వతంత్ర స్థితిని అంచనావేయడం,జర్నలిస్టులు, మీడియా నిపుణులను వారి వృత్తి



నిర్వహణలో ఎదురయ్యే దాడుల నుంచి రక్షించడం మీద ప్రధానంగా దృష్టి సారించడం జరిగింది. సెన్సార్షిప్, బెదిరింపులు, వేధింపులు, జైలుశిక్ష, హింసవంటి వాటిని ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు అండగా నిలిచి అవగాహన కల్పించడం మరో ముఖ్యవిధిగా నిర్ణయించారు. సత్యాన్వేషణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల జ్ఞాపకాలను మననం చేసుకుని ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా వారికి ఘనంగా నివాళి అర్పిస్తారు..

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మధ్యతరగతి ప్రజలకు చేరాలి

## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 3( తెలంగాణ పత్రిక )తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైనా పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు.



రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్ ,నర్సింగ్ రావు అరుణ్, పర్వేజ్ ,మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధిఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 6 డివిజన్లో కమిషనర్ అభిషేక్ అగస్త్యం పర్యటించారు ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇవాళ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని అంగనవాడి కేంద్రాలను సందర్శించారు. కేంద్రాలలో పిల్లలకు అందుబాటులో ఉండాల్సిన మౌలిక వసతుల పరిస్థితులను సమీక్షించారు.అంగనవాడి కేంద్రాలలో నీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, పిల్లలకోసం శుభ్రతతో కూడిన వాతావరణం వంటి అవసరాలపై చర్చించి, ఏం ఏం సదుపాయాలు అవసరమో తెలుసుకున్నారు. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించి మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తర్వాత, డివిజన్ పరిధిలోని ఎన్ ఎస్ పి వాక్కువే సందర్శించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని . ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అందుబాటులో ఉండే విధంగా, యువతతోపాటు ప్రతి ఒక్కరు ఉపయోగించుకునేలా జిమ్ ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అవసరమైన (ఎస్టిమేషన్లు) తయారు చేసి ఇవ్వమని తెలియజేశారు



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

# మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన

## మాజీ మంత్రి వర్యులు వనమా, మాజీ ఎమ్మెల్యేలు తాటి, మెచ్చా లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన నామ

కొత్తగూడెం ఆర్ సి మే 3 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.బీఆర్ఎస్ మాజీ లోక్సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతగా పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన ఆయనకు వనమా పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువ తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండి పాల్వంచ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం కుమారుడు సాయి చరణ్ వివాహం సాయి రుచిత తో ఇటీవల జరగగా పాండురంగాపురం గ్రామంలోని వారి నివాసానికి వనమా వెంకటేశ్వరరావు తో కలసి వెళ్లి నూతన వధూవరులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అలానే పాల్వంచ పట్టణం, ఇందిరా నగర్ కాలనీ వాస్తవ్యులు మాలంపాటి గోవిందరావు మాతృమూర్తి పాపమ్మ ఇటీవల మరణించారు కాగా శనివారం నాడు జరిగిన పాపమ్మ దశదిన కర్మకు హాజరై పాపమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లతో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా అబ్బుగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల శ్రీనివాసరెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వివాహం వేంసూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన అలు చెన్నారెడ్డి సరితల కుమార్తె లక్ష్మితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం మండలం బి ఆర్ ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి వీరబోయిన ఉద్దండు ఇటీవల మరణించగా మర్రిగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పరామర్శించారు అలానే పలగాని నాగరాజు, కళ్యాణి దంపతుల కుమారుడు ఉదయ్ కిరణ్ ఇటీవల రోడ్డు



ప్రమాదంలో మరణించిన విషయం విదితమే కాగా వారి నివాసానికి మాజీ ఎంపీ నామ వెళ్ళి ఉదయ్ కిరణ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. చిన్న వయసులో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం జరిగిన ఈ పర్యటన బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను నామ అప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొట్టే వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గేల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు, రాఘవులు, కొత్తూరు వెంకటేశ్వరరావు, మార్గం గురవయ్య, కాంపల్లి కనకేష్, చందు నాయక్, వీరు నాయక్, సింధు తపస్వి, బట్టు మంజుల, జూపల్లి దుర్గాప్రసాద్, ముత్యాల ప్రవీణ్, శేఖర్, రమేష్, రమణ, తెలంగాణ సురేష్, భూక్యా వీరు నాయక్, ఆనంద్, రామకృష్ణ, ఇక్బాల్, మున్నీర్, రజాక్, సురేష్, లోహిత్ సాయి, అఖిల్ మహర్షి, మురళి శేఖర్, భూపతి శ్రీను, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, బాబురావు, బడికల్ శ్రవణ్, గోపాల్, వెంకటేష్, వేణు, చల్లా రాంబాబు, యాకూబ్, బాదుషా, శివ, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## ఏకకాలంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధి లో నాఖాబంది : జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల ఐపిఎస్



నిర్మల్ జిల్లా, మే 3, తెలంగాణ పత్రిక జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఎ.ఎస్పి. అవినాష్ కుమార్ ఐపిఎస్ మరియు నిర్మల్ ఏ.ఎస్పి రాజేష్ మీన ఐపిఎస్ ల పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది మరియు జిల్లా ఎఅర్ సిబ్బంది తో శనివారం సాయత్రం ఒకేసారి నాఖాబంది నిర్వహించారు . సరియైన ఆధారాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు పట్టుకోవటం జరిగింది. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్, ఇన్సూరెన్స్ లేని వాహనాల వాళ్ళ జరిగే ప్రమాదాలలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందదు. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన జిల్లా పోలీసులు ఎస్పి గారి ఆదేశాలతో ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అన్ని లాడ్జ్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే మరియు రోడ్డు ప్రమాదాల నియంత్రనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఒకేసారి నాఖబంది నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీల్లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని ఇన్స్పెక్టర్, ఎస్ఐ , ప్రొబేషనరీ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు

# పేదలకు వరంలా మారాయి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ ప్రతినిధి మే 0 3 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన పాయల పద్మ తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో పట్టణంలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుంది. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లగ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి 2.50.000 రూపాయల చెక్కును శనివారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వరంలా మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేదలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చామని అన్నారు ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో గణేష్ గుప్తా, చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజుగారు, చందనవెల్లి శ్రీనివాస్, నీరటి శేఖర్, గుండాల విశ్వనాథం, పర్వతం ప్రభు, నరసింహా, పయల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కన్నీరు తెప్పిస్తున్న పుదీనా



హైదరాబాద్, ,: పుదీనా... మనం వండే ప్రతి వంటలో వాడుతుంటాం. సూపర్ మార్కెట్కు వెళ్తే ఒక్కో కట్ట రూ.10కి అమ్ముతుంటారు. చిరు వ్యాపారుల దగ్గరికి వెళ్లినా రూ.5 కి తక్కువ ఉండదు. కానీ, రైతులకు మాత్రంకట్టకు ఒక్క రూపాయి కూడా రావడం లేదు.పోనీ నిల్వ చేసుకొని తర్వాత అయినా అమ్ముకుం దామనుంచే ప్రభుత్వాలు అలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో ధర తగ్గినప్పుడల్లా మార్కెట్లోనే పారబోయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా కూలీల ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కోల్ స్టోరేజీలు ఏర్పాటు చేసి ధర ఉన్నప్పుడు అమ్ముకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరిన్ని రైతులు బజార్లు, పుదీనా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినా కొంత మేర మేలు జరుగుతుందని అంటున్నారు. పుదీనా పంట ఎకరం, అరెకరం ఉన్న రైతులు కూడా సాగు చేసుకోవచ్చు. కానీ, అడుగు మందులు,పిచికారీ మందుల ధరలు, కూలీ రేట్లు విపరీతంగా పెరిగిపో వడంతో గిట్టుబాటు కావడం లేదు. పంట కాలం 45 రోజుల నుంచి 60 రోజులే అయినప్పటికీ... ఒక ఎకరానికి సహజ ఎరువులు (పశువుల పేడ, పౌల్ట్రీ ఎరువు) తో పాటు యూరియా, డీఏపీ లాంటి మందులు వేయాల్సి ఉంటుంది. పంటకు దోమ, పచ్చ పురుగు, నల్ల పురుగు, ఆకు తెగులు, పేను బంక తదితర రోగాలు వస్తుంటాయి.వీటి నివారణకు క్యాబ్రి యో టాప్, అక్టోబట్, ర్యాపిడ్, బెంజర్, ప్రోక్లెయిమ్, అమిస్టార్, పితోరా... తదితర మందులు వాడుతుంటారు. వీటితో పాటు కలుపు, కోత కూలీల ఖర్చులు కలుపుకొని... రూ. 60 వేల నుంచి రూ. 80 వేలవరకు ఖర్చు అవుతోంది. ఈ పంట కోస్తే దాదాపు 80 వేల నుంచి లక్ష కట్టలు వస్తాయి. అంటే మార్కెట్లో మినిమం కట్టకు రూ.1.50 నుంచి రూ.2 పలికితే కొంత లాభం ఉంటుంది.

## తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానించినా కేంద్ర మంత్రివర్యులు



తెలంగాణ పత్రిక ( కొమురం భీమ్ ఆసిఫా జిల్లా ప్రతినిధి): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం జోడేఘాట్ లో గత నెల 12 13 14 తేదీలలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలలో సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కోట్నక విజయ్ కుమార్ కి శనివారం బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో ఆయనకు నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మాన సత్కారములు చేసి అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, తుడుందేబ్బ అదిలాబాద్ జిల్లా అద్యక్షులు పెందోర్ దాదిరావు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు %% సునీల్ చౌదరీ, బిజెవైఎం రాష్ట్ర నాయకులు ఈశ్వర్, మరియూ పాల్గొన్నారు

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం

## పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుంది:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 03 :- ఆదిలాబాద్ జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 1659 మంది అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద 150 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ రేపటి విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని ఆదిలాబాద్ పట్టణం నందు ఆదివారం, నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. పట్టణంలోని 7 పరీక్షా కేంద్రాలయిన

1.తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు
2.సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలికలు
3.ప్రభుత్వ బాలికల పాఠశాల భూక్తాపూర్
4.ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆర్ట్స్, కామర్స్
5.బంగారి గూడ తెలంగాణ మోడల్ స్కూల్
6.,7 తెలంగాణ రెసిడెన్షియల్ మైనార్టీ స్కూల్. లో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం.

వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఈరోజు సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేయడం జరిగింది. సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద పద్ధతి ప్రకారం అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. మహిళలకు, పురుషులకు వేరువేరుగా ప్రత్యేకంగా తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని. పరీక్షా కేంద్రాలను ఉదయం ఏడు గంటలకు పూర్తిగా తనిఖీ చేయాలనే సూచించారు. సరైన ధ్రువ పత్రాలు లేనిదే పరీక్షా కేంద్రాలలోనికి ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లో ఇంటర్నెట్ సెంటర్లకు అనుమతి ఉండదని తెలిపారు. సిబ్బంది మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకువెళ్లరాదని సూచించారు. సిబ్బంది ఎండ తీవ్రతను బట్టి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎస్కార్ట్ సిబ్బంది జవాబు పత్రాలు, ప్రశ్న పత్రాలు పూర్తి అయ్యేంతవరకు చివరి వరకు బందోబస్తులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలను చేయడం జరిగింది. అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడును. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును. పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ, ఆభరణాలను గానీ, బ్యాగులు లాంటివి అనుమతించబడవు. పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను,స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు మరియు రెండు పాస్పోర్ట్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయి. పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు,కంప్యూటర్ సెంటర్లు మూసివేయబడును. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి, పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడును. పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం మరియు అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావద్దు. పరీక్షా కేంద్రంలో



అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు.

## కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం ఓ సంచలనం

### - రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్ మే 3 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కులగణన చేయాలని తీసుకున్న నిర్ణయం సంచలనమన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కులగణన చేయలేదనీ,1931 లోనే బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేస్తే మళ్ళీ ఇప్పుడు బిజేపి ప్రభుత్వం చేపడుతోందని అన్నారు.కులగణన నిర్ణయం తమ ద్వారానే వచ్చిందటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలే నెరవేర్చే పరిస్థితి లేదనీ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు , బి.సి. సంఘాలు తెలంగాణాలో చేసిన కులగణనను ఒప్పుకోలేదనీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతులను చించేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిన ఆర్టికల్ 370 , వక్ఫ్ బిల్లును, త్రిబుల్ తలాక్ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న ధాన్యం డబ్బులు వారం లోపల రైతులకు ఇవ్వనట్లైతే రైతుల తరఫున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,



ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గజబింకర్ చందు, ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, ఉపాధ్యక్షులు చొప్పదండి శ్రీనివాస్, దుమాల శ్రీకాంత్, వంతడుపుల సుధాకర్, సిరిసిల్ల వంశీ, అంజన్న, గాజుల సదానందం, మోర శ్రీహరి, ఊరగొండ రాజు, గుడ్ల విష్ణు, చొప్పదండి శ్రీనివాస్, సుంకోజు రమేష్ చారి, తవటం రాజలింగం, అంకారపు రాజు, దుమాల శ్రీకాంత్, సంగీతం సత్య సాయిరాం, వేముల సురేష్, మహేశుని అనిల్, ఇంజపూరి మురళి, తాటిపాముల సత్యం, దూడం సురేష్, కొండ మణికాంత్, కొంపెల్లి మురళి, మామిడి శెట్టి శేఖర్, అభినయ్, చిలుక శ్రీకాంత్, అలవాల నరహరి, నరసింహులు, వడ్నాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఇష్టంతో చదివి గురువులకు తల్లిదండ్రులకు పేరు తేవాలి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, మే 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెచ్చే విధంగా మంచి మార్కులు సాధిస్తే గ్రామానికి జిల్లాకు పేరు వస్తుందని ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జిల్లా పేరును ముందు స్థాయిలో నిలపాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విద్యార్థులకు సూచించారు కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా గ్రంథాలయ సంస్థల చై ర్మన్ చంద్రకాంత్ రెడ్డి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంక్ ప్రసాదించిన వారికి నగదు పారితోషకం అందించి సన్మానం చేశారు ఎస్పీఆర్ స్కూల్ కు చెందిన రాష్ట్ర టాపర్ నిమ్మ అణిచిత 596 కొండ గాయత్రి ఎస్పీఆర్ స్కూల్ 590 తడుపునూరి శ్రీనిత ఎస్పీఆర్ స్కూల్ 590 బి రమేష్ ఎం జె పి ఎర్ర పహాడ్ తాడవాయి మండల్ టాపర్ 587 మౌర్య ఆనంద్ రెడ్డి ఎం జి పి ఎర్రపాడు 581 తాడ్వాయి మండల్ టీ నిక్షియా టిఎన్ఆర్ ఇజేఎస్. లింగంపేట్ మండల్ 581. జి బావిక జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వరాల్ 581 సదాశివ్ నగర్ మండల్. సభా తపస్సు జిల్లా పరిషత్ హై స్కూల్ మాచారెడ్డి 581 వీరిని అభినందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ గారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాకు ఒకటి ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మొదలు



పెట్టమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం చేపట్టాలని గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి అన్నారు. ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు టౌన్ కాంగ్రెస్ నాయకులు రాజు నిమ్మ మోహన్ రెడ్డి ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

## పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందన

సిరిసిల్ల టౌన్ మే 3 (తెలంగాణ పత్రిక) విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించ గా వారిని కలెక్టర్ అభినందించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించగా, ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని



పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మోటకొండూరు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03మోటకొండూర్ యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం.డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చామల బాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల 20 తారీఖున నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 22 టీములకు పాల్గొన్నాయి.శనివారం ఫైనల్ కు చేరిన టీమ్ లు మాటూరు టీం,,మోటాకొండూర్ లెవెన్ వారియర్స్ చేరుకోగా మోట కొండూరు లెవెన్ వారియర్స్ విజయం సాధించింది.మొదటి బహుమతి మోటా కొండూరు లెవెన్ వారియర్స్ కు 31వేలు, రెండవ బహుమతి మాటూరు టీం 21వేలు నగదు బహుమతి, షీల్డ్ ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం పి ఎల్ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన చామల భానుచందర్ రెడ్డిని అభినందించారు. మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేయాలని యువతను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.గెలుపు ఓటములు సహజమని,యుతవ సన్మార్గం లో నడవాలంటే మీరే దిక్సూచిగా వ్యవహరించాలి వారి తల్లి తండ్రుల పాత్ర ఎంతో అవసరం అని గంజాయి, డ్రగ్స్ , ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడి నిండు ప్రాణాలు బలిచేసుకోవద్దని యువతకు



సందేశం యిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి,చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి,చామల సురేష్ రెడ్డి,క్రీడల ఆర్గనైజర్ లు కర్రె ప్రవీణ్,శ్రీకాంత్,పృధ్వి, మహేష్, ప్రదీప్,భీమర్జున్, విజయ రెడ్డి, ఇలియాజ్,అవినాష్,చందు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రాంత రైతులకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తా

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.

కామారెడ్డి ,మే 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి ప్రాంత చిరకాల రైతుల సమస్య సాగునీటి సమస్యను పరిష్కరించు ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారంహెూకామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు.హెూనా జీవితకాలపు చిరకాల కోరికహెూప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం)హెూనా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తా అని అన్నారు.కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తాను అని పేర్కొన్నారు.హెూకామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్త అని తెలిపారు.హెూ23 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హెూనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంటనే నిధులు మంజూరు చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్క కు కామారెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫునప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తబీఆర్ఎస్ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరంగా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నింది దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ గా మార్చింది. దీని ద్వారా పేద రైతుల నీటి పరిధి తో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 కోట్లు కూడా మంజూరు చేయలేదు అని పేర్కొన్నారు.హెూఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నము దీని ద్వారా 2.8 టిఎంసి సాగునీరు అందుతుందన్నారు.పాత డిజైన్ ప్రకారం రైతులు కూడా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.హెూప్రాణహిత చేవెళ్ల,



## గుడిహత్నూర్ అంతర్జాతీయ రహదారిపై లారీని ఢీకొన్న బైక్.. ఒకరి మృతి



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 03 :-గుడిహత్నూర్ జాతీయ రహదారపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. మన్నూర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని హైదరాబాద్ నుంచి బిహార్ వెళ్తున్న యువకుడు బైక్ తో ఢీ కొట్టాడు . అయితే ఈ ప్రమాదంలో బైక్ పై దీపక్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందగా నితీష్ తీవ్రంగా గాయపడినట్లు రిమ్స్ కు పంపించడం జరిగిందని స్థానికులు తెలిపారు.

# ప్రారంభమైన లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం మారేపల్లి లోని శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయ అష్టమ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి లోని శ్రీ వైకుంటపురం నుంచి మారేపల్లి లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వరకు శోభయాత్ర కార్యక్రమాన్ని జరిపించారు. దారి పొడవునా భజన చేస్తూ పాటలు పాడుతూ ముందుకు సాగారు. ఈ యొక్క భారీ యాత్రను వైకుంటపురం దేవాలయ కరంధమై వరదాచార్యులు,స్వామివారి ఆశీస్సులతో ప్రారంభించారు. నారాయణస్వామి దేవాలయం శోభయాత్రకు ఆయన చేతుల మీదుగా ప్రారంభించి ఆయనతో పాటు ఘనంగా పురవీధుల మీదుగా శుభ యాత్ర జరిపించారు. ఇలా వైకుంటపురం నుంచి మారేపల్లి లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వరకు శోభ యాత్ర జరగడం మొదటి సారి అని ఆయన తెలిపారు. కొత్తగా ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం



బ్రహ్మోత్సవాలకు ఊరు ఊరు ఊరునా వచ్చేసి భారీ ఎత్తున సమీకరణాలు చేశారని వారు పేర్కొన్నారు. ప్రజలందరికీ అష్ట ఐరోగ్యాలు మంచి అందరికీ జరగాలని కోరుకుంటూ ఆ స్వామిని లక్ష్మీనారాయణ స్వామి స్మరణతో అందరూ ముందుకు నడవాలని వరదాచార్యులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ**

తెలంగాణ పత్రిక/కొల్చారం/కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు . ఐకేపీ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్. సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, ఆద్వర్యంలో ఇప్పటి దాకా 2715 మంది రైతుల నుంచి 53,602 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 28కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 3రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలుపుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పాసైన గంభీరావుపేట, ముస్తాబాద్ తోపాటు మాచారెడ్డి మండలాల గ్రామాలకు చెందిన విద్యార్థులు దోస్తు ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందాలని, మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని దోస్త్ అడ్మిషన్ల కొరకై సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ కవిత 9492556586 కు కాల్ చేయాలని తెలిపారు




# వేసవి శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక మే 3 దండేపల్ల దండేపల్లి మండలంలోని వెల్గనూర్ ప్రాథమిక పాఠశాలలో వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్గనూర్ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీస్తూ ఆటపాటలతో బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు వజ్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత యువకుని పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి..!

**-దళిత సంఘ నేతలు లింగాల సాయన్న, ముక్కెర సంపత్ డిమాండ్.**

హుస్నాబాద్ ప్రతినిధి, మే 3 (తెలంగాణ పత్రిక)సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్ష విధించాలని హుస్నాబాద్ దళిత సంఘాల నేతలు లింగాల సాయన్న, ముక్కెర సంపత్ లు డిమాండ్ చేశారు. ఇటీవల ఊపిరి అజయ్ అనే యువకుడు స్నానం చెయ్యకుండా గుడిలోకి వెళ్లాడని పలువురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి, గాయపరిచారని, అలాంటి వారికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలో లో విలేకరులతో మాట్లాడుతూ ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని విచక్షణ లేకుండా బట్టలు ఊడదీసి, బూతులు తిడుతూ, నినాదాలు చేస్తూ, కట్టేసి కొట్టడం బాధాకరమని అన్నారు. ఇలా చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘనే



అవుతుందని అభిప్రాయపడ్డారు. అతన్ని శారీరకంగా, మానసికంగా హింసించారని, ఇది క్షమించారని నేరమని అన్నారు. ఇలాంటి దోషులను చట్ట పరంగా కఠినంగా శిక్షించి, అమాయకులైన దళితులకు మనోధైర్యం అందించాలని వారు కోరారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి తెలంగాణ పత్రిక/ కొల్చారం/వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట చర్యలుతీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సజావుగా సర్వే చేయాలని, ప్రభుత్వ నియమ



నిబంధనలకు అనుగుణంగా..అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే మొదటి విడత లో ఎంపిక చేసిన అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు....

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం మారేపల్లి లోని శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయ అష్టమ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి లోని శ్రీ వైకుంటపురం నుంచి మారేపల్లి లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వరకు శోభయాత్ర కార్యక్రమాన్ని జరిపించారు. దారి పొడవునా భజన చేస్తూ పాటలు పాడుతూ ముందుకు సాగారు. ఈ యొక్క భారీ యాత్రను వైకుంటపురం దేవాలయ కరంధమై వరదాచార్యులు,స్వామివారి ఆశీస్సులతో ప్రారంభించారు. నారాయణస్వామి దేవాలయం శోభయాత్రకు ఆయన చేతుల మీదుగా ప్రారంభించి ఆయనతో పాటు ఘనంగా పురవీధుల మీదుగా శుభ యాత్ర జరిపించారు. ఇలా వైకుంటపురం నుంచి మారేపల్లి లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వరకు శోభ యాత్ర జరగడం మొదటి సారి అని ఆయన తెలిపారు. కొత్తగా ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ఊరు ఊరు ఊరునా వచ్చేసి భారీ ఎత్తున సమీకరణాలు చేశారని వారు పేర్కొన్నారు. ప్రజలందరికీ అష్ట ఐరోగ్యాలు మంచి అందరికీ జరగాలని కోరుకుంటూ ఆ స్వామిని లక్ష్మీనారాయణ స్వామి స్మరణతో అందరూ ముందుకు నడవాలని వరదాచార్యులు తెలిపారు.

# పార్టీ నుండి ఇద్దరిని సస్పెండ్ చేసిన మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు

నర్సంపేట మే (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం పొనకల్ గ్రామానికి చెందిన బోరగాని రమేష్ బోరగాని మణికంఠ వీరిద్దరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను అసభ్య పదజాలం తో దూషించినందుకు గతంలో పలుమార్లు హెచ్చరించడం జరిగింది,అయినా వారి తీరు మారక శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ



నుండి సస్పెండ్ చేస్తూ పొనకల్ గ్రామ కమిటీ తీర్మానం చేయగా దానిని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు ఈరోజు సస్పెండ్ చేస్తూఉ త్తర్వులుజారీచయడమైనది,ఈరోజునుండి వారిద్దరికీ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు గ్రామ కాంగ్రెస్ కమిటీ పొనకల్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు

# వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

**నివాళులర్పించిన తాజా మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్**

నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక)దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గద్దల నర్సయ్య వయస్సు 58సంవత్సరాలు సారయ్య భార్య అనారోగ్యం తో చనిపోయింది మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు వున్నారు, తీవ్ర ఏండల ప్రభావముతో వడదెబ్బతో మరణించడం జరిగింది. నర్సయ్య భాతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆ యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్. ఈ సందర్భంఘా మాట్లాడుతూ నర్సయ్య కుటుంబం కడు పేదరికం కుటుంబం రోజు వారి కూలిగా గొర్లను కాస్తూ ఉంటాడు నిన్న మధ్యాహ్నం వడదెబ్బతో నీరసంగా ఇంటికి వచ్చి పడుకొని అలానే మంచములో చనిపోవడం జరిగింది కావున వడదెబ్బతో మృతి చెందితే 4లక్షల రూపాయిలు నష్ట



పరిహారం ఇస్తాము అని జీ వో నెంబర్ 4 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం కావున ఇట్టి పథకం ఆ కుటుంబానికి చెందే విధంగా సంబదిత అధికారులు చెర్యలు తీసుకోవాలి అని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో కత్తి రమేష్, కత్తి మొగిలి, కత్తి చెందు తదితరులు పాలుగోన్నారు

# రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆగయ్య

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 3రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ గంద్యడపు రాజేందర్ తండ్రి గాలయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఈరోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ పరామర్శ కార్యక్రమంలో తోట ఆగయ్య తోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్ , సీనియర్ నాయకులు రాజారామ్ గంద్యడపు బాబు, మాజీ ఎంపీటీసీలు లకిరెడ్డి, కమలాకర్ రెడ్డి,



ఎగదండి స్వామి. చిట్టంపల్లి బిక్షపతి పటేల్ తదితరులు ఉన్నారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# నర్సాపూర్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం





**-బీటీ రోడ్ల నిర్మాణానికి 2.5 కోట్ల నిధులు మంజూరు**
**-నాగసానిపల్లి, హకీంపేట్ ప్రజల నాలుగు దశాబ్దాల కల నెరవేర్చాం**
**- రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

వెల్దుర్తి, మే 03, (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండల పరిధిలోని నాగసానిపల్లి, హకీంపేట గ్రామాల్లో కొన్ని సంవత్సరాల నుంచి మట్టి రోడ్డు తో నానా అవస్థలు పడుతూ రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న మట్టిరోళ్లను శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రుల ప్రోత్సాహంతో రూ. 2.5 కోట్ల మంజూరు చేసిందాని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాసాయిపేట మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సిద్ధిరాములు గౌడ్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆవు ల రాజిరెడ్డి మాట్లాడారు. ఎన్ని పార్టీలు మారినా ఎమ్మెల్యేలు మారిన రోడ్డు దుస్థితి మారక ప్రజలు నానా అవస్థలు పడ డం గమనించి నాగసాన్పల్లి, హకీంపేట గ్రామానికి చెందిన కొందరి ప్రజలను మంత్రి సీతక్క వద్దకు తీసుకెళ్లి సమస్యను విన్నవించారు. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణానికి నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 2.5కోట్ల మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు వచ్చిన ఎమ్మెల్యే లను అడ్డగించి గ్రామాల్లోనికి రాకుండా చేసిన సంద ర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. హకీంపేట్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి వెంట వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని లబ్దిదారులకు హామీ ఇచ్చా రు. మాసాయిపేట మండల కేంద్రంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మరణించడంతో వారి కుటుంబాన్ని పరామ ర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు సమస్యలపై పోలీస్ స్టేషన్లో సంప్రదించవచ్చు

**- మహిళలు, చిన్నపిల్లలకు చట్టాలపై అవగాహన సదస్సులు**
**-జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



తెలంగాణ పత్రిక ( కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): మహిళలు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్ సంప్రదించవచ్చునీ, మహిళలు ర్యాగింగ్ ,ఈవ్టీజింగ్, హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నెలలో షీటీం ద్వారా 91 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్లు, 23 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 7 పిర్యాదులలో, 3 ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, మిగిలిన వారికీ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాష్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564లి, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ లో సభ్యత్వం తీసుకున్న వారికి డిజిటల్ కార్డులు అందజేత



గంగాధర మే 3 (తెలంగాణ పత్రిక) : తెలుగుదేశం పార్టీలో 2024 - 2026 కు సభ్యత్వం తీసుకున్న నాయకులకు, కార్యకర్తలకు, శనివారం డిజిటల్ సభ్యత్వం కార్డులను గంగాధర మండల అధ్యక్షుడు మల్కాపురం రాజేశం ఆధ్వర్యం లో గంగాధర మండలం మధురానగర్ లో అందజేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ పహల్గాం దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ అలాగే గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని కోరుతూ బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.అలాగే చొప్పదండి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవాన్ని తీసుకు రావడానికి బలోపితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వైద భూపతి, కోడిమ్యాల మండల అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్ , గజల్ కరుణాచారి, మల్లేశం లచ్చయ్య, నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ మహిళతో రహస్య వివాహం..

పాకిస్థానీ మహిళను వివాహం చేసుకున్న విషయాన్ని గోప్యంగా ఉంచడంతో పాటు, ఆమె వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలో ఉండేందుకు సహకరించినందుకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కు చెందిన ఓ జవాన్ను విధుల నుంచి తొలగించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగు చూడటం ప్రాధాన్యత సంతరించుకుందిసీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్లో పనిచేస్తున్న మునీర్ అహ్మద్ అనే జవాన్, గత ఏడాది మే నెలలో వీడియో కాల్ ద్వారా పాకిస్థాన్కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం ఆ మహిళ వీసాపై భారతదేశానికి చేరుకుంది. అయితే, కీలకమైన ఈ వివాహ సమాచారాన్ని మునీర్ అహ్మద్ తన ఉన్నతాధికారులకు తెలియజేయకుండా రహస్యంగా ఉంచారు.ఇటీవల పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, దేశంలో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులు తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల అమలు ప్రక్రియలో భాగంగా అధికారులు ఆరా తీయగా మునీర్ అహ్మద్ భార్య విషయం బయటపడింది. అంతేకాకుండా, ఆమె వీసా గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అయినప్పటికీ ఆమె ఇక్కడే నివసిస్తోందని అధికారులు నిర్ధారించుకున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులచే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

**-వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు పై నాటక ప్రదర్శన కార్యక్రమం**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,03)రాజన్న సిరిసిల్ల జిల్లా ,బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజున " స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు వాలంటీర్లు పారిశుధ్య పనుల్లో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.మాధవి , డా.అరుణ్ బాబు , మరియు సహాయక అధ్యాపకులు డా.ప్రియదర్శిని, డా.సతీష్ , విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేల నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు , ఓటు గొప్పతనము తెలియచేస్తు ప్రజలను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు " వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ ) యొక్క ప్రాధాన్యత " పైన నాటకం ప్రదర్శించారు .

# వాహనాల ఆకస్మిక తనిఖీ...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మే, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రింగ్ రోడ్డు వద్ద ఈరోజు రాజన్న సిరిసిల్లజిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్. ఈరోజు ఉదయం 8 గంటలకు కోదురుపాక ఎక్స్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కి సంబందించిన అన్ని బస్సు డిపో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్ మరియు కండక్టర్ లైసెన్సులు తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా డ్రైవర్లకు సెల్ ఫోన్ మాట్లాడకూడదని పక్కన ఉన్న ప్రయాణికులతో ముచ్చటించద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. చాలామంది డ్రైవర్లు కండక్టర్లు వారి వారి లైసెన్స్ లను మొబైల్ లో చూపించారు. కండక్టర్ లైసెన్స్ లేని రెండు ఆర్టీసీ బస్సు కండక్టర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్రాలు లేని మూడు సరుకును రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. ఇందులో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రశాంత్, హెూమ్ గార్డ్ ఎల్లయ్య, పాల్గొన్నారు

# ఉచిత 'పాలిసెట్"5నుంచి శిక్షణ తరగతులు.



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. పాలిసెట్ 2025 కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జానకి దేవి తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హులని ఆమె తెలిపారు. శిక్షణను ఈనెల ఐదు నా ప్రారంభిస్తామని ఆసక్తి కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచితంగా పాలీసెట్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థి పాలిసెట్ ప్రవేశ పరీక్షకు హాజరు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. పూర్తి వివరాలకు 800 844 9850 నెంబర్ కు సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలో పూర్తి చేయిస్తానని హామీ,

**కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,**


పనులు వేగవంతం చేయిస్తానని హామీ ఇచ్చారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 3 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని శనివారం కలిసి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడా విషయంలో పనులు వేగవంతం చేయాలని బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణిందర్ బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావుముదిరాజ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అడపు రమేష్ ఉప్పల్ స్థానికులు నరసింహారావు వెంకటయ్య గౌడ్ గ నర్సిరెడ్డి శివయ్య తదితరులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి స్పందించిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి

# గంభీరావుపేటలో బంద్ విజయవంతం





**-బంద్ కు ప్రజల విశేష స్పందన**
**- పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 3రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పహల్గాం ఉగ్రవాదుల దాడులకు నిరసనగా అమరులకు సంఘీభావంగా వాణిజ్య వ్యాపారస్తులు బంద్ పాటించారు శనివారం ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల కేంద్రంలోని అన్ని వర్గాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు ప్రజలకు అవసరమైన ఎమర్జెన్సీ దుకాణాలు మినహాయించి అన్ని వ్యాపార దుకాణదారులు స్వచ్ఛందంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బంద్ చేశారు పెద్ద ఎత్తున యువకులు ముందుకు వచ్చి ఉగ్రవాద దాడుల్లో అమరులైన కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు హిందూ ఐక్యవేదిక సమితి ఆధ్వర్యంలో పాకిస్తాన్ శివయాత్రను నిర్వహించారు అనంతరం అమరవీర స్తూపం వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి హిందూ ఐక్యవేదిక సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# శంకర్ క్రికెట్ అకాడమీ పెబ్బేరు ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సన్మానం

వనపర్తి జిల్లా మే 03 తెలంగాణ పత్రిక:భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్ నాయకత్వంలో పెబ్బేరు పట్టణంలో గల ఒకటి రెండు వార్డులలో ఎస్ఎస్సి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినిలకు, శంకర్ అకాడమీ నుంచి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, అకాడమీ వ్యవస్థాపకుడు జంపెల్లి శంకర్ (శంకర్ క్రికెట్ అకాడమీ పెబ్బేరు) కోచ్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విదంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కలిగిన ఈ విద్యార్థులను కూడా సన్మానించారు. డి.నందిని 527 మార్కులు. మార్క్స్. జి.చంద్రలేఖ 525 మార్కులు. వై.మౌనిక 524 మార్కులు. ఎన్.రేవంత్ 553 మార్కులు జి.వంశీ 547 మార్కులు. ఎం.చరణ్ 525 మార్కులు. జి.సాక్షిక్ 500 మార్కులు. ఈ సందర్భంగా కోచ్ శంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యానికి చేరుకోవడానికి ఎలాంటి ఒడిదుడుకులు అధికమించి, లక్ష్యం వైపు సాధన చేస్తూ ఉన్నత జీవితాన్ని పొందాలని వారిని కోరుకుంటున్నాను అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మంటపల్లి



పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి, జిల్లా ఓబీసీ మోక్ష ఉపాధ్యక్షులు రామకృష్ణ, దళిత జిల్లా దళిత మోర్చా నాయకులు ఎర్రం రమేష్, అంబేద్కర్ పూలే సేవాదళ్ టి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న వరసిద్ధి కాలనీవాసులు.






**-డంపు యార్డ్ హటావో... కోతి రాంపూర్ బచావో నినాదంతో ఆందోళన....**
**-డంపు యార్డ్ సమస్య పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 3:డంపు యార్డ్ హటావో , కోతి రాంపూర్ బచావో నినాదంతో స్థానిక వరసిద్ధి కాలనీ ప్రజలు , నాయకులు శనివారం రోజున రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు వరసిద్ధి నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి , డంప్ యార్డ్ వద్ద చెత్త తరలింపు వాహనాలను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి కాలనీ వాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో డంపు యార్డ్ వద్ద నిత్యం మంటలు చెలరేగుతున్నాయని, దట్టమైన పొగతోస్థానికచుట్టుపక్కలప్రజలు,కాలనీవాసులుచాలాఇబ్బందులనుఎ దుర్కొంటున్నామని తెలిపారు. సరిగా ఊపిరి తీసుకోలేక అనేకమంది అస్వస్థత గురవుతున్నారని, ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధుల తో అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా వేసవి సెలవుల్లో పిల్లలు బయటికి వచ్చే పరిస్థితి లేదని , పొగతో లేని వ్యాధుల బారిన పిల్లలు పడితే వారి భవిష్యత్తు ఏమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపు యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం, అధికారులు , ప్రజా ప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకోకపోతే , కోతి రాంపూర్ చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల నేతల తో డంపు యార్డ్ సమస్య పరిష్కారం కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి తగిన కార్యాచరణతో ఆందోళన, పోరాట కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...





**-ఎల్ ఎన్ రెడ్డి**

అమనగల్లు ప్రతినిధి మే 3 (తెలంగాణ పత్రిక):వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం లో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) మాట్లాడుతూ శుక్రవారం రాత్రి ఈదురుగాలులు, వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారన్నారు. శనివారం మండలంలోని ఏక్వాయిపల్లి, మర్రిపల్లి, ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాధరాన్నారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, చరికొండ మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ, రైతులు వీరయ్య,బిక్షపతి, నర్సింహ, యాదయ్య, బాలయ్య, కృష్ణయ్య నాయకులు నర్సింహ, జంగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు బోనాలు అంగరంగ వైభవంగా

తెలంగాణ పత్రిక మే 03 రాయికోడ్ మండల అల్లాపూర్ లో శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు శనివారం రోజు మధ్యాహ్నం ఘనంగా బీరప్పల స్వామివారికి బోనాలు గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు సందడి , 4న బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం మరియు అన్నదాన కార్యక్రమం యాటలు కోయుట, 5న నాగవల్లి గొల్ల బీర్లోళ్ళ వేషధారణ, 6 న గొర్రె పిల్లల కళ్యాణం, 7న ఎల్లమ్మ కథ, 8న కడప కడుగుట మరియు ఇతర కార్యక్రమాలు ఉ ంటాయని అన్నారు



# సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరికొత్త అనుభవం

ధర్మసాగర్ మే3 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరిచే అద్భుతమైన అవకాశంగా మారాయనీ ధర్మసాగర్ మండల విద్యాధికారి రాంధన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకువచ్చిన సమ్మర్ క్యాంపులు పిల్లలకు విద్యతో పాటు సృజనాత్మకత కళలు క్రీడలు జీవన నైపుణ్యాలను నేర్పించడంపై దృష్టి సారిస్తాయన్నారు.ఈ సమ్మర్ క్యాంపులపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వేసవి సెలవుల్లో పిల్లలు ఇంటి వద్ద సమయం వృధా చేయకుండా కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం వారికి ఆనందంగా ఉంటుందని ఈ క్యాంపులు పిల్లలకు సరదాగా ఉండటమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతాయని అన్నారు. జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంగళ మురళి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు విద్యాపరమైన సామాజిక సృజనాత్మక అనుభవాలను అందిస్తున్నాయని ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో విద్యా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తును సుసంపన్నం చేస్తాయనీ 1నుండి 8వ తరగతి చదువుతున్న పిల్లలు ప్రభుత్వ ప్రైవేటు ఏ పాఠశాల విద్యార్థులైన సరే ఈ క్యాంపుల్లో చేరడానికి అర్హులని అన్నారు.జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల పి.డి శ్రీనాథ్ మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ కొనసాగుతుందని పిల్లలకు ఇండోర్ ఔట్ డోర్ గేమ్స్ హ్యాండ్ రైటింగ్ యోగా డాన్స్ డ్రాయింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అంశాలు అందుబాటులో ఉన్నాయని పిల్లల ఆసక్తిని బట్టి వారికి క్రీడలు నేర్పిస్తున్నామని తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని తమ పిల్లలను సమ్మర్ క్యాంపుకు పంపించాలని కోరారు.

# కోదురుపాక చౌరస్తాలో వాహనాల ఆకస్మిక తనిఖీ

**-జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్**

బోయినిపల్లి, మే 03,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కి సంబందించిన అన్ని బస్సుడిపో వాహనాలను ఆపి డ్రైవర్ లైసెన్స్ మరియు కండక్టర్ లైసెన్సులను జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ శనివారం రోజున ఉదయం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారి వంశీధర్ మాట్లాడుతూ: డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడకూడదని, పక్క ఉన్న ప్రయాణికులతో ముచ్చటించద్దని కౌన్సిలింగ్ నిర్వహించారు. చాలామంది డ్రైవర్లు, కండక్టర్లు వారి వారి లైసెన్స్ లను మొబైల్ లో చూపించారు. కండక్టర్ లైసెన్స్ లేని రెండు ఆర్టీసీ బస్సు కండక్టర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. పత్రాలు లేని మూడు సరుకు రవాణా వాహనాలను సీజ్ చేసి బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా రవాణా శాఖ అధికారి



వంశీధర్ తో పాటు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రశాంత్, హెూమ్ గార్డ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం - ప్రగతి కోసం - ప్రభాకర్ ర్యాలీ, సంఘి స్వామి యాదవ్





**-ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పరులు లో జాప్యం వద్దంటున్న బిజెపి నాయకులు**
**-కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మే 3 ( తెలంగాణ పత్రిక )ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉప్పల్ మహంకాళి టెంపుల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ చెరువు వద్ద తిరిగి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి మహంకాళి టెంపుల్ వరకు నిర్వహించిన ర్యాలీలో మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న చిలుక నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంగీ స్వామి యాదవ్, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

# విద్యార్థులకు అభినందన....

రాయికల్ మే 3 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో పాస్ అయిన విద్యార్థులను అభినందించారు.పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అధికంగా 549 మార్కులు సాధించిన పారిపెల్లి సుప్రజ, స్ఫూర్తి, నేహా లతో పాటు అందరికి విద్యార్థులకు పూలగుచ్ఛం ఇచ్చి మెచ్చుకున్నారు.విద్యార్థులకు ఆన్లైన్లో మెమోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తిక్, సిద్దె గంగారాజం, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగారు రద్దు కోరుతూ వామపక్షాలు రాస్తారోకో

**-మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి:మల్లూరు చంద్రశేఖర్ (సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు)**

వేంసూరు,మే03, (తెలంగాణ పత్రిక):- కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అడవులలోని మావోయిస్టులను చంపడానికి తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ రింగ్ సెంటర్ లో సీపీఎం,సిఐటియు,సీపీఐ ల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో చేశారు.సత్తుపల్లి వైపు,విజయవాడ వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచాయి.వాహనదారులు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కగార్ పేరుతో అడవులలో నివసిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలను అన్యాయంగా చంపేస్తారా అని మోడీ సర్కారు ను ప్రశ్నించారు.అడవులలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే దానికి బూటకపు ఆపరేషన్ స్కీమ్ లు తీసుకొస్తున్నారని,ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు మరచి పోవడానికి మోదీ పన్నిన వ్యూహమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి వారు జనజీవన స్రవంతిలో కలిసి జీవించేలా కృషి చేయాలని చంపుకుంటూ పోతే ఆకలి,దరిద్రం,నిరుద్యోగం అనుభవించే ప్రతి పేదవాడు సాయుధ



యుద్ధం వైపు వెళ్లే అవకాశం ఉందన్నారు. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారం అధికారంలోకి మూడో సారి వచ్చిన మోడీ సర్కారు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందనీ దేశ ప్రజలు రాజ్యాంగాన్ని మోడీ భారీ నుండి కాపాడుకోవడానికి దేశ భక్తియుత పోరుబాట పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- సిపిఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్,సీపీఎం మర్లపాడు గ్రామ శాఖ కార్యదర్శి దంకర శ్రీను,సభ్యులు సాధు శరత్ బాబు,బోందల యాకోబు,కావూరి భగత్ సింగ్,మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు,అర్వపల్లి వెంకటేశ్వరరావు,లింగపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొత్తా అప్పారావు,ఆటో కార్మికులు ముల్లంగి శ్రీను,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కానరాని సౌకర్యాలు..!







### -రైతులకు కనీస సౌకర్యాలను కల్పించడంలో ఐకెపి , సొసైటీ అధికారుల నిర్లక్ష్యం..!

### -కవ్వ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జి.

హుస్నాబాద్ ప్రతినిధి మే 3 (తెలంగాణ పత్రిక)ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఐకెపి మరియు సొసైటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శనివారం హుస్నాబాద్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల నుండి వివరాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసోమవారంలోగా ఐకెపి మరియు సొసైటీ సెంటర్ల వద్ద పూర్తి వసతులు కల్పించకుంటే హుస్నాబాద్ లోని మంత్రి కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.రైతులంటే ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యమని ప్రభుత్వ నిబంధనలు పాటించని ఐకెపి మరియు కోఆపరేటివ్ సొసైటీ అధికారులపై వెంటనే జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, చలవ పందిర్లు తాగునీళ్ల పేరుతో లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నారని, హుస్నాబాద్ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ తదితర అధికారులు కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అధిక ఉష్ణోగ్రతలు అధిక ఎండ వల్ల రైతాంగం విశ్రాంతికి నీడ లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనికొనుగోలు సెంటర్లను నిత్యం పర్యవేక్షించవలసిన రెవెన్యూ అధికారుల జాడ లేకుండా పోయిందని అన్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ టోల్ ఫ్రీ నెంబర్ పెట్టినా గాని టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి రావడం లేదని ఆయన అన్నారుఎన్నిసార్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదిస్తే స్పందించడం లేదని,జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ఆర్డిఓ మరియు రెవెన్యూ అధికారుల ద్వారా కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయించి ఐకెపి మరియు సొసైటీ అధికారులపై మరియు కొనుగోలు చేస్తున్న అధికారులపై వెంటనే శాఖ పరమైన చర్య తీసుకోవాలని రైతులతో కలిసికవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# దేశం గర్వించే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు





### - 21 వేల కోట్ల రూపాయలతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు

### - అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే ఈ స్కూల్స్ ఉద్దేశం

### - ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు సాన పట్టిన వజ్రాల్లాగా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించేవారుగా ఎదుగుతారు

### - యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుతో దేశానికి రోల్ మోడల్గా నిలవనున్న తెలంగాణ

బోనకల్ మే 3 :బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కదేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామమని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్)మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతోహా పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్హా ఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సానా పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేదో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తాహసిల్దార్ అన్ని శెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈఓ దామల పుల్లయ్య, ఆర్ ఐ మైథిలి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా యోజన అధ్యక్షులు సాయి, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, యువజన నాయకులు జనప్రియ కుమార్, జిల్లా నాయకులు బీపీ నాయక్, గోవిందపురం మాజీ సర్పంచ్ ఉమ్మనేని బాబు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ లక్ష్మీనాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సుధీర్, వివిధ హోదాల్లో ఉన్న, నాయకులు, అధికారులు అనధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# డీ.సి.ఎం.ఎస్ వరి కోనగలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల (తెలంగాణ దినపత్రిక) మే 3జగిత్యాల మండలం కన్నపూర్ గ్రామంలోని వరి కోనగలు కేంద్రం ప్రారంభంచారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ మహేష్ ,కొమ్ము సురేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# 2025-నీట్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్

### -నీట్ పరీక్ష వ్రాయనున్న 487 మంది అభ్యర్థులు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి 03 మే (తెలంగాణ పత్రిక) మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కు జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని అదనపు ఎస్పీ మహేందర్, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ , డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో తరగతి గదులను తనిఖీ చేసి, నిఘా నేత్రాల (సీసీ కెమెరాలు), జామర్ల పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం 487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చాలనిసూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తరగతి గదుల్లో ఎక్కడా కూడా ఎటువంటి కాగితం ఉండటానికి వీల్లేదని ఆదేశించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను అమలు చేయాలని, ప్రతి అభ్యర్థిని నిశితంగా పరిశలించాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు చెసారు పరీక్ష రోజున (మే 4) ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్ లను మూసివేస్తారన్నారు. అభ్యర్థులు బూట్లు ధరించకూడదని,, మహిళా అభ్యర్థులు అవసరంలేని ఆభరణాలు ధరించవద్దని, హాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే పరీక్ష అడ్మిట్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, దానిపై గల పరీక్ష కేంద్రం వివరాలను సరైన విధంగా సరి చూసుకోవాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

# పహాల్గాం టెర్రరిస్టు ఘాతుకం...

పహాల్గాంలో 26 మంది పర్యాటకులను బలిగొన్న టెర్రరిస్టు ఘాతుకాన్ని ఖండించడం లోనూ, విచారించడం లోనూ దేశం ఒక్కతాటిపై నిలిచింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 25 కుటుంబాలు, నేపాల్కు చెందిన ఒక కుటుంబం ఈ అమానుష హత్యాకాండలో ప్రియమైన కుటుంబ సభ్యులను కోల్పోయాయి. మనుషులను వారి మతం ఏమిటో నిర్ధారించుకొని మరీ హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకురావాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారు. అయితే కులం, జాతి తేడాలు లేకుండా సమాజంలో అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతుకంపై అప్పటికప్పుడే తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. రాజకీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏకోన్ముఖంగా ఎదుర్కోవాలనే సంకల్పాన్ని ప్రకటించాయి. ఈ సమయంలో కాశ్మీర్ ప్రజల ప్రతిస్పందన మరింత కీలకమైంది. ఎలాంటి మినహాయింపు లేకుండా వారు ఈ సామూహిక హత్యాకాండను ఖండించారు, నిరసన తెలిపారు. జమ్ముకాశ్మీర్ లోని పట్టణాలన్నింట్లో హర్తాళ్లు జరిపి, దుకాణాలను మూసివేశారు. జమ్ముకాశ్మీర్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. మనోభావాలలో, రాజకీయ వ్యక్తీకరణలో వచ్చిన పెద్ద మార్పును ఇది ప్రతిబింబిస్తుంది. ఈ దారుణమైన దాడికి ఎలా ప్రతిస్పందించాలన్నది ఇప్పుడు ప్రభుత్వం ముందు, దేశం ముందు ఉన్న ప్రశ్న. మొదట తీసుకోవాల్సిన చర్య ఈ ఘాతుకానికి పాల్పడిన దోషులను చట్టం ముందు నిలబెట్టడం. ఇప్పటికే గుర్తించిన టెర్రరిస్ట్ ముఠాల సభ్యులను వెంటాడి ఏరివేసే పనిలో భద్రతా దళాలు ముమ్మర గాలింపు సాగిస్తున్నాయి. ఈ ఆపరేషన్ జయప్రదంగా ముగించాలి. అయితే మరింత కీలకమైన సమస్య మిగిలే ఉంటుంది. ఎడతెగని ఈ ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవటానికి ఇంకేం చేయాలి? ఈ టెర్రరిస్టు దళాలకు ఆశ్రయం కల్పిస్తూ పెంచి పోషించే పాకిస్తాన్ సైన్యాన్ని, రక్షణ యంత్రాంగాన్ని ఎలా ఎదుర్కోవాలి? పాకిస్తాన్పై ప్రతీకారం తీర్చుకోవాలంటూ ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. పుల్వామా దాడి, అంతకు ముందు పఠాన్ కోట సందర్భాల్లోనూ ఇలాగే జరిగింది. పాకిస్తాన్లో ఉగ్రవాద యంత్రాంగం పునాదిని పూర్తిగా నిర్మూలించే స్థాయిలో ఇండియా సైనిక దాడి చేయాలని ఇప్పుడు అంటున్నారు. అప్పుడే భవిష్యత్తులో దాడులు జరగకుండా అడ్డుకోగలమని చెప్తున్నారు. భావోద్వేగాల తీవ్రతలో ఆత్మగౌరవంగల ఒక దేశం ప్రతీకారం తీర్చుకోవాలన్నది ఒక్కటే మార్గంగా కనిపించవచ్చు. అయితే దానివల్ల ఉగ్రవాదాన్ని నలిపివేయాలన్న ప్రకటిత లక్ష్యం నెరవేరుతుందా?జమ్ముకాశ్మీర్లో భద్రతా వ్యవస్థ లోపాలను పూరించుకోవడం ఇక్కడ ప్రాధాన్యతగా ఉండాలి. తీవ్ర భద్రతా వైఫల్యం వల్లనే పహల్గాం దాడి జరిగింది. టెర్రరిస్టు హింసాకాండను తిప్పికొట్టడానికి ప్రజలను సమీకరించే సానుకూల వాతావరణం ఇప్పుడు కాశ్మీర్లో ఉంది. సుదీర్ఘ కాలం పాటు పాలనా యంత్రాంగం సైనికీకరణ, సాధారణ నిర్బంధం కూడా అక్కడ ఉగ్రవాద హింసకాండను అడ్డుకోవడానికి ప్రధాన ప్రతిబంధకాలుగా ఉండేవి. ప్రజలను దూరం చేసే ధోరణులను తగ్గించే చర్యలను ఇప్పుడు అమలు చేయాలి. ఈ మార్గం నుంచి ఏ విధంగానూ వైదొలగరాదు. టెర్రరిస్టు గ్రూపుల్లో చేరిన వారికి సంబంధించిన పది గృహాలను ధ్వంసం చేయటం ఇందుకో ఉదాహరణ. అలాంటి సామూహిక శిక్ష పోకడలు ప్రజలను దూరం చేస్తాయి. లోయలో ప్రధాన పార్టీలన్నీ ఈ విధ్వంసాన్ని ఖండించాయి. జమ్ముకాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించి ప్రజలు రాజకీయంగా భాగస్వామ్యం వహించే విధంగా చేయడం. వారి ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ద్వారానే టెర్రరిస్టులను శక్తులను ఏకాకులను చేయడానికి భూమిక ఏర్పడుతుంది.సరిహద్దుల ఆవల నుంచి చొచ్చుకువచ్చే సీమాంతర ఉగ్రవాద సమస్యను విస్తృతమైన పరిధిలో చర్చల ద్వారా రాజకీయ దౌత్య ఆర్థిక మార్గాలు, భద్రత పెంపు ద్వారా ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెనువెంటనే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. దౌత్య కార్యాలయాల స్థాయి తగ్గింపు, వీసాల రద్దు, సింధు జలాల ఒప్పందం 'స్తంభన'లో పెట్టడం వంటి చర్యలు తీసుకుంది. అయితే ఈ చివరి చర్య అమలు మాత్రం అనేక తీవ్రమైన చట్టపరమైన, దౌత్య సంబంధమైన ప్రభావాలు లేకుండా సాధ్యం కాదు. భారత వైఖరికి మద్దతు కూడగట్టుకునేందుకు, పాకిస్తాన్ను ఏకాకిని చేసేందుకు ప్రస్తుతం నడుస్తున్న దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగాలి. ఇది జరగాలంటే పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్టులకు పాకిస్తాన్తో గల సంబంధాలకు సాక్ష్యాధారాలు సేకరించాలి. ఆర్థిక కార్యాచరణ బృందం (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్-ఎఫ్.ఎ.టి.ఎఫ్) దగ్గర భారతదేశం తన వాదన వినిపించి టెర్రరిస్టు గ్రూపులకు పాకిస్తాన్ సహాయం అందకుండా నిలుపు చేయగలగాలి. టెర్రరిస్ట్ గ్రూపులకు సహాయం చేసే విషయమై 2012 నుంచి 2022 వరకు ఒక అస్పష్ట జాబితాలో పాకిస్తాన్ పేరు ఉండేదని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఈ కారణంగానే పాకిస్తాన్ హాఫీజ్ సయీద్ వంటి లష్కర్ నాయకులపై కొన్ని పరిమిత చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. దీంతోపాటే మరికొన్ని ఆర్థిక చర్యలు కూడా తీసుకోవడంపై ఆలోచించవచ్చు. సైనిక పరంగా స్పందించడం విషయానికొస్తే ఏప్రిల్ 29న ప్రధానమంత్రి సాయుధ దళాల ప్రధాన అధికారులతో సమావేశమైన తర్వాత 'ఎలా ఎప్పుడు ఏ లక్ష్యంతో స్పందించాలో' వారికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. ఏమైనా సైనిక చర్య ఎలా ఉండాలనేది దేశ రాజకీయ నాయకత్వమే నిర్ణయించాలి. ఉగ్రవాదాన్ని నిర్మూలించడం అనే లక్ష్యానికి ఏదైనా సైనిక చర్య ఉపయోగపడుతుందా అన్న అంశంపై స్పష్టత ఉండాలి. 2016 సర్జికల్ దాడులు, 2019 బాల్కోట్ వైమానిక దాడుల అనుభవం నుండి చూస్తే టెర్రరిస్ట్ గ్రూపులను దెబ్బ తీయటంలో అవేమీ పెద్ద సమర్థంగా పని చేయలేదని అర్థమైంది. కాకపోతే అవి సత్వర ప్రతీకారంతో చేశారనే విధంగా మోడీ ప్రభుత్వం చెప్పుకోవడానికి మాత్రం పనికి వచ్చాయి. అంతేకాని ఆ దాడులు ఉత్తరోత్తరా టెర్రరిస్టు హింసాకాండ జరగకుండా చేయలేకపోయాయి. ఇప్పుడు మరింత పెద్ద చర్య తీసుకోవాలని మరింత పెద్ద ఎత్తున ఆ దాడులు చేయాలనే మాట వినిపిస్తోంది. అలాంటి సైనిక చర్య వల్ల టెర్రరిస్ట్ గ్రూపులను లక్ష్యంగా చేసుకొని దెబ్బ తీయటం, నిర్మూలించటం సాధ్యమేనా అన్నది సందేహమే. వారికి పాకిస్తాన్ ఐఎస్ఐ సైనిక వ్యవస్థ వత్తాసు వున్నప్పుడు రాజ్యేతర పాత్రధారులను అలాంటి చర్యలతో అణచివేయటం సందేహాస్పదమే. సైనిక చర్య పర్యవసానాలు, ప్రతీకారాలు రెండు దేశాల మధ్య సాయుధ శత్రుత్వాల పరంపరకు దారితీసే పరిస్థితిని గమనంలోకి తీసుకోవాలి. పాకిస్తాన్తో సైనిక ఘర్షణ ఆ దేశంలో పాకిస్తాన్ సైన్యం పరిస్థితి మెరుగుపడటానికే దారితీస్తుంది. ఎందుకంటే ఇప్పుడు అది ప్రజల వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. పహల్గాంలో అమానుషమైన టెర్రరిస్ట్ దాడికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఒక తాటి పైకి వచ్చిన ఈ సమయంలో కొన్ని ఆందోళనకరమైన ధోరణులు కూడా కనిపిస్తున్నాయి. ముస్లింలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విషపూరితమైన విద్వేష ప్రచారం సాగుతున్నది. కొన్ని రాష్ట్రాల్లో కాశ్మీరీ విద్యార్థులపైన, వ్యాపారులపైన బెదిరింపులకు దిగి వెళ్ళగొట్టే ప్రయత్నాలు జరిగాయి. ఆగ్రాలోని ఒక రెస్టారెంట్లో బిర్యానీ అమ్ముతున్న ముస్లిం యువకుడ్ని కాల్చివేసిన ఘటన దిగ్భ్రాంతి కలిగిస్తుంది. పహల్గాం దాడికి ప్రతీకారంగా గోరక్షకులు ఈ పని చేశారని సోషల్ మీడియాలో గొప్పగా ప్రకటించుకున్నారు. ఈ విధమైన విద్వేష ప్రచారాన్ని ఏమాత్రం సహించినా టెర్రరిస్టుల పథకాలకే ఊతమిచ్చినట్టవుతుంది. ఈ విధమైన విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడిన వారిపై సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రజల ఐక్యతను దెబ్బతీసి పక్కదోవ పట్టించే వారి పట్ల ఏ విధమైన ఉదాసీనతకు ఆస్కారం లేదు, ఉండకూడదు. టెర్రరిస్టుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం మెజారిటీ మతతత్వం పైన గాక ప్రజల సమైక్యత పైన, లౌకిక విలువలపైన ఆధారపడి సాగాలి. టెర్రరిస్టు శక్తులను ప్రయోగించేవారి కుటిల పన్నాగాలను ఓడించడంలో భారతదేశం జయప్రదమయ్యేలా ముందుకు నడిపించేది ఈ మార్గమే.

# కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి




**- కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలను ఏర్పాటు చేయాలి**
**- ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి మే 03 ( తెలంగాణ పత్రిక) యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హమీలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని , గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డి సి ఓ శ్రీ మాల, డి ఎ వో ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం




**-హొంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు సర్వీస్'లో అందరం సమానమే**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 03 తెలంగాణ పత్రిక: జిల్లాలో ఉన్న పోలీసు సిబ్బంది హొంగార్డు సిబ్బందికి పరేడ్ నిర్వహించి క్షేత్రస్థాయిలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎస్పీ జిల్లా పోలీసు సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు ఆద్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, హొంగార్డ్ సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, నిర్వహించారు. ఈ పరేడ్ కి ముఖ్య అతిదిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం సిబ్బంది పరేడ్ లో ప్రదర్శించిన ఆర్మ్స్, డ్రిల్, స్క్వాడ్రిల్, పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమున్నా పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకి, తెలంగాణ పోలీసుశాఖకి మంచి పేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్, చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారుహొంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరు సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమెదక్ స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, సిసిఎస్ ఎస్సై, జయన్న ఏహెచ్ టి యు ఎస్సై, అంజద్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, శిక్షణ ఎస్సైలు, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జీవన్ కు సన్మానం

**- శాలువాతో సన్మానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



వేములవాడ, మే, 3, తెలంగాణ పత్రిక. పదవ తరగతి పరీక్షల్లో 585/600 మార్కులు సాధించిన వేములవాడ పట్టణానికి చెందిన కనికరపు జీవన్ ను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో బొకే అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఉన్నారు.

# మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత

**- అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున సాయం**
**- కలెక్టర్లు కృతజ్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాలు**




సిరిసిల్ల, మే03,(తెలంగాణ పత్రిక) అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడుకుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక చేయూత అందించారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని, తమను ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు. ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్ ... వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, మే,3,తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు భక్తుల రద్దీ మొదలైంది భక్తులు ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు రాజన్న పిల్లా పాపలను మరియు అందర్నీ చల్లగా చూడు అని స్వామివారిని వేడుకున్నారు.

# ఉపాధి హామీలో అడిగినన్ని రోజులు పనులు కల్పించాలి




**- బకాయిలను వెంటనే ఇవ్వాలి**
**- కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని నుండి కూలీలను దూరం చేస్తుంది**
**- నేషనల్ మొబైల్ మానిటరింగ్ (ఫోటోల) సిస్టంను వెంటనే రద్దు చేయాలి**
**- ప్రమాద బీమా,పని ప్రదేశంలో మరణిస్తే 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.**

తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం ( మే 3 )తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు డిమాండజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నుండి కూలీలను, పేదలను దూరం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు అన్నారు. మునిపల్లి మండలం బుదేరా, హైద్ల పూర్, మల్లికార్జునపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించి కూలీల ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం అనేక రకాల ఇబ్బందులు కూలీలపై మోపుతోందని అందులో భాగంగానే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం తీసుకువచ్చి రోజుకు పని ప్రదేశంలో రెండు ఫోటోలు తీయడం అంటే కూలీలకు రోజు హాజరు పడడం లేదని అన్నారు. వారంలో 6 రోజులు పని చేస్తే 4,5 రోజులకే హాజరు వస్తుందని అన్నారు. చేసిన పనికి డబ్బులు రాక కూలీలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు లాంటి పనులను తొలగించి చిన్నచిన్న పనులను చూయించడంతో కూలీలకు పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజుకు రూ300 కూలీ ఎక్కడ రావడం లేదని 150 నుండి 250 వరకు వస్తుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 కు పెంచాలని అన్నారు.పని ప్రదేశంలో టెంటు,మెడికల్ కిట్లు, మంచినీళ్లు, ఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని ప్రతికూలీకి పనిముట్లను ఇవ్వాలని అన్నారు.పలును పనులు నిర్వహిస్తున్న తరుణంలో కూలి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు.పని ప్రదేశంలో మెడికల్ కిట్లు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మెడికల్ కిట్లను వెంటనే పని ప్రదేశంలో ఉంచాలని అన్నారు.సంవత్సరంలో కూలీలు అడిగినన్ని రోజులు పని దినాలు కల్పించాలని పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ప్రైవేట్ హాస్పిటల్ లో చూయించి గాయాలు మానేంతవరకు సగం పేమెంట్ ఇవ్వాలని చట్టం చెబుతున్న ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. బకాయిలు ఉన్నటువంటి డబ్బులని వెంటనే ఇవ్వాలని, ప్రతివారం కూలీలకు డబ్బులు చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి డి కుమార్ మండల కార్యదర్శి నగేష్, లక్ష్మీ, వీరయ్య, రవి, అంజయ్య, నర్సింలు, ఆనందం, బీబమ్మ, శ్రీశైలం, తాజుద్దీన్, రాములు, తుల్జారాం, విజయ రావు, రానమ్మ, విట్టల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**- స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 3: 2024 - 25 విద్యా సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రణాళికను రూపొందించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డేన్న అన్నారు. రాష్ట్ర ఇంటర్ కమిషనర్ హైదరాబాద్ ఇంటర్ విద్య అధికారి శ్రీ ఒడ్డెన్న ను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించారు. కమీషనర్ ఆదేశం మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ ఇంటర్ విద్యా అధికారి శ్రీ రవికుమార్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఒడ్డెన్న మాట్లాడుతూ మే 20వ తేదీ వరకు జరగబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 15 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాస్ కావడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తూ వారు అందరూ 100% పాస్ అయ్యే విధంగా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యక్ష తరగతులు లేదా ఆన్ లైన్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఒక సబ్జెక్టు, రెండు సబ్జెక్టులు, మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితాలను రూపొందించి ప్రత్యేకంగా వారందరికీ సమాచారం అందజేసి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నివేదికలు అందజేయడం జరుగుతుందని ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రవికుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సబ్జెక్టుల సంబంచిన అధ్యాపకులు కళాశాలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితా సేకరించి వారందరికీ సమాచారం అందజేసి తరగతులకు హాజరయ్యేట్లు ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిందని ప్రతి ప్రిన్సిపాల్ పదవ తరగతి పాసైన విద్యార్థుల జాబితాలను సేకరించి ప్రత్యక్షంగా విద్యార్థులను కలుస్తూ వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తన కళాశాల పరిధిలోని ప్రభుత్వ, పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సందర్శించి విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ సెల్ ఆర్గనైజర్ శ్రీ నరసయ్య, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# విద్యార్థికి సర్టిఫికెట్లను అందజేసిన ఆర్టీసీ యాజమాన్యం



తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి): హైదరాబాద్ నుండి మంచిర్యాల్ వస్తున్న %ు+ూ=ుజ% ఆసిఫాబాద్ డిపోకు చెందిన లహరి బస్సులో ఓ ప్రయాణికురాలు తన ముఖ్యమైన విద్యా సర్టిఫికెట్లు మర్చిపోయి దిగింది.ఈ విషయాన్ని గమనించిన ఆమె తల్లిదండ్రులు డ్రైవర్ మోహన్‌బాబుతో సంప్రదించగా, తండ్రి వెంటనే డిపోకు చేరుకొని డ్రైవర్ సహకారంతో పత్రాలను సురక్షితంగా పొందగలిగారు. డ్రైవర్ మోహన్‌బాబు చూపిన చాకచక్యానికి కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పీవీ రాజం, మహిళా కానిస్టేబుల్ విజయలక్ష్మి, ఎడిసి సుధాకర్ పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**- వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకు సాధించడం అభినందనీయం**

వేములవాడ, మే,3, తెలంగాణ పత్రిక.పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వేములవాడ మండల టాపర్ గా నిలిచిన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పొన్నం రశ్మినిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు. 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి టాపర్ గా నిలవడంతో క్యాంప్ ఆఫీసు లో ప్రభుత్వ విప్ రశ్మిని ని ఘనంగా సన్మానించారు.అలాగే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సానియ ఆర్ఫిన్ మెరుగైన ఉత్తీర్ణత సాధించటంతో ప్రత్యేకంగా సన్మానించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకును అలాగే జిల్లాలో రెండువ ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయనీ కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమ రమేష్, డైరెక్టర్ శివ సాయి చరణ్, ప్రిన్సిపాల్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది విధులను క్రమశిక్షణతో నిర్వహించాలి

**- సిబ్బంది ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.**

**- విధులలో చెడు వ్యసనాల ను కలిగి ఉండరాదు.**

**- వయసు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ సాధన**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 03 :-సిబ్బంది విధులను నిర్వర్తించే క్రమంలో క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ప్రతి శనివారం రోజున స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సిబ్బంది ప్రతి ఒక్కరికి పరేడ్ నిర్వహించబడుతుందని, పరేడ్ వల్ల సిబ్బంది ఒకరి మధ్య ఒకరికి మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని, అదేవిధంగా సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని తెలిపారు. పరేడ్లో మొదటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించి ఏడు ప్లాటూన్ లతో కూడిన పరేడ్లో విడతలవారీగా ప్రత్యేక గౌరవ వందన సమర్పించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తూ, సిబ్బంది విధులలో చెడు వ్యసనాలను సేవించకుండా ఉండాలని సూచించారు. పోలీసు వ్యవస్థకు క్రమశిక్షణ తప్పనిసరిని క్రమశిక్షణ ఉల్లంఘన జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సిబ్బంది చేసిన పరేడ్ మరింత ఉత్సాహంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఇతరుల ఇతర వ్యక్తులకు తెలియని వ్యక్తులకు పూచికత్తులు (షూరిటీ) ఇవ్వకుండా ఉండాలని తెలిపారు. 50 ఏళ్ళు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా పరేడ్కు బదులు యోగ శిక్షణను అందించడం జరిగింది. పరేడ్లో భాగంగా సిబ్బంది అందరికీ ఆయుధాలపై మరియు వాటి వినియోగంపై, ట్రాఫిక్ సిబ్బందికి సిగ్నల్స్ పై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, కే ఫణి ధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, బి శ్రీపాల్, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐ మావల వి విష్ణువర్ధన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి సిపిఎం

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... డబుల్ బెడ్ రూమ్ ఇలా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి మండలం పసలవాది శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సమస్యలను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ లేకపోవడంతో ఇక్కడ వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకుండా తిరుగుతున్నారని వారు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి అసలు నీళ్లు లేకుండా డ్రైనేజీ లేకుండా బంపర్ టికెట్లు లేచిన వారికి ఇళ్లను ఇచ్చి వారి యొక్క సమస్యలను పట్టించుకునే నాధుడు లేదని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ యొక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలన్నీ పరిష్కరించాలని వారు కోరారు లేకపోతే నరసాపూర్ అకోలా నాందేడ్ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తామని వారు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ఇచ్చినటువంటి డబుల్ బెడ్ రూమ్ లో కూడా ఇలాంటి పరిస్థితి ఉందని ఎవరు పరిస్థితి ఎక్కడ చూసినా ఎక్కడ వేసిన బొంగలి అక్కడే ఉందని మరియు ఇలాంటి సమస్యలు ఎవరు పరిష్కరించాలని వారు అడిగి తెలుసుకున్నారు. లేనిచో ఇక్కడ ఉన్నటువంటి సర్పంచులకు గాని ఏమీ సంబంధం లేకుండా అయినందువలన ఏ పనులు కావడం లేదని వారు వారికి నచ్చజెప్పడం జరిగినది.



# మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం చేయూత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03ఆలేరు పట్టణంలోని ద్వారకా నగర్ లోని మార్గం లక్ష్మి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ గ సహకారంతో 50 కిలోల బియ్యం శనివారం రోజు ఆలేరు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ,మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్,4వ వార్డు బి ఆర్ ఎస్ అధ్యక్షులు సీసా సత్తయ్య, బి ఆర్ ఎస్ యువజన నాయకులు బీజని మధు కుమార్, కూతటి అంజన్ కుమార్,ఎండీ



ఫయాజ్,చీట్టిమల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్,రుద్రవేణి మహేష్ కాసులబాధ శశిప్రితం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దగాపడ్డ దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**- లక్ష్మీదేవిపల్లి మండల తాహసిల్దార్ కు వినతి పత్రం.**

**- షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి. వ్యవస్థాపన అధ్యక్షులు బొమ్మెర. శ్రీనివాస్ మాదిగ.**

కొత్తగూడెం ఆర్ సి మే మూడు (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున నిరసన తెలుపుతూ లక్ష్మీదేవి పల్లి మండల కార్యాలయం ముందు ఎస్సీలు ధర్నా చేపట్టారుఅనంతరం మండల తాహసిల్దార్ కె.ఆర్.కె.వి ప్రసాద్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో అభివృద్ధిలో దగాపడ్డ దళితులను ప్రజాపాలన ప్రభుత్వం స్థానికంగా ఎస్టీల తోపాటు,ఎస్సీను అభివృద్ధి సమానంగా చేయాలన్నారు. తొలగించిన స్థానిక ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం ఎస్సీ కులాలకు జడ్పిటిసి,ఎంపీటీసీ రాజకీయ రిజర్వేషన్ 2014 ఆధారంగా 2025లో స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపిటిసి ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు,అదేవిధంగా ఎస్సీ రైతుల తరతరాల సాగుభూములకు,పోడు భూములకు భూ భారతి చట్టం ద్వారా



కాంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలన్నరు.స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉద్యోగ నియామకాలు అటెండర్,అంగన్వాడిటీచర్,ఆయా,సిపర్ తదితర ఉద్యోగాలు అమలు చేయాలని మండల తాహసిల్దార్ ద్వారాప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కాకెల్లి సైమన్,బంగారు చేలక మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాసరావు,చర్మకారుల సంఘం జిల్లా నాయకులు చదలవాడ సూరి,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కందే రాములు,నరాల రాజేష్ గౌరవ సలహాదారు కాకాటి బాబు, ఎనగంటి శ్రీను,కమిటీ సభ్యులు గుంటమల్ల వీరస్వామి,శివ,కందే వెంకటేశ్వర్లు,బొమ్మెర కళ్యాణ్, నైనారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులేక ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అవస్థలు...

**- సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందుల మధ్య కొనసాగుతున్న జీవనాలు**

**- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేకపోవడం కారణంగా ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సమస్యల మధ్య జీవనం కొనసాగిస్తున్నారని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఎస్. సి. జిల్లా నాయకులు,నది జలాల సాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రజల కనీస అవసరాలు కూడా తీరడం లేదని రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని తాగునీటి సమస్య పరిష్కారం జరగడంలేదని అన్నారు. పారిశుద్ధ్యం,గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు చొరవ చూపడం లేదన్నారు.ఎర్ర గోకుల జస్వంత్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు విషయంలో వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని,ఇప్పటికే పలు కారణాలవల్ల తక్కువ దిగుబడి ఎక్కువ పెట్టుబడి రైతులకు శాతంగా మారిందని మధ్య దళారీలు రైస్ మిల్లులకు నేరుగా ధాన్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# వెల్ నెస్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**- తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 03: జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ పాత భవనంలో కొనసాగుతున్న వెల్ నెస్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. నుడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లతో కలిసి వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు, చికిత్స కోసం వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెయిటింగ్ హాల్ తో పాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్, ఔషధాలను పంపిణీ



చేసే గదులను అందుబాటులోకి తేవాలని, వెల్ నెస్ సెంటర్ కు ఆనుకుని ఉన్న గదులకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా వెయిటింగ్ హాల్ నిర్మించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగులకు, పాత్రికేయులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. సమావేశ మందిరం, పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సంఘ ప్రతినిధులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రావు, భూమాగౌడ్, రామ్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# ఆర్‌డిటి సేవలకు కేంద్ర పాలకుల గ్రహణం

గత ఐదు దశాబ్దాలకు పైగా రాయలసీమ ప్రజలతో పెనవేసుకున్న పెద్ద సేవా సంస్థ 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు' (ఆర్‌డిటి). అనంతపురం జిల్లా కేంద్రంగా ప్రారంభించిన ఈ సంస్థ క్రమంగా రాయలసీమ జిల్లాలన్నిటితో పాటు, ఆంధ్ర, తెలంగాణలోని 21 జిల్లాలు 150 మండలాలకు తమ సేవా కార్యక్రమాలను విస్తరించి ప్రజల విశ్వసనీయతను పొందింది. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వాటర్‌షెడ్లు, పండ్ల మొక్కలు, చెట్ల మొక్కలు, క్రీడలు, మానసిక, వికలాంగుల పాఠశాలలు, మహిళా సాధికారిత గ్రూపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, పొదుపు సంఘాలు ఇలా అనేక విభాగాల్లో ఆర్‌డిటి సేవలు అందిస్తుంది. దళిత, గిరిజన ప్రజల జీవితాల్లో చాలా మార్పులకు కారణమైంది. పారా ఒలింపిక్స్‌లో, జాతీయ మహిళా క్రికెట్‌లో, స్కేటింగ్, టెన్నిస్ లాంటి అనేక పోటీలలో ఈ ప్రాంత పేద పిల్లలు పతకాలు సాధించడంలో ఈ సంస్థ పాత్ర చాలా ముఖ్యమైనది. డ్రిప్, స్ప్రింక్లర్ల విధానాన్ని మొదట ప్రారంభించింది ఆర్‌డిటి నే. ఇలాంటి సంస్థ కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాల ఫలితంగా సంక్షోభంలో పడింది. గత ఐదు సంవత్సరాలుగా అనేక రూపాల్లో వేధింపులకు గురిచేసి ప్రస్తుతం రెన్యూవల్స్‌ను నిలిపివేయడమే కాకుండా, బ్యాంకుల్లో వున్న డబ్బులను ఫ్రీజ్ చేసింది. దీనివల్ల ఆర్‌డిటి ఉనికికే ప్రమాదం వచ్చింది. పి4 విధానం ద్వారా దాతల సహాయంతో పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పుకుంటున్న రాష్ట్ర పాలకులు అలాంటి సేవలు అందించడంలో రాష్ట్రంలో అగ్ర భాగాన వున్న ఆర్‌డిటి ని కాపాడేందుకు సిద్ధపడడంలేదు. కేంద్ర ప్రభుత్వంలో తమకున్న సంఖ్యా బలాన్ని ఉపయోగించి ఆర్‌డిటి కొనసాగేలా చూడాల్సిన ముఖ్యమంత్రి, కేంద్ర పాలకుల మతతత్వ మనసెరిగి నడుచుకుంటున్నట్లు కనిపిస్తుంది. ఆర్‌డిటి మూతపడితే ప్రజల్లో వచ్చే వ్యతిరేకతను గుర్తించిన స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించినా అధినాయకుడి నుండి సరైన భరోసా రాలేదు. భూమి కోసం తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం సాగిస్తున్నప్పుడు ప్రజా ఉద్యమాలను పక్కదారి పట్టించేందుకు 'సర్వోదయ ఉద్యమం' పేరుతో వినోభాబావే భూదానోద్యమాన్ని ప్రారంభించాడు. ప్రజలను పీడించుకొని దోచుకుంటున్న తెలంగాణ భూస్వాముల దగ్గరకు వినోభాబావే వచ్చి భూమి దానం ఇవ్వాలని అడగడం, విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి లాంటి వారు వెంటనే స్పందించి దానం చేయడం నాటకీయంగా ఆనాడు జరిగిపోయాయి. ప్రజా ఉద్యమాలు ఎక్కడ జరిగినా అక్కడ ఇలాంటి దాన, సేవా సంస్థలు పుట్టుకొచ్చాయి. ప్రజల్లో అక్షరాస్యతను సాధించేందుకు, మూఢనమ్మకాలను తొలగించేందుకు బ్రిటీష్ కాలంలోనే అనేకమంది సంఘసంస్కర్తలు నిస్వార్థంగా కృషి చేశారు. స్వచ్ఛంద సేవ పేరుతో విదేశీ నిధులతో నిర్వహించే కొన్ని సంస్థలు మత మార్పిళ్లకు, ప్రజా ఉద్యమాల నుండి మళ్ళించేందుకు పనిచేశాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వాతంత్ర్యం పొందిన మూడో ప్రపంచ దేశాల్లోకి ఏదో రూపంలో జొరబడేందుకు సామ్రాజ్యవాదం వివిధ ప్రయత్నాలు చేసింది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, డబ్ల్యుటివో లాంటి ఆర్థిక సంస్థల ద్వారా ఆర్థిక కార్యకలాపాలను, సైనిక ఒప్పందాల ద్వారా రక్షణ విధానాలను, సేవల ద్వారా పేదల జీవితాలను ప్రభావితం చేస్తూనే వుంది. దాతృత్వ సిద్ధాంతాన్ని పాలకులే ప్రచారం చేశారు. విదేశీ నిధులతో సేవలు అందించే స్వచ్ఛంద సేవా సంస్థలను పాలకులే ప్రోత్సహించి తగిన ఏర్పాట్లు చేశారు. 1965-70 మధ్య వేల సంఖ్యలో ఇలాంటి సంస్థలు దేశంలోకి వచ్చాయి. విదేశాల్లో సేకరించిన కోట్ల రూపాయల విరాళాలతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొంటాం



**- గత పాలకుల నిర్లక్ష్యమే మార్కెట్ యార్డులో తడిచిపోతున్న ధాన్యం**
**- టిఆర్ఎస్ పాపం వల్ల మార్కెట్ యార్డ్ లో వర్షపునీరు నిల్వ**
**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 03 తెలంగాణ పత్రిక: ఆకస్మికంగా ఈదురు గాలులు భారీ వర్షం వల్ల వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిపోయిన రైతుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. జిల్లా జాయింట్ కలెక్టర్తో పాటు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని అకాల వర్షానికి రైతులు నష్టపోతున్నారని ఈ విషయం ప్రభుత్వం గమనించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయడమే కాక రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో నాసిరకపు పనులు చేపట్టి రైతులు పండించిన పంటను ఆరబోసుకోవడానికి అవకాశం లేకుండా సీసీ రోడ్లు డ్రైనేజీలు లేకుండా విచ్చలవిడిగా పనులు చేపట్టడం వల్లనే వర్షానికి రైతుల ధాన్యం తడిచిపోతుందని చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మార్కెట్ యార్డులో గుంతలు గుంతలు. ఎక్కడ చూసినా వర్షపు నీరు ప్రవహించకుండా నిలిచిపోతుందని గత పాలకుల అసమర్థత వల్లనే ఈ దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం మర్చిపోయి ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతులను మభ్య పెట్టడానికి మోసం చేయడానికి మార్కెట్ యార్డ్ పైన ప్రభుత్వం పైన తప్పుడు నిందను మోపుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఏమి చేశారో ఒకసారి ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం తడవకుండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు. మెప్మా. ప్రాథమిక సహకార సంఘం పిఏసిఎస్ ల ద్వారా మార్కెట్ యార్డ్ నుంచి రైతులకు కవర్లను పంపిణీ చేశామని ఎక్కడ కూడా ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయం కాకముందే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ మీద 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం ముఖ్యంగా రైతుల కోసం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ 24 గంటలు ప్రజా సంక్షేమమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నారని గతంలో పనిచేసిన నాయకులు హైదరాబాదుకు పరిమితమైన సంగతి ఆయన గుర్తు చేశారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతుందని ఆయన విమర్శించారు. 7 లక్షల కోట్ల అప్పు చేసిన గత ప్రభుత్వం పాపం వల్లనే ఈ రాష్ట్రంలో ప్రజలకు దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నారని ఆయన వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా రైస్ మిల్లులు లేకున్నా కూడా ధాన్యాన్ని ఇచ్చినట్లు 50వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లుల ప్రభుత్వంగా నడిచిందని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్ యజమానులను రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టె రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 15 వేల కోట్ల రూపాయల నిధులను ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యానికి ప్రధాన కారణం టిఆర్ఎస్ పార్టీ అని ఆయన నొక్కి చెప్పారు. అనవసరమైన రాద్ధాంతం చేయడం రైతులను తప్పుదో పట్టించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజలు రైతులు ఎవరు కూడా ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లవేళలా అండదండలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

## కళాకారుల కళా ప్రదర్శన



తంగళ్ళపల్లి,మే03,(తెలంగాణ పత్రిక) భూ భారతి పోర్టల్ మరియు స్వచ్ఛ ధనం పచ్చ ధనం వేసవి జాగ్రత్తల పై సారధి కళాకారుల కళ ప్రదర్శన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారధి గడ్డం శ్రీనివాస్ కళా బృందం కళ ప్రదర్శన ఇవ్వడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ పారదర్శకంగా ఏ విధమైన అక్రమాలకు తావులేకుండా భూమి సమస్యలు శాశ్విత పరిష్కారం కొరకు భూ భారతి పోర్టల్ ఏర్పాటు చేయటం జరిగిందనీ రైతులు ప్రజలు భూ భారతి పోర్టల్ ని సద్వినియోగం చేసుకోగలరణితెలుపుతూ మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన రాజన్న సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని,వర్షకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని తగుజాగ్రతలు తీసుకోవాలని మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేసవి కాలంలో తీసుకునే జాగ్రత్తలు వివరిస్తు ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్య క్రమములో సాంస్కృతిక సారధి టీమ్ లీడర్ గడ్డం శ్రీనివాస్ కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,ఎద్దుల శ్రీధర్ రెడ్డి ,గుగ్గిల్ల వర్దరాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎండ తీవ్రత కు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్**

మహబూబాబాద్ మే03(తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న%శీ%దున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, గ్లూకోజ్, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.వడదెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగాలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం,



దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకోవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీ లలో ఉ చితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కోటి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి మే 3 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని పాత పాల్వంచ కొత్వాల స్వగృహంలో. కాంగ్రెస్ నాయకులు,బంజారా నాయకులు,మాలోత్ కోటి నాయక్‌ల జన్మదిన సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల(శ్రీనివాసరావు,శు భాకాంక్షలు తెలిపారు శనివారం పాత పాల్వంచ లోని,కొత్వాల, స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు,కోటి, కి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా,కొత్వాల,ఆయనను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరు రాము, ఉండేటి శాంతి వర్ధన్, జగన్నాథం అజిత్, కందగట్ల నరేష్, బంజారా నాయకులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి మండల్ సెకండ్ ర్యాంకర్ చింతల హాసిని కి అంబేద్కర్ యూత్ సత్కారం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 03రాజపేట మండల స్థాయిలో ఎస్ఎస్సి 2024 - 25 సంవత్సరంలో రెండవ ర్యాంకు దక్కించుకున్న రాజపేట వాసి చింతల హాసిని కి శనివారం రాజపేట అంబేద్కర్ యూత్ ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.పేద కుటుంబానికి చెందిన చింతల శ్వేత సత్యనారాయణ కుమార్తె అయిన హాసిని అత్యుత్తమ ర్యాంకు పొందడం సంతోషకరమైన విషయం అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘం 548 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. లక్ష్యసాధనలో ముందుకెళ్లాలని కోరుకుంటూ విద్యలో రాణించిన వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్, ఉపాధ్యక్షులు చింతల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి కూతురు వినయ్, కోశాధికారి గొల్లపల్లి రాజు,



కార్యదర్శి దేవి ప్రశాంత్, మాజీ అధ్యక్షులు చింతల దేవదాసు, ఎర్రగోకుల హనుమంతు, గొల్లపల్లి శ్రీనివాస్, శ్రీరాముల ప్రశాంత్, చింతల మధు, చింతల గణేష్, మ్యాదరి శ్రీకాంత్,లవన్ తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థికి సర్టిఫికెట్లను అందజేసిన ఆర్టీసీ యాజమాన్యం



తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి)హైదరాబాద్ నుండి మంచిర్యాల్ వస్తున్న %ఉ+ూ%ు% ఆసిఫాబాద్ డిపోకు చెందిన లహరి బస్సులో ఓ ప్రయాణికురాలు తన ముఖ్యమైన విద్యా సర్టిఫికెట్లు మర్చిపోయి దిగింది.ఈ విషయాన్ని గమనించిన ఆమె తల్లిదండ్రులు డ్రైవర్మోహన్‌బాబుతో సంప్రదించగా, తండ్రి వెంటనే డిపోకు చేరుకొని డ్రైవర్ సహకారంతో పత్రాలను సురక్షితంగా పొందగలిగారు. డ్రైవర్ మోహన్‌బాబు చూపిన చాకచక్యానికి కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పీవీ రాజం, మహిళా కానిస్టేబుల్ విజయలక్ష్మి, ఎడిసి సుధాకర్ పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్, నాగరాజు టౌన్ సీఐ రఘు లకు ఘన సన్మానం



నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) మునిసిపాలిటీలో కమిషనర్ గా పదోన్నతి పొందిన నాగరాజు, ఎస్ఎచ్ఓ రఘుత్తంరెడ్డి లకు బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం శాలువా, బొకేలతో ఘనంగా సన్మానం చేశారు. నర్సంపేట మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు మున్సిపాలిటీ కమీషనర్ గా ఇటీవల పదోన్నతి పొందడంతో తన కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో సీఐ లేతాకుల రఘుత్తం రెడ్డి లకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు సొల్లేటి సారయ్య గౌడ్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్,బీసీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబారతి మల్లేశం, పట్టణ అధ్యక్షులు గండు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వీర వెంకట్ నారాయణ, యువజన నాయకులు బైరి నాగరాజు,రామగోని శ్రీనివాస్ గౌడ్,జామలాపురం అశోక్,పుల్లూరి కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ స్థలం కబ్జా ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ స్పందించాలి

**- తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు**



కోదాడ : మే 03 (తెలంగాణ పత్రిక)కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన స్థలం కబ్జాకు గురైందంటూ గత పది సంవత్సరాలుగా వస్తున్న ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి తక్షణమే విచారణకు ఆదేశించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతూ. నేడు మంత్రి కార్యక్రమంలో భాగంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించే కార్యక్రమంలో భాగంగా గత కొన్ని ఏండ్లుగా కోట్లాది రూపాయల విలువ చేసే ఆసుపత్రి యొక్క స్థలం అన్యాక్రాంతమైనదని ఆధారాలతో సహా సామాజిక కార్యకర్తలు ఎన్నిమార్లు అధికారులకు అమాత్యులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందించిన నాథుడే లేడని ప్రస్తుతం కోదాడలో వంద పడకల హాస్పిటల్ కొరకు నూతనంగా భవనాలు నిర్మిస్తున్నందుకైన అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని హాస్పిటల్ లో కలిపితే ప్రజలకు విశాలమైన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది కాబట్టి మంత్రివర్యులు తక్షణమే కబ్జా ఆరోపణలపై స్పందించాలని, అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనపర్చుకొని హాస్పిటల్ స్థలంలో కలపాలని డిమాండ్ చేస్తూ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**- కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలునేడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు.**

వేములవాడ, మే,3, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరవేయాలని ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ డైరెక్టర్ అజ్మీర దంజా నాయక్ తో కలిసి ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం లోని బొబ్బరోనిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీర దంజా నాయక్ తో కలిసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నాము. రైతులు కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని ,దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, తేమ శాతం 17% లోపు ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం గుజ్జుల రాజ్ కుమార్, ఏఈఓ రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు ఎర్ర ఆది రెడ్డి, నాగరాజు, కొనకటి



లింగమూర్తి, స్వామి, శివాజీ, మయూరి గ్రామ సంఘం అధ్యక్షురాలు బొల్లం సావిత్రి, సిసి పద్మ, వివోఏ కృష్ణవేణి, ట్యాబ్ ఆపరేటర్ లింగమూర్తి, రైతులు పాల్గొన్నారుం

## పల్లె విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం కట్టే దిశలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్





**- నీలం సంపత్ కుమార్**
**ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల పాషిగామ**

వెల్గటూర్ మే 03(తెలంగాణ పత్రిక)వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుటకు తెలంగాణ ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వేసవి క్రీడా శిబిరాలతో పాటు, డ్రాయింగ్, డాన్సింగ్ మరియు వెనుకబడిన విద్యార్థులకు చదవడం, రాయడం, అర్థమెటిక్ ( గణిత పరిక్రియలు) ఇటువంటి వాటిలో నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ప్రతి మండలానికి నాలుగు ప్రదేశాలలో క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

వెల్గటూర్ మండలంలో చేగ్యాం, వెల్గటూర్,పాశిగామ పాఠశాలలో స్వచ్ఛంద సేవకులతో ( వాలంటీర్) మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు సంపత్ ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు వారి యొక్క భవిష్యత్ తరగతులకు ముందస్తు గా సంసిద్ధులుగా ఉండాలని, గ్రామంలో 1 నుండి 9 తరగతుల వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే దీనికి అర్హులని తెలిపారు చెగ్యాం పాఠశాలలో మండల విద్యాధికారి ప్రభాకర్, వెల్గటూర్ పాఠశాలలో సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు క్యాంపులను ప్రారంభించారు.

## జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**- బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపం చంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## పవర్ గ్రీడ్ 765 కెవి లైన్ పరిశీలించిన అటవీ అధికారులు

సారంగాపూర్, మే 3, తెలంగాణ పత్రిక ( జిల్లా ప్రతినిధి:-సాయన్న)పవర్ గ్రిడ్ 765 కేవీ లైన్ వార్ధా నుండి హైదరాబాద్ వరకు ఏర్పాటు చేసినటువంటి పవర్ లైన్లను ముఖ్యంగా అటవీ ప్రాంతం నుండి వెళ్లే మార్గాన పవర్ లైన్లను పవర్ గ్రిడ్కు సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారంగా నియమ నిబంధనలకు లోబడి అటవీ ప్రాంతంలో మండల పరిధిలో గల కొట్ల బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 1024 లో గల పనులను శరవనన్, %×భీమ్% నాగిని భాను నిర్మల్ జిల్లా అటవీధికారిని, పవర్ గ్రిడ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. వీరితోపాటు అటవీ క్షేత్రాధికారి నజీర్ ఖాన్, %భీమ్% వెన్నెల ఉన్నారు.



## ఆపరేషన్ కగారు రద్దు కోరుతూ వామపక్షాలు రాస్తారోకో

**- మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి:మల్లూరు చంద్రశేఖర్ (సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు)**

వేంసూరు,మే03, (తెలంగాణ పత్రిక):- కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అడవులలోని మావోయిస్టులను చంపడానికి తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ రింగ్ సెంటర్ లో సీపీఎం,సిఐటియు,సీపీఐ ల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో చేశారు.సత్తుపల్లి వైపు,విజయవాడ వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచాయి.వాహనదారులు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కగార్ పేరుతో అడవులలో నివసిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలను అన్యాయంగా చంపేస్తారా అని మోడీ సర్కారు ను ప్రశ్నించారు.అడవులలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే దానికి బూటకపు ఆపరేషన్ స్కీమ్ లు తీసుకొస్తున్నారని,ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు మరచి పోవడానికి మోడీ పన్నిన వ్యూహమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి వారు జనజీవన స్రవంతిలో కలిసి జీవించేలా కృషి చేయాలని చంపుకుంటూ పోతే ఆకలి,దరిద్రం,నిరుద్యోగం అనుభవించే ప్రతి



పేదవాడు సాయుధ యుద్ధం వైపు వెళ్లే అవకాశం ఉందన్నారు. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారం అధికారంలోకి మూడో సారి వచ్చిన మోడీ సర్కారు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందని దేశ ప్రజలు రాజ్యాంగాన్ని మోడీ భారీ నుండి కాపాడుకోవడానికి దేశ భక్తియుత పోరుబాట పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- సిపిఐ మండల కార్యదర్శి పిల్లి భాస్కర్,సీపీఎం మర్లపాడు గ్రామ శాఖ కార్యదర్శి దంకర శ్రీను,సభ్యులు సాధు శరత్ బాబు,బోందల యాకోబు,కాపూరి భగత్ సింగ్,మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు,అర్లపల్లి వెంకటేశ్వరరావు,లింగపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొత్తా అప్పారావు,ఆటో కార్మికులు ముల్లంగి శ్రీను,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ం

## మన హక్కులను కాపాడుకోవాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**- పాశం సత్తిరెడ్డి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 3.భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి.వేములకొండ. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీనీ మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి.మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు డాక్టర్ అంబేద్కర్. గాంధీ పూలే లాంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు ఈ పాదయాత్ర ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించి రాజ్యాంగ విలువల వల్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు చిలుగూరి సత్తిరెడ్డి కాసుల



వెంకన్న కొండూరు సాయి మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం ఉపాధ్యక్షులు కాడిగళ్ల రవి కార్యదర్శి ఏనుగుల నరసింహ మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య పులిపలుపుల రాములు గౌడ్ ఎస్.కె రసూల్ గుర్నాథ్ పల్లి. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తోట భాస్కర్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు డి రామసొక్కం టి నరసింహ టి నవీన్ టీ ముత్తయ్య టి వెంకటేశం కే రామనర్సయ్య వి మల్లయ్య జె రాములు కె రమేష్ లింగయ్య బి సాయి ఎన్ మత్స్యగిరి టి సాయికుమార్ కే బాలయ్య కె రాములు బి రాములు జె రాకేష్ డి స్వామి తదితరులు పాల్గొన్నారు

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మే 03 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం, తిమ్మంపేట గ్రామానికి చెందిన నాంపల్లి రాజేందర్ సతీమణి గారైన నాంపల్లి కల్పన దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ఆర్థిక సహాయం చేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి వారి వెంట బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, సన్నిహితులు, పార్టీ నాయకులు తదితరులు వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది.



## అందరం ఒకటై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల నీ గ్రామ గ్రామాన ర్యాలీ ప్రదర్శన

**- పాశం సత్తిరెడ్డి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే3.రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పిలుపునిచ్చారు శనివారం మండల పరిధిలోని వెంకటాపురం.చిత్తాపురం గ్రామాలలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పదేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్యమనేది లేకుండా నియంత పాలిస్తోందని మండిపడ్డారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రను ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బి వెంకటేశం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ శ్రీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతప రాములు కాసుల వెంకన్న కొండూరు సాయి చిత్తాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి కార్యదర్శి




సిహెచ్ స్వామి సిహెచ్ ప్రతాప్ రెడ్డి ఆర్ లక్ష్మయ్య సిహెచ్ హరికృష్ణ వి అంజయ్య జె శ్రీను సిహెచ్ రవీందర్ రెడ్డి కే జంగయ్య కే శంకరయ్య జె రవి బి హరి నరేష్ నరసింహ మల్లయ్య మల్లేశం సురేష్ రోశయ్య మమత మంజుల వీరమ్మ మాధవి పుల్లమ్మ పారిజాత ఎం మల్లేశం వి కృష్ణ పి యాదయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అటవీ ప్రొటెక్షన్ వాచర్లకు యూనిఫామ్ అందజేసిన ఉదయం విధి ఫౌండేషన్

సారంగాపూర్, మే 3, తెలంగాణ పత్రిక ఉదయం విధి ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అర్బన్ పార్క్ చించోలి (బి) అటవీ శాఖలో పని చేసే ప్రొటెక్షన్ వాచర్లకు బ్యాగ్ యూనిఫామ్ షూస్, లాటీ లను శరవనన్, %×భీమ్%, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నాగిని భాను జిల్లా అటవీ అధికారిని చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఎన్జీవో నిర్మల్ జిల్లాలోని బుర లెండి అను ఆదివాసి గ్రామాన్ని దత్తత తీసుకొని పాఠశాలలో కావలసిన ప్రాథమిక వసతులను, వికలాంగులకు ట్రై సైకిళ్లను, బడి మానేసిన విద్యార్థులను బడిలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఉదయం విధి ఎన్జీవో ద్వారా పర్యావరణం, విద్య, ఉపాధి, ఆరోగ్యం అను అంశాలపై పనిచేస్తున్నట్లు, అలాగే నిర్మల్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాహం తీర్చడం కోసం 50 వేల రూపాయలతో 50 నీటి చలమలను అటవీ శాఖ పర్యవేక్షణలో తవ్వించినట్లు విధి ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ ధీరజ్ కావేరి, డాక్టర్ విజయ కావేరిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ, రాథోడ్ అవినాష్ ఎఫ్ఆర్ఓ మామడ, ఎండి నజీర్ ఖాన్ ఉప అటవీ క్షేత్రాధికారి, సారంగాపూర్, వేణుగోపాల్ ఎఫ్ ఎస్ ఓ %ఓ% సిబ్బంది పాల్గొన్నారు.





## ఉచిత వేసవి శిబిరం...వి సి హెచ్ వెంకట రమణ

అమనగల్లు (ప్రతినిధి మే 3 (తెలంగాణ పత్రిక)మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 5 నుండి 19 వరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకట రమణ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శిబిరంలో ప్రధానోపాధ్యాయుడు వి సి హెచ్ వెంకట రమణ మాట్లాడుతూ ఈ శిబిరంలో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనుటకు అర్హులు అని తెలిపారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ ,డాన్స్ ,బేసిక్ మ్యాథ్స్ ,ఆర్ట్ క్రాఫ్ట్, యోగ, ఇండోర్ గేమ్స్ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. శిబిరంలో పాల్గొనుటకు వందమంది విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు కూడా శిబిరంలో పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశమును వినియోగించుకొని వేసవి శిబిరం ను విజయవంతం చేయాలని తెలిపారు.

# ఆర్టీసీలో సమ్మెకు సిద్ధమంటున్న కార్మికులు..!

**- ఈనెల 7 నుండి సమ్మెలోకి దిగనున్న ఆర్టీసీ కార్మికులు**
**- దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి.**
**-ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి.**
**- కరీంనగర్ రీజినల్ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి**



హుస్నాబాద్ ప్రతినిధి, మే 3 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో సమ్మె సైరన్ మోగించేందుకు కార్మికులు రెడీ అవుతున్నారని దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6వ తేదీ అర్ధరాత్రి నుండి ఆర్టీసీ కార్మికులు సమ్మెబాట పట్టనున్నట్లు కరీంనగర్ రీజినల్ ఆర్టీసీ చైర్మన్ ఎంపీ రెడ్డి తెలిపారు ఆయన శనివారం హుస్నాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్ లను పునరుద్ధరించాలని, కారుణ్య నియామకాలు చేపట్టిన వారిని రెగ్యులర్ పద్ధతిలో తీసుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అప్పజెప్పాలని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగనున్నట్లు ఎంపీ రెడ్డి తెలిపారు. ఈ నేల7 నుండి నుండి సమ్మెలోకి కార్మికులు..!ఉద్యోగ భద్రత హక్కుల సాధనకు ఆర్టీసీ మేనేజ్మెంట్ కు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని, 2021 పే స్కేల్ ఇవ్వాలని కార్మికులను వేధించడం గేట్ మీటింగ్ ల ద్వారా యాజమాన్యం వేధించడం భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని, ఆయన అన్నారు సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించకపోతే ఈనెల 7 నుండి కార్మికులు సమ్మెలోకి వెళ్లాలని సూచించామని ఎంపీ రెడ్డి తెలిపారు ఈ సమ్మెకు ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించే మహిళా ప్రయాణికులు, మరియు వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు అందరూ సహకరించి సమ్మెకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు కొమురయ్య ,పుల్లయ్య అర్టీసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన రాయికల్ యువకుడు అశోక్



రాయికల్ మే 3(తెలంగాణ ప్రతిక): వరంగల్‌లోని ఎంజిఎమ్ హాస్పిటల్‌లో ఒక రోగికి తక్షణంగా రక్తం అవసరమవగా, జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కుషనపెల్లి అశోక్ అనే యువకుడు ముందుకొచ్చి రక్తదానం చేశాడు. అతని సాయం వల్ల రోగి ప్రాణాలు కాపాడబడ్డాయి. ఆసుపత్రి సిబ్బంది మరియు రోగి కుటుంబ సభ్యులు అశోక్‌కు ధన్యవాదాలు తెలిపారు. అశోక్ చేసిన ఈ మంచి పని ఇతర యువతకు మంచి ఉదాహరణగా నిలిచింది

# కేసిఆర్ లేకుంటే తెలంగాణా వచ్చేది కాదు..

**- రజతోత్సవ సభ విజయవంతంతో కాంగ్రెస్ లో వణుకు పుట్టింది..ఆరు గ్యారంటీ లు అమలు చేసేదాక వెంటపడుతాం.కంచర్ల రవి గౌడ్ హెచ్చరిక**

సిరిసిల్ల, మే 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ హామీల్లో ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆరు గ్యారంటీలు అమలు కాకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు వృద్ధులకు, వితంతులకు 2016 ను 4016 కు పింఛన్ అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతులకు 2500 అలాగే స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు అలాగే మొన్న జరిగిన రథోత్సవ సభ గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం చాలా విడ్డూరమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఎంతో మంది అమరులను భలి తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కొట్లాడి తెచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు ఆనాడు ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారని గుర్తు చేశారు నిజంగా చావు నోట్లో తలకాయ పెట్టిన కెసిఆర్ తెలంగాణ సాధించిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అని కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలి కేసీఆర్ గారి గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉరుకునే ప్రసక్తేలేదని ఈ సందర్భంగా అన్నారు కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు పరిపాలన చేసిన మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గ్రామీగా నిలిపిన వ్యక్తి అంటే కెసిఆర్ అలాంటి వ్యక్తిపై కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదని అన్నారు అలాగే మీరు ఎలక్షన్ హామీలు ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో కచ్చితంగా ఆరు గ్యారంటీలు అమలాయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్,ముగ్ధం అనిల్, గాజుల మహేష్, షైక్ అప్రోచ్, కొండి నవీన్, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ నిర్మాణం కొరకు భిక్షాటన చేస్తాం..



**- బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

హుస్నాబాద్ ప్రతినిధి, మే 3 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలో అసంతృప్తిగా ఉన్న గ్రంథాలయ నిర్మాణం కొరకు 30 లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు కేటాయిస్తే నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని అత్యవసరం కాని వాటికి నిధులు కేటాయించి దుర్వినియోగం చేస్తున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ బి. ఎస్. పి. ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన గ్రంథాలయమును పట్టించుకోకపోవడంతో నిరుద్యోగులు చాలా సమస్యలకు గురవుతున్నారని పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రంథాలయ నిర్మాణం చేపట్టకపోతే బీఎస్పీ పార్టీ తరఫున భిక్షాటన మొదలుపెడతామని నిరుద్యోగులతో కలసి నిరసన కార్యక్రమం చేపడతామని నాయకులు రవీందర్ గౌడ్ మొగిలిపాక శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయాలు

**ఉ- ఆదివాసీ మారుమూల ప్రాంతమైన తిర్యాని పాత పోలీస్ స్టేషన్ ను గ్రంథాలయంగా మార్చిన ఏఎస్పి**
**- ఆదివాసి విద్యార్థులు, యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగ అవకాశాల్లో మెరుగుపడాలి**
**- ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్**

తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి)గ్రంథాలయాలు మానవ విజ్ఞానానికి నిలయాలు అని ఆసిఫాబాద్ డివిజన్ ఎస్పీ చిత్తరంజన్ అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో తిర్యాని పాత పోలీస్ స్టేషన్ ను లైబ్రరీగా మార్చారు. పాత పోలీస్ స్టేషన్ కు మరమ్మతులు చేసి రంగులు వేసి ఫర్నిచర్, పుస్తకాలు ఏర్పాటు చేసి, తాగునీటి వసతి తో పాటు మూత్రశాలలు మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేసి, గ్రంథాలయంగా తీర్చిదిద్దారు. సుమారు 200 పుస్తకాలతో ప్రారంభమైన ఈ లైబ్రరీలో కాంపిటీటివ్ పరీక్షల కోసం అవసరమైన పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసం (పర్సనాలిటీ డెవలప్మెంట్), దేశభక్తి, నైతికత, ప్రేరణాత్మక రచనలు అందుబాటులోఉంచబడ్డాయి. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఆదివాసి విద్యార్థులు,యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగ అవకాశాల్లో మెరుగుపడాలనే సదుద్దేశంతో పాత పోలీస్ స్టేషన్ ను గ్రంథాలయంగా మార్చడం జరిగిందని అన్నారు. గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయమని,తిర్యాని పరిసర ప్రాంత పాఠశాల, కళాశాల విద్యార్థులకు, పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే అభ్యర్థులకు, పాఠకులకు, యువత, ప్రజలకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పుస్తకాలను ప్రేమిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతామని, పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని తెలిపారు. గతంలో బాంబులతో దద్దరిల్లిన తిర్యాని ప్రాంతం నేడు విజ్ఞాన భాండాగారంతో విరసిల్లుతుందని ఏఎస్పీ గారు హర్షం వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో మాత్రమే కాకుండా ప్రజలకు మేలు జరిగే విషయాల్లో కూడా జిల్లా పోలీస్ శాఖ ముందుంటుందని అన్నారు. ఈ గ్రంథాలయం ఏర్పాటులో కృషిచేసిన సిఐ బుద్దె స్వామి, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, స్థానికులను ఏఎస్పీ అ బి , న ం ది ం చా ర ు . సి.ఐ బుద్దే స్వామి మాట్లాడుతూ..., "తిర్యానిలో యువతను మార్గనిర్దేశం చేయాలంటే చదువే ప్రధాన మార్గం. ఈ లైబ్రరీ ఒక శాంతి సందేశంగా నిలుస్తుంది" అన్నారు.ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ..., 'గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాలు కాదు, అది ఆశలు, కలలు, మార్పుకు నాంది" అని అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, విద్యార్థులు మాట్లాడుతూ తిర్యానీ ప్రాంతంలో లైబ్రరీ ఏర్పాటు చేయడం తమకే ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసి సంఘాల నాయకులు, విద్యార్థులు, పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ం



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించిన ఎంపీడీవో



చిన్నకోడూరు, మే 03, (తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండలంలోని రామంచ గ్రామంలో చిన్నకోడూరు ఎంపీడీవో జనార్ధన్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ స్థలాలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జనార్ధన్ మాట్లాడుతూ నిజమైన అర్హులను గుర్తించి, నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సమకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేయాలని, ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధన్తో పాటు గ్రామ సెక్రటరీ శేఖర్ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గయ్య, కొమ్ము ఎల్లయ్య, ఎడ్ల రాజావర్ధన్ రెడ్డి, కొమ్ము ప్రశాంత్, (మాజీ సర్పంచ్) చింతల దత్తు, దూది ఎల్లారెడ్డి, పేర బోయిన కనకరాజు, కొమ్ము రాజు, నర్సింలు, కొమ్ము యాదగిరి, బోదాసు స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పక్షపాత దోరణిలో వ్యవహరిస్తున్న జిల్లా అధికారి

**- నెల రోజులు దాటిన గ్రామసభ జరపాక పోవడంలో అర్థం ఏమిటి?**
**- ఓవర్ లాప్ మా ఇసుక క్వారీలని ప్రారంభిస్తేనే అవు తుందా?**
**- కోమరం భీమ్ ఎస్టీ ఇ సుక క్వారీ సభ్యులు**

మంగపేట, మే 03, (తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేటలో కొ మరం భీమ్ ఎస్టీ ఇ సుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటి వ్ సొసైటీ ఒక్కటే ఉన్న ఎందుకు గ్రామ సభ జరపడం లేదని మా గ్రామ పంచాయ తీలో గల ఇసుక క్వా రీలకు వెంటనే గ్రామ సభ నిర్వహించాలని సోసైటీ సభ్యులు డి మాండ్ చేస్తున్నారు. గ్రామ సభ జరిపిం చమని సర్క్యులర్ జా రీ చేసి నెల రోజులు దాటిన కూడా నేటి వరకు గ్రామ సభ జరపకుండా కాల యాపన చేయడం ఏమిటి గ్రామసభ సఖాలంలో జరుప కుండ వర్షా కాలం వచ్చే వరకు సాగదీసి ఈ సంవత్సరం ఇటు ఆదివాసీ సొసైటీని సోసైటీ కుటుంబాల ను అటు గ్రామ స్తు లను ఆర్థికంగా దె బ్బతీయ్యాలనే ధోర ణిలో కలెక్టర్ వ్యవహ రిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇట్టి గ్రామ సభలను వెం టనే జరిపించాలని మండల స్థాయి అధి కారికి జిల్లా స్థాయి అధికారులు అదన పు కలెక్టర్లను,జిల్లా కలెక్టర్ ను,ఐటీడీఏ పీఓను కొమరం భీమ్ సొసైటీ సభ్యులు గ్రా మస్తులముపలు మా ర్లు నిత్యము కలుస్తూ అభ్యర్థనలు చేసిన కూడా పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పొం తన లేని కల్లబొల్లి మాటలు చెబుతు న్నారని ఏజెన్సీ గ్రామాలలో 1359 పస్లీ 1/59,1/70 చట్టాలను కలెక్టర్ తుంగలోకి తొక్కి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ పట్టా భూములలో ఇసుక మేటల తొల గింపు పేరుతో కలెక్ట ర్ తన ధన దాపరోర్తిని తీర్చుకుంటున్నారని గిరిజన సొసైటీలకు గ్రామసభ పెట్టమంటే ఓవర్ లాప్ అయినవి అని చెప్పే కలెక్టర్ న డి గోదావరిలో పట్టా భూముల ఇసుక మేటల తొలగింపు అ నే నెపంతో గిరిజనే తర కాంట్రాక్టర్లకు పర్మిషన్ ఎలా ఇస్తు న్నార ఇసుకమేటల తొలగింపు అంటే మళ్ళీ ఆ భూము లను రైతులకు తిరిగి సాగులోకి రావాలి కానీ మన కలెక్టర్ పర్మిషన్ ఇచ్చిన ఏ ఒక్క పట్టా ల్యాండ్ కూడా తిరిగి సాగు భూమిలోకి రాదు కలెక్టర్ సదరు కాంట్రా క్టర్లకు ఎంతకు అ మ్ముడుపోయాడో ఇ ట్టే అర్థమవుతుందని సదరు కలెక్టర్ పైన ఇంటిలిజెన్స్ వాళ్లతో కూడా విచారణ జరిపించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తక్షణ మే మా రమణక్కపే ట లో పేసా గ్రామ సభ జరిపించి మా కొమరం భీమ్ సొసైటీ గ్రామ ప్రజలు ఆర్థి కంగా ఎదుగుటకు సహకరించాలని కోరుతున్నామని లేని వెడల పై కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సి ద్ధంగా ఉన్నామనిఆదివాసీ సంఘాలు, స్థానిక మంత్రి వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవా లని కోరుకుంటు న్నామని అన్నారు.



## విద్యార్థులకు అభినందన

రాయికల్ మే 3 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో పాస్ అయిన విద్యార్థులను అభినందించారు.పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అధికంగా 549 మార్కులు సాధించిన పారిపెల్లి సుప్రజ, స్ఫూర్తి, నేహా లతో పాటు అందరికి విద్యార్థులకు పూలగుచ్ఛం ఇచ్చి మెచ్చుకున్నారు.విద్యార్థులకు ఆన్లైన్లో మెమోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తిక్, సిద్దె గంగారాజం, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.